## అధ్యాయము 4

# క్రీస్తు సువార్త పక్షమున పౌలు యొక్క అనుభవపూర్వక మరియు లేఖనాధారిత వాదన

## (భాగము 2)

ధర్మశాస్త్రమును అనుసరించుటను అధిగమించిన క్రీస్తునందు విశ్వాసము యొక్క గొప్పతనమును పౌలు కొనసాగించెను (4:1-7). 3:23-25లోగల వారసుడైన కుమారునికి పైన బాలశిక్షకుడు లేదా సంరక్షకుడు అను మునుపటి ఊహాచిత్రమును కొనసాగిస్తూ, ఆయన మరల ధర్మశాస్త్రము యొక్క తాత్కాలిక స్వభావమును గూర్చి వివరించెను. క్రీస్తులో లభించిన దీవెనలను అనుభవించిన తరువాత ధర్మశాస్త్రము యొక్క ఆత్మీయ బానిసత్వమునకు తిరిగి రావడం అనేది క్రీస్తునందు ఆనందమును మరియు నిరీక్షణను విడచిపెట్టడం (4:8-20). మోషే ధర్మశాస్త్ర బానిసత్వమును అధిగమించి క్రీస్తులో స్వాతంత్రము ఉన్నదని శారా మరియు హాగరు యొక్క దృష్టాంతము ద్వారా ఆతడు ఈ భాగమును ముగించెను (4:21-31).

### ధర్మశాస్త్రము యొక్క తాత్కాలిక స్వభావము: దాసత్వం నుండి కుమారత్వము వరకు (4:1-7)

**[1]మరియు నేను చెప్పునదేమనగా, వారసుడు అన్నిటికిని కర్తయైయున్నను బాలుడైయున్నంతకాలము అతనికిని దాసునికిని ఏ భేదమును లేదు. [2]తండ్రిచేత నిర్ణయింపబడిన దినము వచ్చువరకు అతడు సంరక్షకుల యొక్కయు గృహనిర్వాహకులయొక్కయు ఆధీనములో ఉండును. [3]అటువలె మనమును బాలురమై యున్నప్పుడు లోక సంబంధమైన మూలపాఠములకు లోబడి దాసులమై యుంటిమి;**

**4-5 అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీయందు పుట్టి, మనము దత్తపుత్రులము, కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను. 6 మరియు మీరు కుమారులై యున్నందున - నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను. 7 కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవునిద్వారా వారసుడవు.**

**వచనములు 1, 2.** అధ్యాయము 3లో, పాఠశాల నుండి ఇంటికి పోవు మార్గమున బాలునితో కలసి వెళ్లే (బాలుని యొక్క) శిక్షకుని లేదా సంరక్షకుని చిత్రమును పౌలు ఉపయోగించెను. పాఠశాల తదనంతరం, అతడు ఆ బాలునికి సహాయము చేసెను-వసరమైతే, పాఠములను నేర్చుకొనుటలో అతనిని ఒత్తిడి చేసెను. ఎక్కువగా అన్యులు కలిగినటువంటి గలతీ పట్టణ క్రైస్తవులందరు, "యేసుక్రీస్తునందు విశ్వాసమువలన దేవుని కుమారులైయున్నార"ను ప్రకటనతో పౌలు తాను వ్రాసిన ఉత్తరములోని ఆ భాగమును పౌలు స్పష్టంగా సంగ్రహంగా చెప్పెను. వారు "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినవారు" మరియు "అబ్రాహాము యొక్క సంతతివారైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు" 3:26-29).

ధర్మశాస్త్ర అధీనంలో ఉన్నప్పుడు ఇశ్రాయేలీయుల యొక్క శిశు (అపరిపక్వత) పరిస్థితిని గూర్చి చెప్పడానికి పౌలు చాలా విషయాలు ఉన్నాయి: **మరియు నేను చెప్పునదేమనగా, వారసుడు అన్నిటికిని కర్తయైయున్నను బాలుడైయున్నంతకాలము** [νήπιος, *nēpios*], **అతనికిని దాసునికిని** [δοῦλος, *doulos*] **ఏ భేదమును లేదు. తండ్రిచేత నిర్ణయింపబడిన దినము వచ్చువరకు అతడు సంరక్షకుల యొక్కయు గృహనిర్వాహకులయొక్కయు ఆధీనములో ఉండును.** పౌలు ఈ విషయముపై గలతీయులకు వివరణ ఇవ్వవలసిన అవసరం లేదు. వారి నగరాలు గ్రీకుల విధంగా చేయబడ్డాయి, మరియు సాంస్కృతికంగా కూడా గ్రీకు-రోమా సామ్రాజ్య విధానంగా చేయబడెను.

మంచి కుటుంబంలో పెంచబడిన బాలునికి ఆ రోజుల్లో మాట్లాడే Koine (సామాన్య) గ్రీకుభాషలో ప్రావీణ్యత నొందుటలో సహాయపడుటకు "సంరక్షకులు" ఉన్నారు. అలాటి గురువులను లేదా సంరక్షకులను భరించు కుటుంబము కోరుకునే ముఖ్య విద్యా లక్షణాల్లో ఇది ఒకటి. ఆ బాలుడు పరిపక్వత వయస్సుకు వచ్చేంతవరకు కూడా తన సంరక్షకుడు చెప్పిన వాటికి బాలుడు విధేయత చూపాలి. బాధ్యత వహించుటకు ఆ యువకుడు పరిపక్వత స్థితికి చెందినవాడు అని తన తండ్రి నిర్ణయించు సమయము ఇది. యూదులలో, "bar mitzvah" సమయంలో ఇది జరుగుతుంది. రోమీయులలో, యుక్తవయస్సులో చివర్లో ఇది జరుగుతుంది; తదుపరి యౌవ్వనస్థునిగా అతని యొక్క నూతన స్థితిని తెలియజేయు టోగాను ధరించుటకు మరియు ఇతర అధికారములను పొందుటకు అతడు అనుమతించబడెను.

పౌలు ఇక్కడ యూదా లేదా రోమా పద్ధతులను గూర్చి ఆలోచిస్తున్నాడు అనేది అంత ప్రాముఖ్యం కాదు. ఆయన ఉద్దేశం ఏమనగా వారసునిగా (భవిష్యత్తులో

“ప్రతిదానికి యజమాని [κύριος, *kurios*[1]]”) దాసునికంటే కొంత వ్యత్యాసం, తండ్రి చేత నిర్ణయింపబడిన “సమయం వచ్చువరకు” (προθεσμία, *prothesmia*). బాలుడు తన నుండి విధేయత కోరే అధికారం ఉన్న దాసుల అధీనంలో కూడా ఉండవచ్చు.

బాలుడు మరియు తన శిక్షకుడు లేదా సంరక్షకుని దృష్టాంతం ధర్మశాస్త్ర అధీనంలో ఉన్న ఇశ్రాయేలు స్థితిని సూచిస్తుంది. తరువాత ఈ అధ్యాయములో, పౌలు సీనాయి నిబంధనను (శారా, మరియు ఆమె దాసీయైన హాగరు ద్వారా సూచించబడిన) గూర్చి మాట్లాడెను. హాగరు “దాని పిల్లలతో కూడా దాస్యమందున్నది” అని చెప్పుట ద్వారా (4:25), నిబంధన పిల్లలైన ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్రమునకు బానిసలైరి అని చూపించెను.

పౌలు యొక్క “క్రైస్తవ స్వాతంత్ర్య శాసనము”గా గలతీయులు తరచు పిలువబడెను. బానిసత్వమును సూచించు ఈ వచనములు గలతీ సంఘములలోని జీవిత పరిస్థితిని మరియు పత్రిక యొక్క పరిపూర్ణ ఉద్దేశమును అర్థము చేసుకొనుటకు మనకు సహాయపడుతుంది. సీనాయి పర్వతము యొద్ద ధర్మశాస్త్రము ద్వారా ఇవ్వబడిన సున్నతిని సంఘాలపై రుద్ది వాటిని ప్రక్కదారి పట్టించుటకు విజయవంతులవడంలో ప్రయత్నిస్తున్నారని మనం మరచిపోకూడదు. పౌలు ఇక్కడ, సొంత కార్యాల ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటకు చట్టపరమైన ప్రయత్నాలు చేస్తున్నవారితో పోరడుతున్నాడు అని కొంతమంది వ్యాఖ్యాన కర్తలు చెప్పినట్లుగా, ఈ పత్రికలో ఎటువంటి సూచన ఇవ్వబడలేదు.

పరిపక్వత స్థితిపొందని బాలుని గూర్చి పౌలు ఇచ్చిన ఉదాహరణలోకి వెళ్లక మునుపు, “సంరక్షకుడు” (ἐπίτροπος, *epitropos* నుండి) మరియు “గృహనిర్వాహకుడు” (οἰκονόμος, *oikonomos* నుండి) అను పదములను చూడాలి. *Epitropos* అను పదము గ్రీకు సాహిత్యంలో విస్తృత శ్రేణికి చెందిన స్థానములకు అనగా “గవర్నర్” మరియు “నిర్వహాకునికి” వర్తిస్తుంది.[2] ఈ పదము క్రొత్త నిబంధన గ్రంథములో మూడుసార్లు మాత్రమే కనిపించినప్పటికీ, ఇది ἐπιτροπή (*epitropē*) అను పదమునకు సంబంధించినది, అనగా దీని అర్థము “అనుమతి,” “ఏర్పాటు,” మరియు “పరిపూర్ణ అధికారం.”[3] బాలుడిపై సంరక్షకునికి లేదా శిక్షకునికి ఉన్న అధికారమును అర్థము చేసికొనుటలో ఈ నిర్వచనములు తోడ్పతతాయి.

*Epitropos* అను పదము కంటే క్రొత్త నిబంధన గ్రంథములో తరచుగా ఉపయోగించే *oikonomos* అను పదము, యజమానుడు దూరప్రయాణము నిమిత్తమై వెళ్లునప్పుడు తన యింటి ఆధిపత్యమును అప్పగించు నిర్వాహకునికి ఉపయోగించబడుతుంది (లూకా 12:42; 16:1, 3, 8 చూడండి). అక్షరార్థంగా, అతడు “గృహనిర్వాహకుడు.” ఈ పదము ఒకసారి కొరింథీ పట్టణపు ఖజానాదారుడైన ఎరస్తుకు ఉపయోగించబడెను (రోమా. 16:23), ఆ పట్టణములో పెద్ద నాటకశాల సమీపాన ఉన్నటువంటి రాతిపై ఇప్పటికీ ఆయన శాసనం చెక్కబడి ఉంది. క్రొత్త నిబంధన గ్రంథములో అపొస్తలులకు సంబంధించి (1 కొరింథీ. 4:1, 2), అధ్యక్షునికి (తీతు. 1:7) మరియు “దేవుని నానావిధమైన కృపవిషయమై మంచి గృహనిర్వాహకులు”గా క్రైస్తవ పరిచర్యను జరిగించువారికి (1 పేతురు 4:10; NIV1984) ఉపయోగించబడెను.

**వచనము 3.** ఇంకనూ ఇశ్రాయేలీయుల యొక్క అపరిపక్వత స్థితిని గూర్చి సూచిస్తూ, **అటువలె మనమును బాలురమై యున్నప్పుడు లోక సంబంధమైన మూలపాఠములకు లోబడి దాసులమై యుంటిమి.** 4:9లో గలతీ సంఘంలో ఉన్నటువంటి అన్య సభ్యులు "బలహీనమైనవియు నిష్ప్రయోజనమైనవియునైన మూల పాఠములతట్టు తిరిగి మునుపటివలె మరల వాటికి దాసులై యున్నారు" అని ఆయన చెప్పెను. "మూలపాఠములు" (στοιχεῖα, *stoicheia*), అను పదము ధర్మశాస్త్రమును మాత్రమే కాక మరిన్ని విషయాలను తెలియజేస్తుంది.

క్రొత్త నిబంధన గ్రంథములో *stoicheia*, అను పదము బహువచనముగా ఉపయోగించబడెను, ఏ విధమైన మూలపాఠములనైనను తెలియజేస్తుంది. గ్రీకు సాహిత్యంలో, ఈ పదము వివిధ సందర్భాల్లో ఉపయోగించబడింది, (1) *Stoicheia* అను పదము వర్ణమాల తయారయ్యే వ్యక్తిగత అక్షరాలను సూచిస్తుంది, మరియు (2) ఈ పదము వ్యాకరణమును గూర్చిన భాగమును (నామవాచకాలు, క్రియలు, విశేషణాలు, క్రియా విశేషణాలు మొదలగునవి) సూచించుటకు ఉపయోగపడతాయి. (3) ఇది భూమిని, గాలిని, అగ్నిని, మరియు నీటిని కూడా సూచిస్తుంది. గ్రీకు భావనకు/అర్థమునకు సంబంధించినంత వరకు, ప్రపంచమును సృష్టించు నాలుగు పదార్థములు ఇవే (2 పేతురు 3:10, 12 చూడండి). (4) *Stoicheia* అను పదము కనిపించే ఆకాశమును చూపించు నక్షత్రమండలమును రూపించే నక్షత్రములను సూచిస్తుంది (1 కొరింథీ. 15:40, 41 చూడండి). (5) గ్రీకుల యొక్క తాత్విక మరియు తత్వ విచార సంబంధమైన భాషలో చూస్తే, ఈ పదము ఆకాశ సమూహాలను మాత్రమే సూచించడం కాదుగానీ ఆకాశ సమూహాలను[4] మరియు భౌతిక విషయాలకు అనుసంధానంగా ఉండే శక్తులను/ఆత్మలను కూడా సూచిస్తుంది.[5]

*Stoicheia* అను పదము ఈ అధ్యాయములో వివిధ రకములుగా అనువదించబడెను. ఇక్కడ "మూలాధారాలు" (ASV), "ప్రాథమిక సూత్రాలు" (NIV1984), లేదా "ప్రాథమిక సూత్రాలు" (ESV) అని అర్థము.[6] ఎదిగినవారికి (కుమారత్వపు ఆత్మను పొందిన క్రైస్తవులు) తగని కొన్నివిషయాలను దేవుడు పిల్లల (ధర్మశాస్త్రము అధీనంలో ఉన్న యూదుడు) కొరకు ఏర్పాటు చేసాడు మరియు అంగీకరించాడు అని పౌలు వాదించాడు. సందర్భం వేరుగా ఉన్నప్పటికీ, అదే ఆలోచన 1 కొరింథీ. 13:11లో వ్యక్తపరచబడెను: "నేను పిల్లవాడనై యున్నప్పుడు పిల్లవానివలె మాటలాడితిని, పిల్లవానివలె తలంచితిని, పిల్లవానివలె యోచించితిని. ఇప్పుడు పెద్దవాడనై పిల్లవాని చేష్టలు మానివేసితిని."

ధర్మశాస్త్రము యొక్క బాహ్యాలంకారము శరీర సంబంధమైనదిగా ఉంది (హెబ్రీ. 9; 10 చూడండి) అని గలతీ పట్టణంలో ఉన్న అపరిపక్వత క్రైస్తవులకు బోధించుటకు ప్రయత్నిస్తున్నాడు పౌలు. దాని యొక్క నియమాలు మరియు అర్పణలు "ప్రాథమికమైనవి." యేసుక్రీస్తులో మరియు ఆయన పరిచర్య ద్వారా వచ్చు యాజకత్వమును మరియు ఆత్మీయ రాజ్యమును సూచించుటకు ధర్మశాస్త్రము అనేది ఒక దృశ్యమైన దృష్టాంతము.

సమరయ స్త్రీ ఆరాధించుటకు సరియైన స్థలము కొరకు యేసును

ప్రశ్నించినప్పుడు, ఆయన ఆ స్త్రీకి ఇదే పాఠమును బోధించెను. గెరెజీము పర్వతమా లేక యెరూషలేమా? యేసు యొక్క ముఖ్యమైన సమాధానము మరువకూడదు: ". . . ఈ పర్వతము మీదనైనను యెరూషలేములోనైననూ ఆరాధింపరు . . . యథార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యమునుతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది" (యోహాను 4:21-23; ఉద్ఘాటన జోడించబడినది). మరోమాటల్లో, అలాటి భౌతిక అంశములతో అనగా సమయము, స్థలము అనువాటితో నిమిత్తం లేకుండా, యదార్థముగా ఆరాధించువారు భౌతిక విషయాలను అధిగమించి దేవునికి ఇష్టమైన నిజమైన ఆత్మీయ అర్పణలను అర్పిస్తారు.

"లోక సంబంధమైన మూలపాఠములకు లోబడి దాసులమై యుంటిమని" పౌలు చెప్పినపుడు దాని అర్థం ఏమిటి? చిన్నతనంలో ఉండే స్వాభావికమైన పరిమితులను గూర్చి ఆయన ప్రస్తావిస్తూ ఉండవచ్చు. బహుశా యూదులు ఇంకను ఆత్మ లేకుండా ఉన్నప్పుడు బాహ్యాపరమైన విషయాలతో పరిమితమై ఉన్నారని చెప్పవచ్చును. వారి రెక్కల ఈకలు ఇంకనూ పెరగలేదు, మరియు అవి శారీరక/ఈలోక స్థాయికి మాత్రమే పరిమితంగా ఉన్నాయి. జీవితంలోని ఉన్నత స్థలములలోకి ఎగురుటకు అవసరమైన ఆత్మ శక్తి వారికి తగినంత లేదు.

**వచనములు 4, 5.** ధర్మశాస్త్రము అధీనంలో తక్కువ స్థితిలో ఉన్నటువంటి ఇశ్రాయేలీయుల స్థితిని చర్చించిన తరువాత, మానవ చరిత్రలో సుప్రసిద్ధమైన వాటివైపు పౌలు మళ్లెను: **అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను.** సృష్టికి మునుపే దేవుని మనస్సులో ఉన్నవాటన్నిటిలో రాకడ అనేది పట్టాభిషేక సంఘటనగా ఉంది. "దేవుని వాక్యమును, అనగా యుగములలోను తరములలోను మరుగుచేయబడియున్న మర్మమును సంపూర్ణముగా ప్రకటించుటకు, మీ నిమిత్తము నాకు అప్పగింపబడినది" అనేది దేవుని శాశ్వతమైన ఉద్దేశం (కొలస్సీ. 1:25, 26). పరలోకములో ఉన్నవేగానీ, భూమిమీద ఉన్నవగానీ, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెన"న్న విషయానికి ఇది మనలను నడిపిస్తుంది (ఎఫెసీ. 1:10).

"కాలము పరిపూర్ణమైనప్పుడు" అను ఈ అంశము క్రొత్త నిబంధన గ్రంథములోని అనేక విషయాలను గూర్చి తెలియజేస్తుంది. యేసు భూలోకములో తన పరిచర్యను ఆరంభించినప్పుడు, ఆయన "*కాలము సంపూర్ణమైయున్నది,* దేవుని రాజ్యము సమీపించియున్నది" (మార్కు 1:15) అని ప్రకటించెను. ఆయన తన విమోచన మరణము కాలమును సమీపించినప్పుడు, "*నా కాలము సమీపమైయున్నది*" (మత్తయి 26:18) అని చెప్పెను. పౌలు క్రీస్తును గూర్చి వ్రాసినప్పుడు "ఈయన అందుకొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను. దీనినిగూర్చిన సాక్ష్యము *యుక్తకాలములయందు* ఇవ్వబడెను" (1 తిమో. 2:6). "అబద్ధమాడనేరని దేవుడు అనాదికాలమందే వాగ్దానము చేసెనుగాని, యిప్పుడు . . . సువార్త ప్రకటనవలన తన వాక్యమును యుక్తకాలములయందు బయలుపరచెను" (తీతు. 1:2-4) అని కూడా ఆయన చెప్పెను. "*అంత్యకాలమునందు* . . . పరిహాసకులుందురు" అని

చెప్పిన అపొస్తలుల మాటలను యూదా పునరావృతం చేసెను (యూదా 17, 18). (అన్నింటికీ వక్కాణం చేర్చబడింది).

ఈ వచనములో ఉపయోగించబడిన "కాలము" అను పదము కొన్నిసార్లు καιρός (*kairos*) గాను మరికొన్నిసార్లు χρόνος (*chronos*) గాను ఉపయోగించబడెను, ఆలోచన మాత్రమే ఒకటే: మన దేవుడు చరిత్ర సృష్టించు దేవుడు. ఆయన తన యొక్క సొంత శాశ్వత ఉద్దేశముల ప్రకారముగా మానవుల సంఘటనలన్నిటిలోను అన్ని విషయాలను జరిగించువాడు. వచనము 4లో ఉపయోగించబడిన *chronos*, అను పదము, సహజముగా కలక్రమానుసారమును తెలియజేస్తుంది, *kairos* అను పదము, సరైన, తగిన సమయమును తెలియజేస్తుంది. కాయని అంజూరపు చెట్టు ("ఏలయనగా అది అంజూరపు పండ్ల కాలముకాదు"; మార్కు 11:13) ఉపమానములో చెప్పబడినట్లుగా, పంట లేదా ఫలము పండినప్పుడు *kairos* అను పదము ఉపయోగించబడుతుంది. సమయము, నీరు మరియు సూర్యరశ్మి యొక్క ప్రభావాలను కలిగియున్న కొన్ని ప్రక్రియలలో నుండి వెళ్లకుండా ఒక ఫలము పండదు అనేది ప్రకృతి విధానం.

అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు, దేవుడు తన కుమారుని పంపెను, **ఆయన స్త్రీయందు పుట్టునట్లు** చేసెను. ఈ పదసమూహమును చులకనగా తీసుకొనకూడదు, ఎందుకననగా విశ్వాసము ద్వారా అంగీకరించబడు ఒక గొప్ప మర్మమును మరియు ముఖ్యమైన సత్యమును మనకు తెలియజేస్తుంది. యేసు మనుష్య కుమారుడు, ఆయన ఇష్టపడు స్వీయ-గుర్తింపు, మరియు దేవుని కుమారుడు. ఈ రెండు పదములు "వాటి వాటి జాతుల" ప్రకారము జీవములను పుట్టించు నియమమును నిర్ధారిస్తుంది (ఆది. 1:24, 25). నిజమైన తల్లికి పుట్టిన బిడ్డగా, యేసు మానవుడు. దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు" అని పౌలు వ్రాసెను (1 తిమోతి 2:5). దేవుని కుమారునిగా, ఆయన అదే సమయములో దేవుడు (యోహాను 20:28; హెబ్రీ. 1:8).

క్రీస్తుగా మరియు దేవుని కుమారునిగా, యేసు "శరీరధారిగా" వచ్చెను (1 యోహాను 4:2) మరియు అందుచేత ఆయన నిజమైన మానవుడు. ఆయన "మానవునిగా" మరియు "దేవునిగా" వర్ణించబడెను.[7] యేసు దేవుని కుమారునిగా నరరూపిగా వచ్చాడన్న విషయమును తిరస్కరించుట అనేది ఆయన వ్యతిరేకముగా ఉన్నట్లు రుజువు చేయబడుతుంది (1 యోహాను 4:1-3; 2 యోహాను 7). రక్షకుని యొక్క మర్మమైన కన్యగర్భమును మనము ఎన్నటికీ వివరించలేము. అయితే, పరిశుద్ధ గ్రంథములో అపొస్తలులు మరియు ప్రవక్తలు ఇచ్చిన సాక్ష్యమును విశ్వసిస్తామని చెప్పినట్లయితే, దానిని మనం విశ్వాసము ద్వారా అంగీకరించాలి. మనం పూర్తిగా అర్థం చేసుకొనలేని అనేకమైన ఆలోచనలను బైబిల్ చెప్తుంది. అయితే, మనం దానిపై ధ్యానించుట కొనసాగిస్తే, సమయానికి మనం దానిని అర్థం చేసుకొనగలము. యేసు "స్త్రీ యందు పుట్టెను," కానీ దేవుని పరిశుద్ధాత్మ వలన గర్భం ధరించబడెను, "సర్వోన్నతుని శక్తి ద్వారా గర్భం ధరించబడెను." దేవదూత మరియకు చెప్పినట్లుగా ఇది జరిగెను తద్వారా "శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును" (లూకా 1:35).

పాత నిబంధన యొక్క వాగ్దానము పరిపూర్ణము చేయుచు (మీకా 5:2), దావీదు పట్టణమైన, బేత్లెహేములో యేసు జన్మించాడు (మత్తయి 2:1-6; లూకా 2:1-7). "బేత్లెహేము" అనే పేరుకు అర్థము "రొట్టెల గృహము." యేసు యొక్క తరువాత బోధలలో ఇది ఆసక్తికరమైనది: "పరలోకమునుండి దిగి వచ్చిన జీవాహారమును నేనే. ఎవడైనను ఈ ఆహారము భుజించితే వాడెల్లప్పుడును జీవించును, మరియు నేనిచ్చు ఆహారము లోకమునకు జీవముకొరకైన నా శరీరమే అని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" (యోహాను 6:51). యూదు ప్రధాన యాజకులు మరియు లేఖకుల గుర్తింపు నుండి బేత్లెహేము తొలగిపోలేదు; వారు కొన్ని వింతైన ఆటంకపరచు సంఘటనలు ఒక ప్రత్యేక బాలుని జననము చుట్టూ జరుగుచున్నవని తెలుసుకొన్నారు (మత్తయి 2:1-6). అయితే, యేసు తన పరిచర్యలోనికి ప్రవేశించిన సమయానికి, ఈ సంఘటనలు వారి జ్ఞాపకముల నుండి పోయినట్లు కనబడుచున్నది, మరియు యూదులు "యీ కాలముల సూచనలను వివేచింపలేరు" (మత్తయి 16:3 చూడుము). యేసు గలిలయ యొక్క నజరేతులో పెరిగెననే వాస్తవము యూదయలోని బేత్లెహేము సంఘటనలనుండి ఆయనను మరింత దూరము చేశాయి (యోహాను 7:41, 42).

యేసు ఈ లోకములోనికి వచ్చినప్పుడు, ఆయన **ధర్మశాస్త్రమునకు లోబడి పుట్టిన** ఒక యూదుడు. గ్రీకు వాక్యము (γενόμενον ὑπό νόμον, *genomenon hupo nomon*) ఖచ్చితమైన అధికరణం ("the") **కలిగియుండదు**, అందువలన అది "ధర్మశాస్త్రమునకు లోబడి జన్మించెను" అని అన్వయించవచ్చును. అయితే, NASB అనువాదకులు, హెబ్రీ లేఖనాలపై కేంద్రీకృతమైన, పౌలు యొక్క వాదన సందర్భమును సరిగ్గా అనుసరించినది. ఇది 4:4, 5లో కూడ సత్యము. F. F. Bruce "ధర్మశాస్త్రమునకు లోబడి పుట్టెను" అనే వాక్యము పాత నిబంధన ఇంకను యూదు ప్రజల ధర్మశాస్త్రముగా ఉన్నప్పుడే యేసు జన్మించెను అనే వాస్తవమును సూచిస్తుంది, మరియు ఆయన ధర్మశాస్త్రమునకు లోబడు ఒక కుటుంబములో భాగము అని చెప్పాడు. Bruce, "ఒక యూదయ తల్లియందు పుట్టి, యేసు ఒక యూదునిగా జన్మించెను, అలాగే, ὑπό νόμον [*hupo nomon*, 'ధర్మశాస్త్రమునకు లోబడి'] అని వ్రాశాడు. ఆయన తన ప్రజలు బంధకములలో ఉంచబడిన ఖైదు గృహములోకి వారిని విడిపించుటకు ప్రవేశించాడు."[8]

ఒక శిశువుగా, యేసు యెనిమిదవ దినమున సున్నతి చేయబడి ధర్మశాస్త్ర ప్రకారము ప్రభువుకు ప్రతిష్టించుటకు దేవాలయమునకు తీసికొనిపోబడెను (లూకా 2:21-24, 39). ఆయన పన్నెండు ఏళ్ల ప్రాయములో ఉన్నప్పుడు, ఆయన తల్లితండ్రులు యెరూషలేమునకు ఆరాధించుటకు వెళ్లాడు, ఆయన వారితో కలిసి వెళ్లడమే కాకుండా - ఆయన తల్లితండ్రులకు తెలియకుండా - వారు నజరేతునకు వారి ఇంటివైపు ప్రయాణము చేయుట ఆరంభించినప్పుడు పట్టణములో ఉండిపోయాడు (లూకా 2:42-44). యేసు కొరకు వెదకి ఆయనను కనుగొన్న తరువాత, ఆయన ప్రవర్తనకు ఆయన ఇచ్చిన వివరణ చేత ఆశ్చర్యపోయారు: "మీరేల నన్ను వెదకు చుంటిరి? నా తండ్రి పనులమీద నుండవలెనని మీరెరుగరా?" (లూకా 2:49). యేసు, ఆయన యవ్వన ప్రాయంలో కూడ, దేవుని చేత అభిషేకించబడిన వానిగా ఆయన గమ్యమును తెలిసియున్నట్లు కనబడుతుంది. అయినా, "ఆయన వారితో కూడ

బయలుదేరి నజరేతునకు వచ్చి వారికి లోబడియుండెను" (లూకా 2:51). నిర్గమకాండము 20:12 లో వ్యక్తీకరించబడిన: "నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము" అనే ఐదవ ఆజ్ఞకు ఈ విధముగా ఆయన విధేయత చూపించాడు. యేసు తన ప్రవర్తనను మరియు బోధను ధర్మశాస్త్రము యొక్క వ్యక్తీకరించు నటువంటి ఆజ్ఞలను నిర్ధారించాడు.

యేసు కేవలం "ధర్మశాస్త్రమునకు లోబడి జన్మించడమే" కాదుగాని, ఆయన ధర్మశాస్త్రము క్రింద మరియు ప్రకారం, ఈ ప్రభావమునకు అనేక ప్రవచనాలను పరిపూర్ణము చేస్తూ, మరణించాడు.[9] ధర్మశాస్త్రము యొక్క శాపమును ఆయన ఆయనపై తీసికొన్నాడు. 3:13, 14లో ఇది పౌలు యొక్క ధృవీకరణ:

> ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసమువలన మనకు లభించునట్లు, అబ్రాహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తుయేసుద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రముయొక్క శాపమునుండి విమోచించెను; ఇందునుగూర్చి - మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది.

ఒక యూదుడు నిత్యజీవము పొందుటకు, ధర్మశాస్త్రము అతను దేవుని యొక్క అన్ని అవసరతలను పరిపూర్ణము చేయవలెనని కోరుతుంది (3:10పై వ్యాఖ్యలను చూడుము). అయితే, దీనిని చేయుటకు యేసు తనకుతానే తప్ప ఎవరును సమర్థులు కాదు. పౌలు రోమీయులకు తన లేఖలో వ్రాశాడు,

> శరీరము ననుసరింపక ఆత్మ ననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతివిధి నెరవేర్చబడవలెనని [δικαίωμα, *dikaiōma*] పాప పరిహారమునిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను (రోమా. 8:3, 4).

దేవుని దృష్టిలో నీతిమంతులుగా ఉండుటకు మనమేమి చేయలేకపోవుచున్నామో, దేవుడు ఆయనే మన కొరకు ఆయన కుమారుని సిలువపై ఒక విడుదల మరణము పొందుటకు పంపాడు. ఇంకా, ఆయన మన ప్రయత్నాలలో ఆయనను మరింత సంతోషపరచుటకు శక్తి వంతులగుటకు తన పరిశుద్ధాత్మను మనపై కుమ్మరించాడు.

యేసు ధర్మశాస్త్ర విధులను పరిపూర్ణము చేసి దాని స్థానములో "మరి శ్రేష్ఠమైన నిబంధన" స్థాపించాడు (హెబ్రీ. 7:22). ఈ నిబంధన విశ్వాసికి కృప ద్వారా రక్షణ మాత్రమే కాకుండా, అలాగే అతని చిత్తమును మార్పుచేసి అంతరంగిక ఆత్మ ద్వారా చైతన్యమును అందిస్తుంది. మనము దేవునికి మన స్తుతి, కృతజ్ఞత అర్పణ, ఆరాధనా మరియు ఘనత ఇవ్వవలెను ఎందుకనగా క్రైస్తవులు మోషే ధర్మశాస్త్రము క్రింద లేరు. బదులుగా, మనము "క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమమునుండి విడిపించెను" అను దానికి సంబంధించినవారము (రోమా. 8:2). తరువాత గలతీయులకు లేఖలో, పౌలు దీనిని ఇతరుల కొరకు ప్రేమపై ఆధారపడిన "క్రీస్తు నియమము"గా సూచించాడు (గలతీ. 6:2).

**ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారిని విమోచించుటకై** యేసు ఈ లోకమునకు

వచ్చాడు. "అందుకు" అనేది (ἵνα, *hina*) "ఉద్దేశము, గురి, లేక గమ్యము" సూచించు ఒక సముచ్చయముగా పనిచేస్తుంది.[10] "విమోచించు" (ἐξαγοράζω, *exagorazō*) అనే క్రియ ముందు అధ్యాయము నుండి పునరావృతమైంది; అది వ్యాపార స్థలము నుండి తీయబడి కొన్నిసార్లు బానిసల యొక్క స్వేచ్ఛను కొనుగోలు చేయుటను సూచించును (3:13, 14పై వ్యాఖ్యలను చూడుము). 3:13, 14 మరియు 4:4, 5లో, పౌలు "ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి" మరియు "ధర్మశాస్త్రము" నుండి ప్రజలను యేసు విమోచించెనని చెప్పాడు. అతనికి ప్రాథమికంగా అతని మనస్సులో యూదు క్రైస్తవులను కలిగియుండ వచ్చును; వారు ఒకప్పుడు ధర్మశాస్త్రము క్రింద మరియు దాని శాపము క్రింద ఉండెను కాని ఇప్పుడు, క్రీస్తు మూలముగా, లేరు.[11] అన్యజన క్రైస్తవుల యొక్క "వ్యర్థప్రవర్తన నుండి" విమోచన క్రొత్త నిబంధనలో మరిఎక్కడా చెప్పబడలేదు (1 పేతురు 1:17-19).

5వ వచనములో రెండవ ఉద్దేశ నిబంధన యేసు **మనము దత్త పుత్రు లము కావలెనని** [*hina*] వచ్చెనని నిర్వచించును. ధర్మశాస్త్రము క్రింద బానిసత్వములో ఉన్నవారిని విమోచించిన తరువాత, వారిని కుమారులుగా దత్తత తీసికొని అంగీకరించడం అది దేవుని యొక్క ఉద్దేశం. పౌలు ముందుగానే 3:23-25 మరియు 4:1, 2లో వ్యక్తీకరించిన ఒక మరింత గొప్ప ప్రకటన: "విశ్వాసము వెల్లడియాయెను," గనుక ఇక బాలశిక్షకుని క్రింద ఉండము. "కాలము పరిపూర్ణమైనప్పుడు" విమోచన దేవుని యొక్క మరణము మరియు పునరుత్థానము చేత ప్రభావితమాయెను (4:4, 5; రోమా. 4:25 చూడుము). ఈ దత్తత అందరికి - యూదులకు మరియు అన్యజనులకు - యేసుక్రీస్తు నందు విశ్వాసము ద్వారా - అందుబాటులో ఉంటుంది. 3:26, 27లో పౌలు, "యేసు క్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించు కొనియున్నారు" (యోహాను 1:11-13 చూడుము).

**వచనము 6. మీరు కుమారులైయున్నందున తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను** అని పౌలు కొనసాగించాడు. కుమారులుగా ఈ దత్తత ఒక చట్టబద్ధమైన లావాదేవీ కన్నా చాలా అధికము. "తన కుమారుని ఆత్మ" - పరిశుద్ధాత్మ - దయచేయుటకు దేవుడు ఆయన కుమారులకు తన శక్తివంతమైన సన్నిధిని అనుగ్రహించాడు. పూర్వము మనకు ఏదైతే అసాధ్యమో ఆ మార్గములో ఆయన మనము దేవునికి దగ్గరగుచుండగా సహాయపడుతుంది. ఆయన దైవిక చిత్తము ద్వారా దైవిక బలము మనకు ముందెన్నడూ తెలియని నడిపింపు మరియు బలము ఇస్తుంది.

యేసు యొక్క విమోచనాత్మక మరణమునకు ముందు ఒకవేళ ఆత్మ యొక్క శక్తులు అందుబాటులో లేవు అని కాదు. సువార్త యుగమునకు చాల ముందు నమ్మశక్యంకాని శక్తులు దేవుని పరిచారకులపై ఇవ్వబడ్డాయి. మోషే మరియు యెహోషువా ద్వారా చేయబడిన మహాత్కార్యాలు, సమ్సోను యొక్క శారీరక బలము, దావీదు యొక్క కవితా ప్రేరణ, మరియు సొలొమోను యొక్క గొప్ప జ్ఞానము ఉదాహరణలు. రెండు నిబంధనలలోను మనుష్యుల ద్వారా ప్రదర్శింపబడిన అద్భుత

శక్తుల యొక్క సాక్ష్యముల లేఖనములతో నిండియున్నను, అపొస్తలుల కార్యములు 2లో పెంతుకొస్తు దినము మరియు పరిశుద్ధాత్మ కుమ్మరింపు దానికి ముందు జీవించిన వారికి అందుబాటులో లేని ప్రత్యేకమైన దానితో ఇక్కడ మనము వ్యవహరించుచున్నాము.[12]

యోహాను 7:37-39లో యేసు యొక్క మాటలు ఈ చర్చకు దారితీస్తుంది:

> ఆ పండుగలో మహాదినమైన అంత్యదినమున యేసు నిలిచి-ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. నాయందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్లు వాని కడుపులోనుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను. తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మనుగూర్చి ఆయన - ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడియుండలేదు.

యోహాను 7:37-39 నుండి, యేసుకు సూచించబడిన ఆత్మ కేవలం ఆత్మ యొక్క ఏదో ఒక శక్తికాదు, గాని ఆ ఆత్మయే అని కనబడును. విశ్వాసి లోపల నుండి వచ్చు ఆత్మ యొక్క జీవ సంబంధ గుణాలను గూర్చి ఆయన మాటలాడుచున్నట్లు కనబడుతుంది. పాఠకుడు ఒక వ్యక్తి ద్వారా అభ్యసించబడిన ఆత్మ యొక్క గుణాలు మరియు ఆయన పనుల మధ్య ముఖ్య వ్యత్యాసమును చూడాలి. ఆయన ఆత్మీయ స్వభావము - మానవ విశ్వాసికి సంబంధించిన ఆత్మీయ లోకము యొక్క ఆయన ఉనికి - విశ్వాసి యొక్క ఆత్మీయతలో' ఉంటుంది. ఈ వ్యత్యాసము కొరింథీ సంఘములో చాలా చక్కగా అవగాహన చేసికొనబడినది, "ఏ కృపావరమునందును లోపములేక [χάρισμα, *charisma*], మీరు మన ప్రభువైన యేసు క్రీస్తు ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచున్నారు (1 కొరింథీ. 1:7). అయితే, ఈ సంఘము ఇంకను "శరీర సంబంధమై" మరియు ఆత్మీయము కాదు (1 కొరింథీ. 3:1-3). కొరింథీ లేఖ యొక్క తొందరపాటు పఠనము సంఘములో స్థూల అనైతికత్వము మరియు శరీరసంబంధము అనే ఉద్దేశమును మిగుల్చును. మరింత ఘోరము, దాని సభ్యులలో కొందరు అలాంటి ప్రవర్తన గూర్చి అమోదించబడి పలుకబడ్డారు (1 కొరింథీ. 5:1-6).

4:6లో, పౌలు లోపల నివాసము చేయు ఆత్మ - ఆత్మీయ వరాల యొక్క బాహ్య ప్రదర్శన కాదు గాని, ఆత్మ "మన హృదయములలోనికి" పంపబడుట గూర్చి మాటలాడు చున్నాడు. ఈ లోపల నివాసము చేయు ఆత్మ మనలను ఆయన వాక్యము ద్వారా మన పరలోకపు తండ్రితో మన దగ్గరి సంబంధము యొక్క ఒక స్పృహకు నడిపిస్తాడు. ఆత్మ మనము దేవునిని **నాయనా! తండ్రీ!** అని సంబోధించుటకు సహాయము చేస్తుంది యేసు ఆయన క్లిష్టమైనప్పటికీ, పరిశుద్ధమైనది అంగీకరించుటకు ఇదే విధముగా బాధపడెను. మార్కు 14:36లో, యేసు, "నాయనా తండ్రీ, నీకు సమస్తము సాధ్యము; ఈ గిన్నె నా యొద్దనుండి తొలగించుము; అయినను నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్ము" అనెను. "తండ్రీ" అనే పదము అరామిక్ నుండి వచ్చును, అది మొదటి శతాబ్ద కాలములో ఇశ్రాయేలులో నివసించిన యూదుల యొక్క భాష.

గ్రీకు గ్రంథ వాక్యములో, **దుఃఖించెను** (κρᾶζον, *krazon*) అనేది నపుంసక లింగములో ఒక అసమాపకం, ఏదైతే "ఆత్మ" (πνεῦμα, *pneuma*) యొక్క నపుంసక లింగముతో ఏకీభవించును. ఈ వివరణ ఏ విధముగాను ఆత్మను ఆక్షేపించకూడదు. అది కేవలం సాధారణ భాషకు ఒక వ్యాకరణ లక్షణము. వాక్యము చెప్పుచున్నది, దుఃఖము మన హృదయముల నుండి వచ్చినప్పటికీ, దుఃఖించడం ఆత్మ చేయుచుండెను. అది ఎవరో కాదు గాని పరిశుద్ధాత్మ, మన హృదయములలో నివసిస్తూ, మన అనర్హతలో మనము చేయునట్లు ప్రార్థించుటకు మన సహాయము కొరకు వస్తాడు (రోమా. 8:26, 27 చూడుము).

పౌలు ఇతర ప్రకరణలలో లోపల నివాసము చేయు ఆత్మ గూర్చి, మరిముఖ్యముగా రోమా. 8లో బోధించాడు. అతడు "ఎవడైనను క్రీస్తు ఆత్మలేనివాడైతే వాడాయనవాడు కాడు" (రోమా. 8:9) అని చెప్పాడు. విరుద్ధముగా, "దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు" (రోమా. 8:14). "మరల భయపడుటకు దాస్యపు ఆత్మను పొందలేదు," గాని "అబ్బా తండ్రీ అని మొఱ్ఱ పెట్టె దత్తపుత్రాత్మను పొందితిరి" (రోమా. 8:15; ESV). లోపల నివాసము చేయు ఆత్మ మనలోనే ఉన్నది, మరియు ఆయన మన కొరకు "ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో" మన కొరకు విజ్ఞాపన చేయుచున్నాడు (రోమా. 8:26). అపొస్తలుడు దత్తత మరియు పుత్రత్వము యొక్క సారూప్యతను దత్తత చేసికొని, దానిని పరిశుద్ధుల యొక్క పునరుత్థానమునకు అన్వయించాడు: "అంతేకాదు, ఆత్మయొక్క ప్రథమ ఫలముల నొందిన మనముకూడ దత్త పుత్రత్వముకొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము" (రోమా. 8:23; NIV).[13]

1 కొరింథీ లో, పౌలు పరిశుద్ధాత్మ నివాసమును సంబోధించుచున్నాడు. కొరింథులో క్రైస్తవులను అతడు అడిగాడు, "మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు" (1 కొరింథీ. 6:19). ఆత్మ దేవుని ఆలయములో నివసించును (1 కొరింథీ. 3:16), అది దేవుని ఆలయము మరియు క్రీస్తు శరీరము (2 కొరింథీ. 6:16; ఎఫెసీ. 1:22, 23), ఆయన శరీరమైన దాని సభ్యులలో కూడ ఆయన నివసించడా? (1 కొరింథీ. 12:13, 24-27). ఈ ప్రకరణలు దేనిలో పౌలు కేవలం వేదాంతమును అన్వేషించుట లేదు. అయితే, క్రీస్తుతో మన సంబంధమునకు ఏది అత్యవసరమో, మన ఆత్మీయ ఆలోచన క్రమములు, మరియు ఆత్మానుసారము మన నడక, ఆ ఒక వాస్తవమును ప్రకటించుచున్నాడు.

ఆత్మ దేవుని కుమారులలో కేవలం లేఖనములలో ఒకరి యొక్క జ్ఞానము లేక స్పృహ ద్వారా నివసించదు. ఈ సత్యము రోమా. 8:16లో పౌలు యొక్క మాటలలో ప్రతిబింబించును: "ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు." మన ఆత్మ యొక్క ఏ సాక్ష్యమైనా కేవలం మనము నమ్మే దానియొక్క ఒక స్థిరమైన, సంబంధించిన నమ్మకమును కొనసాగించి రూపము దాల్చును. అందువలన, ఆత్మ మనతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు (συμμαρτυρέω, *summartureō*) అనేది తగినట్లుగా కనబడుటను పౌలు వివరించుచున్నాడు.

వ్యక్తి మరియు ఆత్మ యొక్క కార్యము లేకుండా, పరిశుద్ధ యూదుడు ధర్మశాస్త్రము ప్రకారము జీవించుటకు అవసరమైన దానికన్నా క్రైస్తవ జీవితము సులభము కాదు. Bruce వ్యాఖ్యానించాడు,

> దేవుని చిత్తమునకు అనుగుణ్యతగా అవసరమైన ధర్మశాస్త్రమంతయు ఇప్పుడు పరిశుద్ధాత్మ స్వాధీనములో ఉన్నవారి జీవితాలలో తెలియపరచబడినది మరియు వారి పాత నియమము యొక్క దాస్యము నుండి విడిపించబడినది. దేవుని యొక్క ఆజ్ఞలు ఇప్పుడు దేవుని యొక్క ఆవశ్యకతలుగా మారాయి.

అతడు అప్పుడు ఒక పాత కీర్తన నుండి ఒక వచనమును చెప్పాడు

> పరిగెత్తు . . . పనిచేయు, అని ధర్మశాస్త్రము ఆజ్ఞాపించును,
> అయినా కాళ్లను లేక చేతులను నాకు కనుగొనదు;
> కాని సువార్త తియ్యనైన వర్తమానము తెచ్చును,
> అది నన్ను ఎగురునట్లు చేసి, మరియు నాకు రెక్కలను అప్పిచ్చును.[14]

**వచనము 7.** ఇశ్రాయేలు దానియొక్క పరిణితి చెందని స్థితిని గూర్చిన వాదనకు పౌలు ఒక ముగింపును తీసికొనివచ్చాడు. ఇప్పుడు వారసునికి "తండ్రిచేత నిర్ణయింపబడిన దినము" ప్రకారము కాలము వచ్చినది (4:2) మరియు బాధ్యతగల వయస్సునకు చేరాడు, 3:25 ప్రకారం ఆయన ఇక మీదట "సంరక్షకుల యొక్కయు గృహనిర్వాహకుల యొక్కయు" ఆధీనములో ఉండడు. ఈ బాలశిక్షకుడు అనేది "నీవు చేయవలెను" మరియు "నీవు చేయకూడదు" అనే అనేక నిరోధములు మరియు నియంత్రణలు గల ధర్మశాస్త్రమును సూచిస్తుంది. ఇవి దేవుని యొక్క పరిణితి చెందిన పిల్లలకు ఇక అవసరం లేదు. ఆత్మ పుత్రత్వము యొక్క కుమ్మరింపు ద్వారా ఆయన బాధ్యతగల ప్రవర్తన వయస్సునకు చేరుకొని మరియు ఆయన తననుతాను ఏ పరిస్థితులలో కనుగొన్నా తన తండ్రిని ఆనందపరచుటకు వయోజన నిర్ణయాలు తీసికొనగలడు.

వయస్సు యొక్క పరిణితి విషయము మినహాయింపుగా అనువదించబడియుండ వచ్చును. ఈ సందర్భములో, పౌలు వ్యక్తిగతముగా ఒకరు వయస్సునకు రావడం గూర్చి మాటలాడుట లేదు గాని, ఇశ్రాయేలు చరిత్రలో ఒక ప్రత్యేకమైన దశను గూర్చి చెప్పుచున్నాడు. అతడు "కాలము పరిపూర్ణమైనప్పుడు" (4:4, 5) అనే దానికి, పరిశుద్ధాత్మ యొక్క శక్తిని ఏకీకృతమైన దేశము యొక్క శరీరముపై అనుగ్రహించడాన్ని సూచించుచున్నాడు.[15] ఆయన దీనిని "శరీరము ననుసరింపక ఆత్మ ననుసరించియే నడచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతివిధి [*dikaiōma*] నెరవేర్చబడాలని" చేశాడు(రోమా. 8:4). పౌలు ఈ దీవెనలు "మొదట యూదునికి మరియు గ్రీసు దేశస్థులకు" వచ్చుననే వాస్తవమును ఉద్ఘాటించాడు (రోమా. 1:16; 2:9, 10 చూడుము). అపొస్తలులకార్యములు పౌలు ఈ నియమమును తన సువార్తీకరణ పనిలో నిలకడగా అనుసరించెనని చూపును.

**అందువలన** అనే పదము ముందు వచనములో గలతీయుల యొక్క ఆత్మ

పొందుకొనుటను జతచేస్తుంది. ఆత్మ విశ్వాసికి స్వాతంత్ర్యము తెచ్చుట వలన, పౌలు, **నీవిక దాసుడవు కావు కుమారుడవే** అని చెప్పాడు. పురాతన ప్రపంచములో బానిసత్వము సాధారణమే అయినా, మరి ముఖ్య ముగా ఈశాన్యమూలమున, స్వాతంత్ర్యము ఖచ్చితముగా దానిని పొందుకొను అవకాశము కలిగిన వారందరికీ సూచించదగిన స్థితి (యోహాను 8:31-36 చూడుము).[16] Delphiలోని అపొల్లోనియ మందిరము వద్ద జరిగినట్లుగా, గ్రీసు దేశస్థులలో, ఒక బానిస "పవిత్ర దాస్య విముక్తి" అనే కల్పిత ఆచారము చేత విడిపింపబడగలదు.[17] ఈ పత్రిక వ్రాయుచుండగా స్వాతంత్ర్యము బానిసత్వము యొక్క ఆలోచన ఎన్నడు పౌలు యొక్క మనస్సు నుండి దూరము కావు.

ఇక్కడ రాజకీయ స్వాతంత్ర్యము అపొస్తలుని యొక్క దృష్టి కాదు. అయితే, ధర్మశాస్త్రము నుండి ఆత్మీయ స్వాతంత్ర్యము మరియు బానిసత్వము ఉన్న అలాంటి వ్యవస్థ ఏదైనా ఒక నీతిమంతుడైన దేవుని దృష్టిలో తీర్పుతీర్చబడుటకు విధేయతను కోరుట గూర్చి మాటలాడు చున్నాడు. క్రీస్తు రాకడతో మరియు మనుష్య కుమారుల మధ్య ఆయన పరిచర్యకు లోబడిన ఇరువురి విమోచన మరియు విడుదల యొక్క విషయము పౌలు మనస్సులో కలిగియున్నాడు. అయితే, అది క్రైస్తవులు అన్ని బాధ్యతల నుండి స్వతంత్రులు అని కాదు. పాపము మరియు ధర్మశాస్త్రము యొక్క కాడినుండి విమోచింపబడిన వారికి, పౌలు, "యే ఉపదేశక్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయ పూర్వక ముగా లోబడినవారై, పాపమునుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి;" (రోమా. 6:17, 18). పరిశుద్ధాత్మ బహుమానము ద్వారా నూతన జన్మను అనుభవించిన, దేవుని పిల్లలు, విధేయత *నుండి* విడిపించబడలేదు గాని విధేయత *కొరకు* "హృదయపూర్వకముగా లోబడిరి." యేసు యొక్క సులువైన కాడికి పాపము మరియు ధర్మశాస్త్రము యొక్క కాడి, ఎవరైతే ఆయన చిత్తమును పట్టుకొని మరియు ఆయన రాజ్యములో సేవచేయుట కొరకు విధేయత గల చిత్తములో ఉంచెనో వారి కొరకు మార్పిడి చేయబడింది (మత్తయి 11:28-30). మత్తయి 11 మరియు గలతీ 4లో చర్చించబడిన మనము అనుభవించు స్వాతంత్ర్యము యేసు యొక్క ప్రేమ కృప గల సార్వభౌమత్వానికి మోకాలు వంచుటలో ఉన్నది.

కృప యొక్క దత్తత కలిగియున్న మరియొక ఉదారమైన దీవెన వారసత్వమును కలిగియుండుట: **కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు.** "వారసత్వము" (κληρονομία, *klēronomia*) అనే పదమునకు మరియు "వారసుడు" (κληρονόμος, *klēronomos*) అనే దానికి నేపథ్యము ఇశ్రాయేలు ప్రజలకు ఐగుప్తు బానిసత్వ కాడి క్రింద దుఃఖించగా, కనాను దేశమునకు దేవుని యొక్క వాగ్దానము (నిర్గమ. 2:24; 3:17). దేవుడు తన "జ్యేష్ఠపుత్రుడైన" ఇశ్రాయేలును (నిర్గమ. 4:22) ఒక వారసత్వముతో అతనిని ఆశీర్వదించుటకు బానిసత్వము నుండి బయటకు పిలచాడు. మొదటిగా, దేవుడు అబ్రాహామునకు అతని వారసులు "నాలుగువందల యేండ్లు దాసులుగా శ్రమ పెట్టబడుదురు" అని చెప్పాడు. ఆ సమయము తరువాత, వారు విడిపింపబడి మరియు కనాను దేశమును పొందుటకు తిరిగి వెళ్లుటకు అనుమతింపబడ్డారు (ఆది. 15:13-21).

ఈ దేశము ఒక "చీటి" ద్వారా విభజింపబడవలెను.[18] దేవుడు మోషేకు, "చీట్లువేసి ఆ భూమిని పంచిపెట్టవలెను. వారు తమ తమ పితరుల గోత్రముల జనసంఖ్య చొప్పున స్వాస్థ్యమును పొందవలెను. ఎక్కువమందికేమి తక్కువమందికేమి చీట్లువేసి యెవరి స్వాస్థ్యమును వారికి పంచి పెట్టవలెను" అని సెలవిచ్చాడు (సంఖ్యా. 26:55, 56). ఇది ఎలా జరిగెను అనునది అనిశ్చితము, కాని అలాంటి విషయములలో ఫలితము దేవుని చేత నిర్దేశింపబడును. ఇది సామెతలు 16:33 నుండి స్పష్టము: "చీట్లు ఒడిలో వేయబడును వాటివలని తీర్పు యెహోవా వశము."

క్రొత్త నిబంధన క్రింద వారసుల యొక్క వారసత్వము ఆత్మీయము మరియు పరలోకసంబంధమైనది. పౌలు దానిని 5:21లో "దేవుని యొక్క రాజ్యముగా" సూచించాడు (1 కొరింథీ. 15:50; ఎఫెసీ. 5:5). పేతురు దానిని "అక్షయమైనదియు నిర్మలమైనదియు వాడబారనిదియునైన, ఆ స్వాస్థ్యము పరలోకమందు మీకొరకు భద్రపరచబడియున్నది" అని వర్ణించాడు (1 పేతురు 1:4).

ఒకవేళ ఒకరు "దేవుని వలన వారసుడు" అనే వాక్యమునకు కలవరపడితే, ఆరంభ గ్రీకు రాతప్రతులను అనుకరించినవారు దానితో కూడ ఉండిన సమస్యలను కలిగి యున్నారని తెలిసికొనుట మభ్యపెట్ట వచ్చును. "దేవుని వలన" అనేది ఖచ్చితముగా మంచి వాక్యము. అయితే, రెండవ శతాబ్దము నుండి తొమ్మిదవ శతాబ్దము మరియు ఆపై కాపీల నుండి, కనీసము ఎనిమిది విభిన్నతలు కనుగొనబడెను: "దేవుని యొక్క," "దేవుని బట్టి," "క్రీస్తు ద్వారా," "యేసు క్రీస్తు ద్వారా," "దేవుని యొక్క క్రీస్తు ద్వారా," "దేవుని యొక్క యేసు క్రీస్తు ద్వారా," "యేసు క్రీస్తులో దేవుని ద్వారా," మరియు "ఒకవైపు దేవుని యొక్కయు మరియు మరియొకవైపు క్రీస్తుతో సహా వారసులము." ఈ పఠనాలలో కొన్ని గ్రీకు రాతప్రతులలో ఉండవు కాని పాత Latin, Syriac, Coptic, Ethiopic, మరియు Gothic వంటి సంస్కరణలలో సూచించబడ్డాయి. ఈ విభిన్నతలు శతాబ్దాల నుండి, వ్రాసేవారు మరియు అనువాదకులు, "ద్వారా" యొక్క అర్థమును వివేచించుటకు ఈ సందర్భములో శ్రమపడుచున్నారు, అనే దానికి సాక్ష్యముగా ఉండును. "దేవుని యొక్క" అనే పఠనం "దేవుని ద్వారా" అనే దానికన్నా ఆరంభ పాఠకులకు మరింత అనువుగా కనిపించేది. బహుశా, ఒక వివరణగా, ఒక ఉపాధ్యాయుడు "యొక్క" మొదటి పఠనము పైన లేక అతడు వాడుచున్న రాతప్రతి యొక్క హద్దులో; మరియు దానిని వ్రాసినవారు తదుపరి దానిని వాక్యములోనికి పొరపాటు యొక్క సవరణగా చేర్చెను అని వ్రాశాడు (అది కేవలం ఒక వివరణాత్మక సూచన అని తెలిసికొనకుండా).[19]

## పౌలు యొక్క వ్యక్తిగత విజ్ఞప్తి (4:8-20)

క్రీస్తులో విశ్వాసము యొక్క ఆధిపత్యము కొరకు పౌలు తన వాదనను కొనసాగించగా, రెండు భాగాలు గల ఒక వ్యక్తిగత విజ్ఞప్తిని చేర్చాడు. మొదటిది. అపొస్తలుడు గలతీయలో నున్న క్రైస్తవులను ఆత్మీయ బానిసత్వము యొక్క ఒక స్థితికి తిరిగి వెళ్లవద్దని హెచ్చరించెను. యూదామతస్థుల ప్రభావము క్రింద, కొందరు అన్యజన

క్రైస్తవులు ధర్మశాస్త్రము యొక్క కాడిని తీసికొనుట చేత ఇదే విషయమును చేయుచున్నారు (4:8-11). రెండవది, అతడు మొదటిసారి వారికి సువార్త ప్రకటించినప్పుడు వారు చేసినట్లుగా, అతనిని మరియు అతని వర్తమానమును సంతోషముగా పొందుకొనమని వారిని పిలచాడు (4:12-20).

## గలతీయులు ఆత్మీయ బానిసత్వమునకు తిరిగి వెళ్లుట (4:8-11)

**[8]ఆ కాలమందైతే మీరు దేవుని ఎరుగనివారై, నిజమునకు దేవుళ్లు కానివారికి దాసులై యుంటిరి గాని [9]యిప్పుడు మీరు దేవునిని ఎరిగినవారును, మరి విశేషముగా దేవునిచేత ఎరుగబడినవారునై యున్నారు గనుక, బలహీనమైనవియు నిష్ ప్రయోజనమైనవియునైన మూల పాఠములతట్టు మరల తిరుగనేల? మునుపటివలె మరల వాటికి దాసులైయుండ గోరనేల? [10]మీరు దినములను, మాసములను, ఉత్సవకాలములను, సంవత్సరములను ఆచరించుచున్నారు. [11]మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమైపోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను.**

**వచనము 8.** ఎవరైనా క్రీస్తునందు విశ్వాసము యొక్క న్యాయవంతమైన ఆశీర్వాదము కన్నా ధర్మశాస్త్రము యొక్క శాపము కొరకు ఎంచుకొన్న వెఱ్ఱితనమును గూర్చి వివరించిన తరువాత (3:24, 25 చూడుము), పౌలు గలతీయులు క్రైస్తవులు కాకముందు వారి స్థితిని పరిగణించాడు. వారిలో అనేకులు అన్యజనులు కావడం వలన, అతడు **ఆ కాలమందైతే మీరు దేవుని ఎరుగనివారై** అని పూర్వమునకు చూశాడు. ఈ పరిస్థితి కూడ ఒక బానిసత్వ రూపము, ఏలయనగా వారు కేవలం విగ్రహారాధనకే కాదు గాని అన్యలోకము యొక్క నిరుపయోగమైన మూఢనమ్మకాలు మరియు సాధారణ నైతిక దుర్మార్గమునకు సంబంధించి యున్నారు (రోమా. 1:18-32). ఎఫెసీయులకు తన లేఖలో, అపొస్తలుడు అలాంటి ప్రజలను “నిరీక్షణలేనివారును, లోకమందు దేవుడులేనివారునై యుండి” అని వివరించాడు (ఎఫెసీ. 2:12).

అతడు బానిసత్వము మరియు స్వాతంత్ర్యము యొక్క అంశమును చర్చించగా, గలతీయులకు వారి పరిస్థితి యొక్క వ్యతిరేఖతను చూపుటకు పౌలు ప్రయత్నించెను. వారు ఈమధ్యనే బానిసత్వము నుండి “బలహీనమైనవియు నిష్ ప్రయోజనమైనవియునైన మూలపాఠముల”కు విముక్తి చెందెను (4:9) మరియు అన్ని దీవెనలు మరియు హక్కులను కలిపి క్రీస్తులో నూతన స్వాతంత్ర్యము ఇవ్వబడింది. అయితే, ధర్మశాస్త్రమునకు కట్టుబడుటచేత వారు సమానమైన నాశనకరమైన బానిసత్వము లోనికి వెళ్లిపోయెను (4:3 చూడుము). వారు అలాంటి ఒక అవివేకమైన పనిని ఎలా చేయగలరు (3:1-5)? ఆ తరువాత. బానిసలకు బదులుగా దేవుడు వారిని ఆయన కుమారులనుగా చేసికొనెను, మరియు వారు నిత్యమైన వారసత్వమునకు వారసులుగా మారారు (4:7; 4:1 చూడుము). ఈ సందర్భములో, అతడు, అడుగుచున్నాడు, “ఒక బానిస గృహము నుండి విడిపింపబడి, మరియొక దానిలోనికి ఇష్టపూర్వకముగా వెళ్లుచున్నారా?”

అన్యజనుల మార్పునకు ముందు దశలో, ఈ క్రైస్తవులు **దేవుళ్లు కానివారికి దాసులై యుంటిరి.** ఇక్కడ పౌలు యొక్క భాష 1 కొరింథీ. 8:5, 6 లో అతడు వ్రాసిన అన్యజనుల యొక్క అనేక "దేవతలనబడిన" మరియు క్రైస్తవులు యూదుల యొక్క "ఒక్కడే దేవుడు" అనే దానిని స్ఫురణకు తెస్తుంది. ఆ వచనాలు సందర్భాన్ని అనుసరించుచున్నా, వాటికి ముందున్న వచనము యొక్క NASB అనువాదము దురదృష్ట కరము: "లోకమందు విగ్రహము వట్టిదనియు, ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదము" (1 కొరింథీ. 8:4). అయినప్పటికీ, పురాతన ప్రపంచములో ప్రజలు విగ్రహములను కలిగియుండి మరియు వాటిని ఉపయోగించారు. విగ్రహములు ఈ లోకములో దేనికి మొత్తము కాదని పౌలు సూచిస్తున్నాడు. ఈ సందర్భములో అతడు విగ్రహాలకు అర్పించిన మాంసము తిను విషయమును చెప్పాడు. దానిని తినుటలో ఏదియు అంతర్గతముగా తప్పు లేదు; దీనిని అర్థము చేసికొనిన వారికి మరియు అతడు ఏమిచేస్తున్నాడో తెలిసిన క్రైస్తవునికి ఆ మాంసము దేనికి పాల్పడదు లేక ఆత్మీయముగా హానిచేయదు. అయితే, ఒకవేళ ఒకని స్పృహ ఇంకా విగ్రహానికి బానిసగా ఉన్నా - ఒకరి యొక్క స్వంతము లేక ఇతరుల యొక్క స్పృహ - అతడు మంచి కొరకు భుజించకుండా యుండాలి (1 కొరింథీ. 10:25-29). మరియొక వైపు, "దేవతలనబడిన" లేక అలాంటి అర్పణలలో చేర్చబడినదాని యొక్క ప్రభావమును కూడా పౌలు మొత్తముగా తగ్గించలేదు. ఈ "దేవతలనబడినవి" దేవతతో ఏదీ సాధారణము కాదు.

**వచనము 9.** అన్యజన క్రైస్తవులు విగ్రహారాధికులుగా ఉండగా, వారు **దేవుని ఎరిగినవారును, దేవునిచేత ఎరుగబడినవారునై** యున్నారు "ఎరుగు" అనేది గ్రీకు పదమైన γινώσκω (*ginōskō*) అనువదించి, "ఆమోదించు" లేక "గుర్తించు"గా కూడ సూచించబడినవి.[20] ఈ సందర్భములో అనువాదకులు అర్థముల మధ్య, వాటిలో ఏది ఒక అనుకూలమైన ఎంపిక అనేది అనువాదకుడు ఎన్నుకోవాలి (కీర్తనలు 1:6; LXX; 1 కొరింథీ. 8:3). "ఎరిగినవారు" అనే వాక్యము అన్యజనులు మారి దేవుని వైపునకు తిరగడమును చూపిస్తుంది. అంతేకాకుండా, "దేవునిచేత ఎరుగబడినవారు" అనే వాక్యము దేవుని చేత ఆయన ప్రజలుగా గుర్తించబడి లేక అంగీకరించబడినట్లుగా మారడాన్ని సూచిస్తుంది.[21] 4:6, 7 లో ఈ సంబంధము పుత్రత్వము పరముగా వ్యక్తీకరింపబడుతుంది.

గలతీయులు క్రీస్తులో ఈ అద్భుతమైన స్వాతంత్ర్యను పొందుకొనుట వలన, పౌలు, **బలహీనమైనవియు, నిష్ ప్రయోజనమైనవియునైన మూల పాఠములతట్టు మరల తిరుగనేల? మునుపటివలె మరల వాటికి దాసులైయుండ గోరనేల?** అని అడుగుచున్నాడు. "మూలపాఠములు" అనే పదం (στοιχεῖα, *stoicheia*) 4:3 నుండి పునరావృతమైనది. ఆ వచనములో, ధర్మశాస్త్రము క్రింద, "లోకసంబంధమైన మూలపాఠములకు లోబడి దాసులైయున్న," యూదులతో చేయవలసినది. వారు ధర్మశాస్త్రము యొక్క భౌతిక మరియు మూలాధార నియమములకు దాసులైరి.

4:9లో, పౌలు అన్యజన క్రైస్తవులు విగ్రహారాధన మరియు అనైతిక జీవనము ఆధారముగా "బలహీనమైన మరియు నిష్ ప్రయోజనమైన మూలపాఠముల"కు

"దాసులైరి" (KJV) అని చెప్పాడు. రోమా. 1-3లో ఇదే విధమైన ఒక దృష్టాంతం ఉన్నది, ఎక్కడైతే అన్యజనులు యూదులు ఇరువురు పాపము యొక్క అధికారము క్రింద ఉంటూ మరియు రక్షకుని యొక్క అవసరతలో ఉన్నారు. రోమా. 3:1, 2లో, పౌలు ఆ ప్రశ్నను ఊహించాడు "అట్లయితే యూదునికి కలిగిన గొప్పతనమేమి? సున్నతి వలన ప్రయోజనమేమి? ఆ ప్రశ్నకు అతనే సమాధానమిస్తూ వెళ్లాడు: ప్రతివిషయమందును అధికమే మొదటిది, దేవోక్తులు యూదుల పరము చేయబడెను." ఇంకను దేవోక్తులు దేవుని యొద్దకు స్వయంచాలిక ప్రవేశమును సూచించవు. అదే సందర్భములో, పౌలు ఇంకా, "అలాగైన ఏమందుము? మేము వారికంటె శ్రేష్ఠులమా? తక్కువవారమా? ఎంతమాత్రమును కాము. యూదులేమి గ్రీసుదేశస్థులేమి అందరును పాపమునకు లోనైయున్నారు" అని అడిగాడు (రోమా. 3:9). దేవుని యొద్దకు మరియు ఆత్మీయ ప్రదేశానికి ప్రవేశం కేవలం క్రీస్తు మాత్రమే అందజేయును (రోమా. 3:21-26). అందరిలో అనేకులు ఇంకా క్రీస్తులో వ్యక్తిగా "ఎరిగినవారు" మరియు "దేవునిచేత ఎరుగబడినవారు" కాదో వారిని పాపము యొక్క బానిసత్వము నుండి మనుష్యుని కేవలం ఆయన మాత్రమే విడిపించగలడు.

యూదామతస్థుల యొక్క తప్పుడు బోధను అంగీకరించిన క్రైస్తవులతో పౌలు మాటలాడినప్పుడు ఇది తన ఉద్దేశము. అన్యజన క్రైస్తవులపై ధర్మశాస్త్రమును బంధించుట చేత, ఈ అబద్ధ బోధకులు "క్రీస్తు సువార్తను చెరుపగోరి కలవరపరచువారు" (గలతీ. 1:7; NIV).

అపొస్తలుడు వారిని "బలహీనమైన నిష్ ప్రయోజనమైన మూల పాఠముల తట్టు" తిరుగవద్దని హెచ్చరించాడు. "బలహీనము" అనే పదము కొరకు గ్రీకు పదము (ἀσθενὴς, *asthenēs*) "అనారోగ్యం" (ἀσθένεια, *astheneia*) అనే గ్రీకు పదమునకు విశేషణ రూపము. 4:13 లో, పౌలు ఈ తరువాత పదమును అతని "శరీరదౌర్బల్యము" సూచించడానికి ఉపయోగించాడు. *Astheneia* అనేది σθένος (*sthenos*), "బలమైన" అని అర్థము, నుండి వచ్చినది. α (*a*) అనే ఉపసర్గ "un-" వలె ఒక నిరాకరించబడిన అక్షరం, అందువలన ఆ పదము "బలములేని" కు సమానము మరియు "బలహీనమైన," "బలహీనత," మరియు "అనారోగ్యము" అని అనువదించబడియుండెను. *ఈ అన్యజన క్రైస్తవులు పాటించున్నట్లు బలవంతము చేయబడుతున్న ధర్మశాస్త్రము యొక్క మూలాలు లేక మూలాధార విషయములు, మునుపు వారు ఆరాధించి నమ్మికయుంచిన అబద్ధ దేవతలు మరియు విగ్రహాల వలెనె రక్షించుటకు శక్తిహీనమైనవని* పౌలు చెబుతున్నాడు.

"నిష్ ప్రయోజనమైన" (πτωχός, *ptōchos*), లేక "బాధాకరమైన" (NIV), బీదగా ఉండుట అనే ఆలోచనను కలిగియున్నది. యేసు అదే మాటను ఆయన, "బీదలెల్లప్పుడు మీతోకూడ ఉన్నారు" అని చెప్పినప్పుడు ఉపయోగించాడు (మత్తయి 26:11). జీవించడానికి శ్రమించుచున్న ఒక బీద వ్యక్తి విడుదల కొనుగోలుకు ఎలా నిరీక్షించును? దేవునికి ఇచ్చుటకు, దాని విలువేదైనా, పాపముతో నిండిన ఆత్మకు విమోచనగా, మానవుడు ఏమీ కలిగిలేడు. మనము పాడతాము, "నా పాపమును ఏది కడుగును? యేసు రక్తము కాక మరేదియు కాదు."[22] అందువలన అది ధర్మశాస్త్రము

యొక్క సమస్త "బలహీనమైనవియును మరియు నిష్ ప్రయోజనమైనవియునైన మూలపాఠములు." పాత నిబంధన బలిపీఠముపై అర్పించబడిన వేల వందల నిర్దోషమైన జంతువులు ఎన్నటికీ సంపూర్తిగా యూదుల యొక్క పాపములను దూరపరచలేదు. హెబ్రీ గ్రంథకర్త వ్రాశాడు,

> ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయగలదియే గాని ఆ వస్తువులు నిజస్వరూపము గలదికాదు గనుక ఆ యాజకులు ఏటేట ఎడతెగకుండ అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని తెచ్చువారికి ఎన్నడును సంపూర్ణసిద్ధి కలుగజేయ నేరవు . . . ఏలయనగా ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము (హెబ్రీ. 10:1-4).

ఇందువలననే అన్యజన క్రైస్తవులు ఒక ఖైదు (విగ్రహారాధన మరియు అనైతికత్వము) విడచి మరియొక ఖైదులోనికి (ధర్మశాస్త్రమునకు బానిసత్వము) - ఇష్టపూర్వకముగా నడచుటను గూర్చి మాటలాడు చున్నాము! ఎంత విరుద్ధము! పౌలు పత్రికలో అలాంటి బలమైన భాషను ఉపయోగించుట ఆశ్చర్యము కాదు: "అవివేకులైన గలతీయులారా" (3:1); "మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మానుసారముగా ఆరంభించి, యిప్పుడు శరీరానుసారముగా పరిపూర్ణులగుదురా" (3:3). ధర్మశాస్త్రము చేత నీతిమంతులు - ఏ ధర్మశాస్త్రమైన - మానవ శరీరము మరియు ఒకరి యొక్క స్వీయ నీతి యొక్క సాఫల్యము అయివుంటుంది. అయితే, క్రీస్తులో నీతి, ధర్మశాస్త్రములోని బంధకము నుండి విడుదల తెచ్చు, మన దేవుని యొక్క కృపా బహుమానము.

**వచనము 10.** ఈ సందర్భము అన్యజన క్రైస్తవులు వారి పూర్వపు అన్యమత ఆచారములకు తిరుగుటకు శోధింపబడినట్లు ఏ సూచన ఇవ్వడం లేదు. అయితే, వారు యూదామతస్థుల వారిని మంచి యూదు క్రైస్తవులుగా చేయుటకు వారియొక్క ప్రయత్నములను అంగీకరించుటకు, వారినివారు పరిగణించుకొనుచున్నట్లుగా నడిపించబడుచున్నారు. అందువలన, **దినములను, మాసములను, ఉత్సవకాలములను, సంవత్సరములను** అనే దానికి పౌలు ఏమి చెప్పుచున్నాడు అని తెలిసికొనుటకు, ఆ సమయము యొక్క గ్రీసు-రోమా మతములను కాదుగాని మనము ధర్మశాస్త్రమును చూడాలి.

సాధారణముగా మాట్లాడితే, సమయ విభాగములు ఒక ఉపయోగకరమైన ఉద్దేశము కొరకు పనిచేస్తాయి. ఇవి మొదట లేఖనములలో సృష్టి సందర్భములో ఎదుర్కొనబడ్డాయి. ఆదికాండము 1:14 ప్రకారం, "దేవుడు-పగటిని రాత్రిని వేరుపరచునట్లు ఆకాశవిశాల మందు జ్యోతులు కలుగును గాకనియు, అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను సూచించుటకై యుండుగాకనియు" పలికెను.

పౌలు యొక్క "దినములు, మాసములు, ఉత్సవకాలములు, సంవత్సరములు" నకు పాత నిబంధన నేపథ్యమును పరిగణించినప్పుడు, పైనున్న అనేక ప్రకరణలు పర్ణశాలను లేక ఆలయ ఆరాధానను కలిగి యున్నవి. పరిశుద్ధ దినములు మరియు

మత పండుగలు యొక్క ఆచారము, బలులు మరియు అర్పణల యొక్క ఖచ్చితమైన సమయము లను గూర్చిన అనేక వివరాలు ఇస్తూ, లేవీకాండము 23 లో కనబడును. పర్ణశాల మొదట ఇశ్రాయేలు యొక్క ఆరాధన యొక్క కేంద్ర బిందువుగా స్థాపించబడినది. తరువాత, సొలొమోను యెరూషలేములో "విశ్రాంతి దినములయందును, అమావాస్యలయందును, దేవుడైన యెహోవాకు ఏర్పాటైన ఉత్సవములయందును" బలులు అర్పించుటకు మందిరము నిర్మించాడు (2 దిన. 2:4). దేవుని ఆజ్ఞ ప్రకారం, దహనబలులు "విశ్రాంతి దినములయందును, అమావాస్యలయందును, నియామక కాలముల యందును, ముమ్మారుజరుగు పండుగలయందును, అనగా పులియని రొట్టెల పండుగయందును, వారముల పండుగలయందును, పర్ణశాలల పండుగలయందును" అర్పించబడును (2 దిన. 8:13). ఒకవేళ అవిధేయ ఇశ్రాయేలు మారకపోతే, దేవుడు, "దాని ఉత్సవకాలములను పండుగలను అమావాస్యలను విశ్రాంతి దినములను నియామకకాలములను మాన్పింతును" అని ప్రకటించాడు (హోషే. 2:11). సొలొమోను చేసినట్లుగా, హిజ్కియా యూదా రాజ్యమును, "యెహోవా ధర్మశాస్త్రమునందు వ్రాయబడియున్న విశ్రాంతిదినములకును అమావాస్యలకును నియామక కాలములకు" దహనబలులను అర్పించుమని ఆజ్ఞాపించాడు (2 దిన. 31:3).

పౌలు అలాంటి షరతులను గలతీలో వాడుట నిబంధనలతో చేయవలసినవి, పాత నిబంధనలో ప్రాముఖ్యమైనా, క్రొత్త నిబంధ క్రింద నున్న క్రైస్తవులకు ఏ పరిణామాలు ఉండవు. అపొస్తలుడు రోమా. 14:1-15:3లో, దీర్ఘ ఆచరణ కారణముగా, అలాంటి విషయాలకు బానిసలైన, బలహీన భావాలున్న వారికొరకు ఓర్పు చూపాడు; బలవంతులు వారిని పరిగణించాలని మందలించెను. రోమాలోని సందర్భము పౌలు నూతనము గా మారిన అన్యజనులు లేక యూదులను గూర్చి మాటలాడుచున్నాడో బయలుపరచలేదు. అతని ఆందోళన కొన్ని ఆహారపదార్థాలు మరియు ప్రత్యేక కాలములు పాటించుట బలహీనుల యొక్క భావాలను ఎలా ప్రభావితం చేస్తాయో అని. అతడు వ్రాశాడు,

> ఒకడు సమస్తమును తినవచ్చునని నమ్ముచున్నాడు, మరియొకడు బలహీనుడై యుండి, కూరగాయలనే తినుచున్నాడు. . . . ఒకడు ఒకదినముకంటె మరియొక దినము మంచి దినమని యెంచుచున్నాడు; మరియొకడు ప్రతి దినమును సమానముగా ఎంచుచున్నాడు; ప్రతివాడు తనమట్టుకు తానే తన మనస్సులో రూఢిపరచు కొనవలెను (రోమా. 14:2-5).

వారు ఒక బలహీన భావాలకు సంబంధించినది మినహాయించి- ఒకరు యొక్క స్వంత లేక మరియొకరి యొక్క - అలాంటి లౌకిక బాహ్యములు సువార్త యొక్క ఆత్మీయతపై అది ఏమైనా భరించదు. పౌలు దానిని "దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది" అని చెప్పాడు (రోమా. 14:17; NIV). అలాగే అతడు, "బలహీనులను సంపాదించుకొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని. ఏ విధముచేత నైనను

కొందరిని రక్షింప వలెనని అందరికి అన్నివిధముల వాడనైయున్నాను" అని వ్రాశాడు (1 కొరింథీ. 9:22).

గలతీ 4:10 మరియు కొలస్సీ 2:16, 17 పోల్చుట అద్భుతమైనది:

> *కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమావాస్య విశ్రాంతిదినము అనువాటి విషయములోనైనను,* మీకు తీర్పు తీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి. ఇవి రాబోవువాటి ఛాయయేగాని నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది. (ఉద్ఘాటన జోడించబడినది).

2 దినవృత్తాంతములు నుండి సేకరించబడిన ఉదాహరణలు ఈ క్రొత్త నిబంధన ప్రకరణ చాలా దగ్గరగా సమాంతరము చేస్తుంది. పౌలు యొక్క సమయాల పేర్లు పాత నిబంధన ఆచారములైన వారముల ("ఒక విశ్రాంతి దినము"), మాసముల ("ఒక అమావాస్య"), సంవత్సరముల ("ఒక పండుగ")కు దగ్గరగా ఒకేవిధముగా ఉన్నవి. ఇంకా, "ఛాయ" అనే పదములు ఈ ఆచారములు రాబోవుచున్న సువార్త యుగమునకు ఒక ప్రవచనాత్మక దృశ్యముగా మనకు చెప్పుచున్నది (హెబ్రీ. 8:5; 10:1 చూడుము). పౌలు విగ్రహారాధనకు సంబంధించి మాట్లాడిన ఏ భావననైనా ఇది నిర్ణయాత్మకముగా తొలగించును. సమస్య యూదామతము, ఇతరుల విషయాలలో జోక్యం చేసుకొనే యూదులు, చాలా విజయవంతముగా, క్రైస్తవ శిష్యరికము కొరకు సువార్త ఒక అవసరతగా అంతరాయము కలిగించుచున్నారు. దీనిని పౌలు, ఇది మరియొక సువార్త కాదు గాని, క్రీస్తు సువార్తను చెరుపును అని చెప్పాడు (గలతీ. 1:6, 7).

**వచనము 11.** గలతీయుల యొక్క యూదా మతానికి మారే ధోరణి పట్ల, పౌలు, **మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమైపోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను** అని చెప్పాడు. వారు ధర్మశాస్త్రమును పాటించుటకు నీతి ఆధారముగా క్రీస్తులోని స్వాతంత్ర్యమును అమ్మివేయునేమో అని ఆందోళన చెందుచున్నాడు. 2 కొరింథీ 6:1లో ఇదే విధమైన ఒక ఆలోచన కనబడుతుంది, అక్కడ అపొస్తలుడు కొరింథీ విశ్వాసులను "మీరు పొందిన దేవుని కృపను వ్యర్థము చేసికొనవద్దు" అని మందలించాడు. ఒక వ్యక్తి క్రీస్తు యొక్క సువార్తకు లోబడి ఆ తరువాత దానిని తృనీకరించుటకు- అయితే ఒక యూదునిగా లేక ఒక విచ్చలవిడిగా తిరిగే వానిగా జీవిస్తాడు. మరియొక స్థితిలో, అతడు క్రీస్తు నుండి "తొలగించబడును" లేక "పరాధీనమగును" (NIV) (గలతీ. 5:4).

పౌలు "మీ విషయమై [గలతీయులు] పడిన కష్టము వ్యర్థమైపోవునేమో" అని ఆలోచించాలని కోరడం లేదు. "కష్టము" కొరకు పదము (κοπιάω, *kopiaō*) "కష్టపడి పనిచేయు," "శ్రమించు," "పోరాడు," లేక "బాధపడు" అని అర్థము. ఇది ఒక రకమైన కష్టమైన పనిని సూచిస్తూ ఒకరిని "అలసిపోవునట్లు" లేక "నీరసముగా" చేస్తుంది.[23] గలతీయలోని సంఘములు పౌలు మరియు బర్నబా యొక్క మొదటి మిషనరీ ప్రయాణములో స్థాపించబడ్డాయి (అపొ. 13; 14). ఈ వ్యక్తులు వారు హింసించబడినప్పటికీ, సువార్తను ప్రకటిస్తూనే ఉన్నారు. లుస్త్ర వద్ద, పౌలు మీద రాళ్లు కూడ రువ్వబడి, చనిపోయెనేమో అని అతనిని ఈడ్చిరి (అపొ. 14:19). ఖచ్చితముగా,

అతని యొక్క ఈ వ్యక్తిగత త్యాగములు "ఏ ఉద్దేశము లేకుండా" "వ్యర్థము" (εἰκῆ, *eikē*), కాకూడదని కోరుచున్నాడు.[24]

## గలతీయుల ప్రవర్తన పట్ల పౌలు యొక్క దిగ్భ్రాంతి (4:12-20)

**[12]సహోదరులారా, నేను మీవంటివాడనైతిని గనుక మీరును నావంటివారు కావలెనని మిమ్మును వేడుకొనుచున్నాను. [13]మీరు నాకు అన్యాయము చేయలేదు. మొదటిసారి శరీరదౌర్బల్యము కలిగినను నేను సువార్త మీకు ప్రకటించితినని మీరెరుగుదురు. [14]అప్పుడు నా శరీరములో మీకు శోధనగా ఉండిన దానినిబట్టి నన్ను మీరు తృణీకరింపలేదు, నిరాకరింపనైనను లేదు గాని దేవుని దూతవలెను, క్రీస్తుయేసువలెను నన్ను అంగీకరించితిరి. [15]మీరు చెప్పుకొనిన ధన్యత ఏమైనది? శక్యమైతే మీ కన్నులు ఊడబీకి నాకిచ్చివేసి యుందురని మీ పక్షమున సాక్ష్యము పలుకుచున్నాను. [16]నేను మీతో నిజమాడినందున మీకు శత్రువునైతినా? [17]వారు మీ మేలుకోరి మిమ్మును ఆసక్తితో వెంటాడువారు కారు; మీరే తమ్మును వెంటాడవలెనని మిమ్మును బయటకి త్రోసివేయ గోరుచున్నారు. [18]నేను మీయొద్ద ఉన్నప్పుడు మాత్రమే గాక యెల్లప్పుడును మంచి విషయములో ఆసక్తిగానుండుట యుక్తమే. [19]నా పిల్లలారా, క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవవేదన కలుగుచున్నది. [20]మిమ్మునుగూర్చి యెటుతోచక యున్నాను; నేనిప్పుడే మీ మధ్యకు వచ్చి మరియొక విధముగా మీతో మాటలాడ గోరుచున్నాను.**

1, 2 అధ్యాయాలలో వలె 4:12-20లో కూడా ఉత్సాహపూరితమైన స్వీయచరిత్ర వంటి, ఒక ఉద్రేకమైన విజ్ఞప్తిని పౌలు చేశాడు. అతడు అతని "పిల్లలను" ఎవరితోనైతే అతను మరల "క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు" అని ఒప్పిస్తూ సంబోధించాడు (4:19). బోధకుడైన పౌలు, గమలీయేలు యొక్క ఆశాజనకమైన విద్యార్థిగా యున్నాడు (1:14; అపొ. 22:3) మరియు అతడు "మతములోని బహు నిష్ఠగల తెగను అనుసరించి" (అపొ. 26:5), హానికరముగా మారి, అతని పిల్లలను విశ్వాసములో అతని ఉదాహరణను అనుసరించుమని బతిమాలుచున్నాడు.

**వచనము 12.** అపొస్తలుడు తన విజ్ఞప్తిని ఈ మాటలతో ప్రారంభించాడు: **మీరును నావంటివారు కావలెనని మిమ్మును వేడుకొనుచున్నాను.** NASB, అనేక ఇతర సంస్కరణలతో కలిపి "కావలెనని" అనే క్రియను అనువదిస్తుంది (NKJV; NIV; NRSV; NCV; ESV చూడుము). అయితే, గ్రీకు వాక్యములో, γίνεσθε (*ginesthe*) అనేది γίνομαι (*ginomai*) యొక్క ప్రస్తుత అత్యవసర రూపకము మరియు "కలుగు" అనే దానితో సరిగ్గా సూచించబడాలి (KJV చూడుము). పౌలు ప్రజలను వారు ముందుగా ఏమైయున్నారో అలా ఉండుటకు వారిని బలముగా ప్రోత్సహించలేదని వాదించవచ్చు, మరియు అలాంటివారు అనువాదకుల గూర్చి ఆలోచించుచు యుంటారు. అయితే, పౌలు యొక్క రచనలలో "ఉండవలెనని" యొక్క అర్థమునకు అనేక ఉదాహరణలు ఉంటాయి: "మీరు నన్ను పోలి నడచుకొను వారై యుండవలెనని

మిమ్మును బతిమాలుకొనుచున్నాను" (1 కొరింథీ. 4:16). "నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి" (1 కొరింథీ. 11:1). "కావున మీరు ప్రియులైన పిల్లలవలె దేవునిపోలి నడుచుకొనుడి" (ఎఫెసీ. 5:1). పౌలు "నన్ను పోలి నడుచుకొనుడి" అని చెప్పినప్పుడు, అతడు నిజానికి "నన్ను అనుకరించడం మానవద్దు" అని చెప్పుచున్నట్లు ఈ వ్యాకరణ ప్రయోగం ప్రదర్శిస్తుంది.

క్రొత్త నిబంధనలోని కొరింథీయుల లేఖలలో అపొస్తలుని అనుకరణ యొక్క ఉదాహరణలు ఒక పునరావృతమయ్యే అంశము.[25] తన స్వంత ఉదాహరణ కలిపి, ఉదాహరణ యొక్క శక్తి పౌలుకు తెలుసు. సువార్త యొక్క ప్రకటన దానికదే శక్తివంతమైనా గాని, బోధించునది ఆచరించు ఒక వ్యక్తి యొక్క జీవన చిత్రముతో అలంకరించినప్పుడు అది మరి ముఖ్యముగా శక్తివంతము. పౌలు ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ఒక పరిపూర్ణ శక్తివంతమైన ప్రతినిధి. కేవలం అతని మాటలే అధికారపూర్వకం కాదు గాని, అతని జీవితం మరియు ఉదాహరణలు కూడ, ఎందుకనగా అవి దేవుని యొద్ద నుండి వచ్చాయి. ఫిలిప్పీ సంఘానికి అతడు వ్రాసిన దానిలో ఇది స్పష్టము: "మరియు మీరు నావలన ఏవి నేర్చుకొని అంగీకరించితిరో, నాయందున్నట్టుగా ఏవి వింటిరో ఏవి చూచితిరో, అట్టివాటిని చేయుడి; అప్పుడు సమాధానకర్తయగు దేవుడు మీకు తోడైయుండును" (ఫిలిప్పీ. 4:9).

పౌలు చెప్పుచు, **నేను మీవంటివాడనైతిని** అని చెప్పాడు. NASB సాధారణ గ్రీకు గ్రంథములో కనబడని పదములను ఇటాలిక్ చేసింది. 12వ వచనములో, అది నిజానికి, "నేను *మీవంటివాడనైతిని* గనుక మీరును *నావంటివారు* కావలెనని" అని కలిగియుండెను. పురాతన గ్రీకు మరియు హెబ్రీ రెండింటిలో, "కావలెను" అనే క్రియ స్వీయ-ఆధారము మరియు అనవసరముగా పరిగణించినప్పుడు తరచుగా తొలగించబడుతుంది. అయితే, అనువాదకుడు, "ఉండవలెను" అనే సమయ చట్రము యొక్క ప్రశ్నతో కొన్నిసార్లు విడిచిపెట్టబడును. అది గతమా, ప్రస్తుతమా, లేక భవిష్యత్తా? ఇంకా, ఒకవేళ అది గతమైతే, ఏ విధమైన గత సమయం (కాలం) వ్యక్తీకరించబడాలి?

ఇక్కడ గ్రీకు వాక్యము అక్షరాలా, "నేను మీవలె ఉన్నట్టు మీరును నావలె ఉండుడి" అని చెప్పుచున్నది. ఆఖరి వాక్యములో ఒక క్రియ లోపించడం వలన, గ్రీకు వ్యాకరణము యొక్క నియమాలు, భావన కలిగించుటకు, ఒక రకమైన "ఉండవలెను" అనేది చేర్చబడుట అవసరం. ఏ రూపము ఎన్నుకోవాలి? పౌలు గలతీయులను ఎదుర్కొన్న మొదటి సమయమును వారు అతనిని అంగీకరించిన విధానమును చూచుచున్నాడా, లేక వ్రాసిన సమయానికి దగ్గరగా ఏదైనా ఆలోచించుచున్నాడా? అంతయుకలిపి ఇది ఒక అనువాదము యొక్క విషయము అనేది వాస్తవము, మరియు అందువలన వ్యాఖ్యాతల యొక్క ఈ వచనము యొక్క చర్చలు సాధారణముగా, మన నిర్ణయము ఏ విధముగాను ఒక సులభమైనది కాదు అను ప్రదర్శిస్తుంది. వాస్తవంగా మనము చేయగలిగినదంతయు, అయితే సందర్భములో లేక పౌలు యొక్క సాధారణ విధానము మరియు పనిచేయు విధానము నుండి మనము ఏమి తెలిసికొనగలము, అనగా ఆధారాలను అన్వేషించగలము. R. Alan Cole వచనము యొక్క తన చర్చను

పరిచయముచేస్తు, అతడు "ఆరంభ ఆధారము మొదటి తికమక. అక్షరాలా, అది 'నేను మీవలె ఉన్నట్లు (మారినట్లు), నావలె ఉండుడి'" అని చదవబడుతుంది అని సూచించాడు.[26]

ఈ అనిశ్చిత వ్యాకరణము పౌలు యొక్క మానసిక స్థితికి ఒక ప్రతిబింబమువలె ఉన్నది. అలాంటి కారకాలు నిజానికి, బయట మాట్లాడినప్పుడే కాదు గాని అలాగే వ్రాతలలో కూడ శైలిని ప్రభావితము చేస్తుంది. ప్రధానముగా, పౌలు "నావలె ఉండుడి" అని వేడుకోవడంలో ఏమై యుండవచ్చుఅని వివరించుటకు రెండు చిత్రాలు సూచించబడ్డాయి. (1) అతడు గలతీయులను తన పిల్లలుగా అతనిని విశ్వాసములో ఆదర్శముగా అనుకరించడం కొనసాగించాలని వేడుకొనుచున్నాడు. అతనిలో వారి నమ్మకమును అణగద్రొక్కాలని మార్పు చేయుటకు యూదామతస్థుల ప్రయత్నముల చేత కవ్వించబడకుండా ఉండాలని కోరుచున్నాడు. ఈ సందర్భములో, పౌలు అతని ఆత్మీయ సంతానమును వారి ఆత్మీయ తండ్రిగా అతని ఉదాహరణను అనుసరించమని తన సాధారణ హితబోధ ఆచరణను అనుసరించి యుంటాడు. (2) వారితో అతడు పంచుకొనుటకు ప్రయత్నిస్తున్న, హెచ్చరికలను (వారి పరిణామాలతో) అంగీకరించుటకు వారిని దూరపరుస్తున్న ఏ ఆటంకమునైనా అమలుచేయాలని కోరాడు. ఈ విషయములో, అతడు, "మనము క్రీస్తులో ఒక్కటగుటకు ఏ జాతి లేక ముందుగా వచ్చిన మతపరమైన వ్యత్యాసాలను అనుమతించక, మనము మొదటసారి కలిసికొనినట్లు యుండుడి" అని చెప్పుచున్నాడు.

మనము ఏ ఎంపిక అంగీకరించినా, పౌలు యొక్క వర్తమానము అత్యావశ్యకముగా ఒకటే. అతడు గలతీయులను, దేవుని యొక్క పిల్లలుగా అతని స్వంతముగా వారి దత్తత మధ్య ఏ బేధము లేకుండా, అన్యజన క్రైస్తవులు అందరి వలె, ఎల్లప్పుడు అంగీకరించాడు. ఒకవేళ ఇదే సరియైనదైతే, రెండవ ఆధారము "నేను మీవంటివాడనైతిని" అని సూచిస్తుంది. మరియొక మాటలలో, "జాతి, మునుపటి జీవన విధానము, భౌతిక ప్రదర్శన లేక మరిఏదైనను వాటన్నిటికి సంబంధించి నేను ఏ వ్యత్యాసము చేయలేదు."

అపొస్తలుడు ఇంకను, **మీరు అన్యాయము చేయలేదు** అని పేర్కొన్నాడు. ఈ ప్రకటనకు సంబదించి, Bruce యొక్క చిత్రము ముఖ్యముగా ఆసక్తికరము. అతడు 2 కొరింథీ. 6:11-13తో ఒక పోలిక చేసి, కొరింథు వద్ద ప్రభావితము చేయబడని వారికి తన హృదయమును కుమ్మరించి, ఒక తండ్రి తన పిల్లలతో ఏలాగు మాట్లాడునో ఆ విధముగా వారితో మాటలాడుచున్నాడు. ఆ సందర్భములో, పౌలు కొరింథీయులకు అతడు యెవనికి అన్యాయము చేయలేదని (2 కొరింథీ. 7:2), గలతీయులకు మీరు ఎవరు నాకు అన్యాయము చేయలేదని హామీ ఇచ్చినట్లుగా హామీ ఇచ్చాడు. Bruce, "స్నేహితుల మధ్య ఇరువైపులా తప్పుచేయడం అనే అనుమానము ఉండకూడదు" అని ముగించాడు.[27]

J. B. Lightfoot ఈ పదములకు కనీసము రెండు వేర్వేరు అర్థములు అన్వయించవచ్చని గమనించాడు: (1) "[మీరు] ముందెన్నడు నాకు అవిధేయత చూపలేదు; ఇప్పుడు నాకు అవిధేయత చూపకండి." (2) "నాకు వ్యక్తిగతముగా

ఫిర్యాదులు లేవు." తరువాత అర్థమునకు వాదన ఇస్తూ, "సందర్భమునకు మంచిగా హత్తుకొనెను," Lightfoot "పౌలు ప్రస్తావించిన వాటికి . . . వాస్తవమైన వివరణలు కొన్ని తెలియబడని పరిస్థితుల క్రింద దాయబడినవి" అని సూచించాడు.[28]

మన అనువాదము యొక్క ఒక వాక్యమునకు మనకు చాలా కొద్ది దమాచారము ఇవ్వబడినప్పుడు, మనము మన హద్దులను ఒప్పుకొనాలి. ఈ పరిస్థితుల క్రింద, మన ముగింపు కేవలము ఒక అస్థిరమైనదిగా సూచించబడుతుంది. ఒక సులువైన ప్రకటన వాక్యము (ఇక్కడ అదే సందర్భము) లేక సర్వసాధారణమైన చిన్న పదములు (లేక, ఈ వచనము యొక్క మునుపటి సందర్భములో, వాటి యొక్క లోపము) గొప్ప సమస్యను సృష్టించగలదు. పౌలు యొక్క సులువైన ప్రకటనలు ఇక్కడ చర్చలలో ఎందుకు వచ్చును - అనేది అనిశ్చితమైనది. అతడు గలతీయులతో మొదటి సారి కలిసికొనినప్పుడు వెనుకకు ఆ సమయమును చూచుచున్నాడా, లేక అతడు ఈ మధ్య జరిగినదానితో వ్యవహరించుచున్నాడా (ఏది అనేది అతనికి వారికి ఇరువురికి బాగుగా తెలియును, కాని మనము కేవలం అంచనా వేయగలము)?

పౌలు యొక్క ప్రకటన గూర్చి ఇతరులు ఏమి వ్రాసెనో పరిగణిస్తు, దీనికి వెనువెంటనే ఉన్న వచనములు చాలా మంచిగా సమాధానమును కలిగియుండెనని ఇష్టపూర్వకముగా సూచించుటకు మేము భావించుచున్నాము. ఒకవేళ గలతీయకు పౌలు యొక్క మొదటి ప్రయాణము అతని యొక్క మొదటి సందర్భము అని ఊహించి మరియు దాని వెనువెంటనే అనుసరించినది ఆ చట్రము లోపల ఆ కాన్వాస్ యొక్క ఒక చిత్ర రూపణ, సందర్భము యొక్క అనుసరణను అతి సహజముగా చూపించుటకు అనుమతించి మరియు సాపేక్షముగా అస్తవ్యస్తము చేయకుండా, మన వాక్యములో అనేక కష్టములు వాటికవే సాధించబడతాయి.

ఈ పత్రికలో ఒకటి కంటె ఎక్కువసార్లు, గలతీయులు కఠినమైన బాధాకరమైన గద్దింపుగా గుర్తించే దానిని పౌలు ఉపయోగించాడు. ఆ సందర్భములో, అతడు, "ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను? సిలువవేయబడినవాడైనట్టుగా యేసు క్రీస్తు మీ కన్నులయెదుట ప్రదర్శింపబడెనుగదా?" (3:1 చూడుము). యేసు యొక్క గాయముల నుండి పారుచున్న దేవుని యొక్క ప్రేమను చూచి కూడ, ఈ క్రైస్తవులు ఎలా, ఆయన నుండి దూరమయ్యి ధర్మశాస్త్రము యొక్క కాడిని ఊహించును? వారిని రక్షించుటకు బదులుగా, ధర్మశాస్త్రము వారిని బానిసత్వము లోనికి త్రోసి, వారు క్రీస్తును తెలిసికొనక ముందు ఎలా బానిసలైయున్నారో దానినుండి కొద్దిగా వత్యాసము జీవమును ఇచ్చుటకు బదులుగా, ధర్మశాస్త్రము వారికీ మరణము తెచ్చును.

ఈ నేపథ్యం దృష్టిలో, 4:12నకు 4:13-16నకు సంబంధమును ఈ క్రింది విధముగా మార్చవచ్చు:

> సహోదరులారా, మేము గలతీయకు వచ్చినప్పుడు నేనున్నట్లు నావలె ఉండుమని వేడుకొనుచున్నాను. మేము యూడులము మరియు మీరు అన్యజనులు అయినప్పటికీ, అలాంటి వ్యత్యాసములకు సంబంధము లేకుండా, నేను మీలో ఒకడిని.

మీరు ఏవిధముగా నాకు అన్యాయము చేయలేదు, కాని దానికి విరోధముగా, మీకు తెలిసినట్లుగా, నా శరీరదౌర్బల్యాన్ని బట్టి మొదట నేను మీకు సువార్త ప్రకటించాను. నా బలహీనత మిమ్మలను చాలా విసిగించినను నన్ను తృణీకరించుటకు శోధింపబడినను, మీరు ఆ విధముగా చేయలేదు. అయితే, మీరు నన్ను ఒక దేవుని దూతవలెను, మరింతగా, క్రీస్తుయేసును వలె నన్ను అంగీకరించితిరి! మీరు ముందు అనుభవించిన ఆ ధన్యత ఇప్పుడు ఏమైనది? మీరు నాకు చేసిన ఏ మంచిదైనను చాలా గొప్పదని మీ పక్షమున సాక్ష్యము పలుకుచున్నాను. వాస్తవమునకు, ఇది సాధ్యమే, మీరు మీ కన్నులు ఊడబీకి నాకిచ్చివేయుదురు! ఇదంతయు జరిగిన తరువాత, అది నిజముగా అదియేనా, మిమ్ములను మానుండి బయటకు త్రోసివేయు వారిని గూర్చి నేను మీకు నిజమే చెప్పుచున్నాను ఎందుకనగా నేను ఇప్పుడు మీకు శత్రువునైతిని?

అనుమతించినట్లుగా, ఇది ఏకైక మార్పు, కాని మొదటి దానిలో కలిగియున్న అంశములన్నిటికి ఇది నిర్ణయించింది. ఇది పెద్ద సందర్భములో పౌలు యొక్క వాదన ప్రవాహమును వివేచించుటకు సహాయపడగలదు. పౌలు 4:13-15లో చెప్పిన సమస్తము పౌలు గలతీయులను మొదటిసారి కలిసికొనిన సమయమునకు ఒక గతమును కలిగియున్నది. 4:12లో కనిపించేది కూడ ఆ గతము యొక్క ఒక భాగము. ఒకవేళ ఇది అదే అయితే, ఈ వచనమునకు శ్రేష్ఠమైన అనువాదము “నేను మీవంటివాడనైతిని [మిమ్ములను మీరుగా అంగీకరించుటలో] గనుక మీరును నావంటివారు కావలెను [మన మొదటి కలయిక].” తక్షణ పరిస్థితి ప్రకారం, అప్పుడు, పౌలు ఏ సహజ తండ్రియైనను అతని ప్రియ పిల్లలకు ఇష్టపూర్వకముగా ప్రక్కదోవ పట్టించిలేక హానిచేయడని తెలిసికొని, తన ప్రస్తుత స్థితిలో అతనిని అంగీకరించుమని విజ్ఞప్తి చేయుచున్నాడు. బదులుగా, ఒక సహజ తండ్రి ఎల్లప్పుడు, ప్రతి క్రియలో, వారిని దీవించుటకు చూస్తాడు ( లూకా 11:11-13; 1 కొరింథీ. 4:14-16 చూడుము).

**వచనము 13.** పౌలు గలతీయులకు **మొదటిసారి శరీరదౌర్బల్యము కలిగినను నేను సువార్త మీకు ప్రకటించితినని** జ్ఞాపకము చేశాడు. “శరీరదౌర్బల్యము” అనే దానికి గ్రీకు పదము ἀσθένεια (*astheneia*), అర్థము “బలహీనత,” “అనారోగ్యము,” లేక “వ్యాధి.” పౌలు అనారోగ్యము యొక్క లక్షణము ఏమిటి? ఈ ప్రశ్న ఒక గొప్ప తీవ్రాలోచన ఒప్పందమునకు దారితీసెను, అయినా ఏ సాధారణ ఏకాభిప్రాయం పొందలేదు. ప్రధాన సూచనలు మలేరియా, మూర్ఛ, కళ్ళు యొక్క బలహీనత, లేక హింస యొక్క ప్రభావము. ఈ ప్రతి దృశ్యము క్లుప్తంగా చర్చించబడుతుంది.

మొదటిది, పౌలుకు తన మొదటి మిషనరీ ప్రయాణములో మలేరియా సోకియుండవచ్చు. William M. Ramsay యోహాను మార్కు మిషన్ విడిచిపెట్టి యెరూషలేమునకు తిరిగి వెళ్లిన తరువాత పంఫూలియా లోతట్టు ప్రాంతాలలో ఆ సమయములో అతడు తీవ్రమైన మలేరియాను కలిగియుండెనని సూచించాడు (అపొ. 13:13). దాని ఫలితముగా, అతడు ఒక అధిక ఎత్తులోనున్న, అంతియొకయ పిసిదియలో విశ్రాంతి కోరాడు (అపొ. 13:14). Ramsay తరచుగా వచ్చే మలేరియ సామర్థ్యాన్ని ఎలా దెబ్బతీయునో, ఒకరిని “వణకుచు నిస్సహాయ బలహీనులుగా”

భావించేలా చేయునని వర్ణించాడు.[29]

రెండవది, పౌలు యొక్క అనారోగ్యము మూర్ఛ కావచ్చు. తరువాత వచనము, ఏదైతే "తృణీకరించలేదు" అని అర్థము నిచ్చునో దానినుండి ఈ ఆలోచన మొలకెత్తును (4:14 పై వ్యాఖ్యలను చూడుము). Kenneth L. Boles దానిని ఈ విధముగా వర్ణించెను: "ఈ ప్రతికూలమైన ఊహ మూర్ఛ వంటి వాటిని వింతైన ప్రవర్తనకు బాధ్యతగా ఆలోచించు చెడు కళ్లను లేక చెడు ఆత్మను పారద్రోలుటకు ఒక సాధారణ విధానము."[30]

మూడవది, పౌలు బహుశా కన్నుల సమస్యతో బాధ పడియుంటాడు, అవి పురాతన లోకములో సాధారణము. అనేక ప్రకరణలు అపొస్తలుడు చూచుటకు కష్టపడుచున్నాడని సూచించాయి. దమస్కు మార్గమున అతడు ప్రభువు దర్శనము పొందుట చేత గ్రుడ్డివాడై ఆ స్థితిలో మూడు దినములు ఉన్నాడు (అపొ. 9:8, 9). అననీయ అతని దృష్టిని మరల సమకూర్చిన (అపొ. 9:17, 18), కొందరు ఆ సంఘటన నుండి అతనికి శాశ్వతమైన మచ్చ ఉండెనని ఆలోచిస్తారు. తరువాత అపొస్తలుల కార్యములో, పౌలు ప్రధాన యాజకుడిని గుర్తుపట్టలేదు (అపొ. 23:5), బహుశా అతడు అతనిని స్పష్టముగా చూడలేకపోయి ఉంటాడు. ప్రస్తుత సందర్భములో, గలతీయులు "కన్నులు ఊడబీకి ఇచ్చివేయుదురు" అని పౌలు పేర్కొన్నాడు (4:15). ఈ భాష తన వైద్య సమస్యలు అతని కన్నులకు సంబంధించినదని ఒక సూచనవ్వవచ్చు. చివరిగా, పౌలు తన లేఖలను వ్రాసేవానికి సంప్రదాయముగా నిర్దేశించి అప్పుడు తన స్వంత చేతులతో ముగింపు శుభాకాంక్షలు వ్రాశాడు (2 థెస్స. 3:17). గలతీయులకు వ్రాసిన "పెద్ద లేఖలు" బహుశా ఉద్ఘాటనకి అయివుండవచ్చు. అవి అతడు సరిగా చూడలేక పోవుటకు ఒక సామర్థ్యత లేకపోవడం వలన కూడ సాధ్యమవవచ్చు (గలతీ. 6:11).

నాలుగవది, అది హింసింపబడుట వలన పౌలుకు కలిగిన అనారోగ్యము అయివుండాలి. లుస్త్రలో అతడు రాళ్లు రువ్వబడెను (అపొ. 14:19) మరియు అతని మిషనరీ పనిలో అనేక విధములైన ఇతర శిక్షలు అనుభవించెను (2 కొరింథీ. 11:23-27). ఈ చిత్రముతో నున్న కష్టము ఏదనగా, అతడు గలతీయ పట్టణముల గుండా అంతియొకయకు తిరిగి వెళ్లక ముందు, పౌలు యొక్క మొదటి మిషనరీ ప్రయాణము చివరన ఈ రాళ్లు రువ్వడం జరిగింది. ఇంకా, 2 కొరింథీ. 11లో కనబడు ఈ కష్టాలలో అనేకములు ఒక తరువాత దినములో జరిగినట్లు, గలతీయులకు వ్రాయబడిన పత్రిక తరువాత అన్నట్లు కనబడుతుంది.

ఒక చివరి దృశ్యము పౌలు ఒక రకమైన మానసిక బలహీనత అనుభవించెను అనునది. "శారీరక" అనే దానికి అనువదించబడిన గ్రీకు పదము (σάρξ, *sarx*), లేక "శరీరము" (KJV), అనేక రకములైన అర్థములను కలిగియున్నది. అది పాపమునకు దాసులగుట (రోమా. 6:19), భయము, లేక ఆందోళన (2 కొరింథీ. 7:5) వంటి మానసిక లేక రాజ్యాంగ స్థితి. పౌలు అటువంటి ప్రయత్నాలకు దృడముగా లేనప్పటికీ (1 కొరింథీ. 2:3; ఎఫెసీ. 6:19, 20), ప్రస్తుత సందర్భము అలాంటి ఏ అనువాదమునైనా పారద్రోలునట్లు కనబడుతుంది.

అతని పరిస్థితి ఏదైనా, 4:14 స్పష్టము చేసినట్లు, గలతీయులు తృణీకరించునట్లు కనబడిన, ఒక విషయము. ఆ ప్రాంతమును సువార్తీకరించుటకు పౌలు యొక్క మొదటి

ప్రయత్నమునకు అది ఎలా కారణమయ్యింది? అతని గమ్యము గలతీయకు మించి యుండుట ఒక అవకాశము, కాని అతడు అక్కడకు చేరుకొనినప్పుడు అతడు అనారోగ్యము పాలై కోలుకొనుటకు కొంత సమయము గడపవలెనని బలవంతము చేయబడ్డాడు. పౌలు సువార్తీకరణకు చాలా ఆసక్తి కలిగియుండుట వలన, అతడు ఆ అవకాశమును, అతని బలిపీఠం అనారోగ్య మంచమైనను కూడ, క్రీస్తులో రక్షణ యొక్క శుభవార్తను ప్రకటించుటకు ఉపయోగించేవాడు.

**వచనము 14.** పౌలు గలతీయులకు ఒక **శోధనగా** నుండిన **శరీరదౌర్బల్యము** కలిగియున్నను, వారు అతనిని **తృణీకరించుట గాని నిరాకరించుటగాని చేయలేదు.** పౌలు యొక్క భౌతిక స్థితి లేక ప్రదర్శన నిజముగా ఈ సహోదరులను పరీక్షలో పెట్టాయి. అతడు ఈ అనారోగ్యము వారు నిరాకరించుటకు కారణమగునని గుర్తించాడు. "శోధన" అనే దానికి గ్రీకు పదము (πειρασμός, *peirasmos*) ఇదే పదము మత్తయి ఎలా ప్రార్థించాలి అనే దానిని యేసు యొక్క ఆదేశముపై నివేదించుటకు వాడెను: "మమ్మును శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము" (మత్తయి 6:13).[31]

"తృణీకరించు" అనే పదము (ἐξουθενέω, *exoutheneō*) "ధిక్కారముగా చూచుట," "తక్కువగా చూచుట," "నిష్ఫలముగ భావించుట," మరియు "తిరస్కరణ"గా అనేక విధములుగా అనువదించబడింది. "నిరాకరించు" (ἐκπτύω, *ekptuō*) అనే పదము కూడ ఒక బలమైన శబ్దార్థము కలిగియున్నది. అక్షరాలా దాని అర్థము "త్రోసివేయు"; అలాంటి ఒక క్రియ "ధిక్కార వ్యక్తీకరణ"గా చేయబడును లేక "విరుద్ధమైన ఆత్మలను పారద్రోలుటకు."[32] Lexicologists ఈ ఖచ్చిత అర్థము పౌలు సమయానికి ఈ కొద్దిపాటి ఏహ్యాభావం విషయము తొలగిపోయియుంటుందని నమ్మారు. అయినా కూడ, స్థానిక గ్రీకు-బోధకుడు ఆ పదము వ్రాయబడినదా కేల చెప్పబడినదా అని అసలైన అర్థమును చిత్రీకరించుటలో అతి కష్టముగా విఫలమయ్యాడు.

పౌలును తృణీకరించుటకు బదులుగా, గలతీయులు సంతోషముగా అతనిని **అంగీకరించిరి** - నిజానికి, **ఒక దేవుని దూత వలె.** ἄγγελος (*angelos*) ను ఇక్కడ ఒక "దూతగా" అనువదించవచ్చు, ఎందుకనగా అది పదము యొక్క ప్రాథమిక అర్థము. *Angelos* ఒక వ్యక్తి నుండి మరియొకనికి మానవుల యొద్దకు ఒక వర్తమానముతో పంపుటకు ఉపయోగపడేవారు. ఉదాహరణకు, యాకోబు తన విడిపోయిన సహోదరుడైన ఏశావును కలిసికొనుటకు ముందు దూతలను పంపినప్పుడు, ఈ పదము ఆదికాండము 32:3-6లో (LXX) కనబడుతుంది. లూకా 9:51-53లో, యేసు ఆయన యెరూషలేము వైపునకు ప్రయాణించుచుండగా ఒక సమరయ గ్రామమునకు వారు ఆయనను అంగీకరించుటకు సిద్ధముగా నున్నారో లేదో అని కనుగొనుటకు దూతలను పంపినప్పుడు కనబడినది. ఆ పదము బాప్తిస్మమిచ్చు యోహాను మరియు ఇతర ప్రవక్తల విషయములో వలె, ప్రభావితమైన మానవులకు వాడబడుతుంది (మత్తయి 11:7-10). *Angelos* సర్వ సాధారణముగా దేవుని పరిచారకులుగా పనిచేయుచున్న, మానవ రూపములో కనబడు ఆత్మలను సూచిస్తుంది (హెబ్రీ. 1:14; 13:2 చూడుము).

"ఒక దేవుని దూత"ను ఒక పరలోక దూతగా, హెబ్రీ 1:14 లో

సూచించబడినటువంటి ఒక మధ్యవర్తియైన ఆత్మగా, అర్థము చేసికొనుట చాలా సహజముగా యుంటుంది. అందువలన పౌలు యొక్క ఆలోచనలో ఒక పురోగతి కనుగొనబడెను: (1) గలతీయులు అతనిని కేవలం ఒక మానవునిగా చూడలేదు అలాగని, అతని బలహీనత వలన నిరాకరింపలేదు. (2) అయితే, వారు అతనిని అతడు ఒకవేళ పరలోకము నుండి పంపబడిన ఒక దేవునిదూతగా అంగీకరించితిరి. (3) దానికన్నా ఎక్కువగా, శరీరధారిగా వారి మధ్య నడుచుచున్న ఆయన ఒకవేళ **క్రీస్తుయేసు అని** ఆహ్వానించితిరి.

**వచనము 15.** గలతీయుల యొక్క మెచ్చని అంగీకారమునకు విరోధముగా, పౌలు, **మీరు చెప్పుకొనిన ధన్యత ఏమైనది?** అని అడిగాడు. ఈ కీలకమైన ప్రశ్న ప్రస్తుత బాధాకరమైన పరిస్థితి లోనికి ఒక పునఃప్రవేశ కుదుపు వలె పనిచేస్తుంది. పౌలు తన సహోదరులను చంచలమైన వారిగా, యూదామతస్థుల వలన వారి మొదటి విశ్వాసాలను మార్చుకొని అతనికి విరోధముగా మారినట్లు కనుగొన్నాడు. ఇంకా, ధర్మశాస్త్ర బానిసత్వమునకు యొక్క వారి అంగీకారము వారి ఆత్మీయ ఆనందమును వదులుకొనేలా చేసింది. "ఆశీర్వాద భావన" అనే దానికి గ్రీకు పదం (μακαρισμός, *makarismos*), లేక "ఆనందము" (NCV; CJB), అనేది "ఆశీర్వాదము" (μακάριος, *makarios*) అనే పదమునకు సంబంధించి ధన్యతలలో వాడబడినది (మత్తయి 5:1-12).

ఒక సమయము వద్ద, గలతీయులు పౌలు పట్ల గొప్ప ప్రేమను ప్రదర్శించారు, **శక్యమైతే మీ కన్నులు ఊడబీకి నాకిచ్చివేసి యుందురని మీ పక్షమున సాక్ష్యము పలుకుచున్నాను** అని వ్రాశాడు. "కన్నులు" అనేవి ఇక్కడ అత్యంత ప్రశస్తమైన వాటికి ఒక దృష్టాంతముగా ఇక్కడ వాడబడ్డాయి. ఈ తర్జుమా బైబిలు సంబంధమైన వ్యక్తీకరణలు "తన కనుపాప" (ద్వితీ. 32:10) మరియు "ఆయన కనుపాప" (కీర్తనలు 17:8; సామెతలు 7:2; జెకర్యా 2:8) చేత ప్రోత్సహించబడినది. పౌలు గలతీయ సహోదరులు తనపట్ల వారి ప్రేమను బట్టి ఏదైనా ఇష్టపూర్వకముగా త్యాగము చేశారు అని వర్ణించాడు.

పౌలు అలంకారముగా మాటలాడుచుండగా, క్రీ.శ. రెండవ శతాబ్దపు గ్రీకు రచయిత Lucian ఒక నిజమైన స్నేహితుని కొరకు ఒకని కన్ను అర్పించడము గూర్చి ఒక నిజ సంఘటనను ఆపాదించాడు. ఈ కథ ఇద్దరు Scythians. వారిలో ఒకరు Dandamis, అతడు చెరలోనున్న తన స్నేహితుడు Amizocesను విడిపించుటకు తన కన్ను ఇచ్చాడు. విడిపింపబడిన తరువాత, Amizoces గ్రుడ్డివాడైన Dandamis చూచుట భరించలేక, తన స్వంత కన్నులను ఊడబీకుకొన్నాడు.[33]

**వచనము 16.** గలతీయులతో ఆయనకున్న సహవాసాన్ని ఉద్ఘాటించిన తరువాత, **నేను మీతో నిజమాడినందున మీకు శత్రువునైతినా** అని పౌలు వారిని ప్రశ్నిస్తున్నాడు. క్రొత్తనిబంధనలో "నిజము" (ἀλήθεια, *alētheia*) అనే పదము తరచు పునరావృతమౌతున్నప్పటికీ, "నిజమాడినందున" అనే మాటలో పౌలు ప్రయోగించిన ప్రత్యామ్నాయ పదము కేవలము ఇక్కడ మరియు ఎఫెసీయులకు 4:15లో మాత్రమే కనబడుతుంది. దీనిని "యథార్థముగా ఉండుట" అనే అర్థము (ἀληθεύω, *alētheuō*)

కూడా వస్తుంది. గలతీయులకు స్పష్టముగా సత్యమును వక్కాణిస్తు ఉన్నాను అనే విషయాన్ని వారికి చెప్పాడు; ఆయన చెప్తున్న విషయములో దాగియున్న అర్థాలను వెదకాల్సిన అవసరం లేదు. “రహస్యముగా జొరబడినవారిని” గూర్చి పౌలు దాపురికాలు లేకుండా మాట్లాడవలసిన అవసరం ఉంది (యూదా 4 చూడండి). అసలు సువార్తయే కాని మరొక సువార్తను ఈ యూదావాదులు బోధిస్తున్నారు (చూడండి గలతీ. 1:6, 7; 5:11, 12; 6:12, 13). తమకు తాముగా గలతీయ సంఘములోనికి జొరబడి పౌలు యొక్క పనిని నీరుగార్చే ప్రయత్నం చేసిన అబద్ధ బోధకులను పౌలు ఖండితముగా వ్యతిరేకించాడు.

**వచనము 17.** యూదావాదులను గూర్చి పౌలు మాట్లాడడం కొనసాగిస్తూ, సమస్య యొక్క మూల కారణాన్ని ప్రస్తావించాడు: **వారు మేలుకోరి మిమ్మును ఆసక్తితో వెంటాడువారు కారు; మీరే తమ్మును వెంటాడవలెనని మిమ్మును బయటకు త్రోసి వేయగోరుచున్నారు.** ఈ వచనములోని మొదటి భాగమును ఈ విధంగా అనువదించవచ్చు: “వారు మీ పట్ల ఆసక్తితో ఉన్నారు, కానీ ఒక మంచి విధానములో కాదు.” NKJV అనువాదము ఈ విధంగా చెప్తుంది: “వారు ఎంతో ఆసక్తితో మిమ్మును వెంటాడుతారు, కాని ఏ మంచి లేదు.” యూదావాదులు ఒక విధమైన మనస్తత్వ సంబంధిత అంశమును ప్రయోగించి తమ బాధలకు అనుచరులను ఆకర్షించాలని చూస్తున్నారు అని ఇక్కడి నేపథ్యమును బట్టి అర్థం చేసుకొనవచ్చు.

ఈ వచనము రెండవ భాగములో, “మిమ్మును బయటకు త్రోసివేయగోరుచున్నారు” (ἐκκλείω, *ekkleiō*) అనే మాట మొదటిగా గ్రీకు వాక్యములో వస్తుంది. ఈ మాటలోని పద అమరిక ఈ మాటలను ఉద్ఘాటనగలవిగా చేస్తున్నాయి మరియు విశిష్టిత అనే ఆలోచనకు మరింత బలాన్ని చేకూర్చుతుంది. కానీ, గలతీయులను ఎవరి విషయములో త్రోసివేయగోరుచున్నారో మాత్రము పౌలు ప్రత్యేకముగా చెప్పలేదు. బహుశా వారు తమ సమూహములో వారిని భాగముగా చేసుకోవాలని ఆశించే ధర్మశాస్త్రమును ఆచరించేవారి నుండి త్రోసివేయబడతారా? లేదా పౌలు నుండి మరియు ఆయన యొక్క ప్రకటన బోధల ప్రభావము నుండి త్రోసివేయబడతారా?[34] ఈ ఆఖరు ఆలోచనను NIV అనువాదము బలపరుస్తుంది, దానికి ఒక కర్మను కూడా జతజేస్తుంది: “వారు ఆశించేది ఏమంటే మిమ్మును *మానుండి* దూరపరచాలని, తద్వారా వారి పట్ల మీరు ఆసక్తి చూపుతారు అని” (ఉద్ఘాటన జోడించబడినది).

సంఘమునుండి కాని లేదా తమ సహవాసములోనుండి కాని ఈ గలతీయ క్రైస్తవులను ఈ యూదావాదులు దూరము చేయాలని భావించలేదు - కనీసం శాశ్వతముగానైనా కూడా. కానీ, ధర్మశాస్త్ర సంబంధమైన కాడిని గలతీయులు అంగీకరించులాగున వారు తమ క్రియలద్వారా వారిని పురికొల్పుటకు ప్రణాళిక చేసారు. తమను తామే “వాస్తవికమైన” క్రైస్తవులుగా చెప్పుకొనుచు, వారే నిజమైనవారు, సున్నతి చేయబడిన యూదులు - అంటే అబ్రాహామునకు నిజమైన వారసులు అనే విషయాన్ని ఉద్ఘాటించారు. ఈ విధముగా తరతరములుగా యూదులు మార్పిడి చెందారు. శాస్త్రులతోను పరిసయ్యులతోను యేసు మాట్లాడుతూ, “మీరు మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టివచ్చెదరు; అతడు కలిసినప్పుడు

అతని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు" అని అన్నాడు (మత్తయి 23:15). గలతీయులకు 1:8, 9లో పౌలు యొక్క మాటలు కఠినముగా అనిపించినట్లయితే, మత్తయి 23లో ఇదేరకమైన నేపథ్యంలో ప్రభువు పలికిన మాటలకంటే అంతటి కఠినమైనవైతే మాత్రము కాదు.

**వచనము 18.** యూదావాదుల మరియు వారితో కూడా కలిసిపోయిన వారి యొక్క తప్పుదోవపట్టిన ఆసక్తిని వ్యతిరేకిస్తూనే, అన్నిరకములైన ఆశక్తులు చెడ్డవి కావు అని స్పష్టము చేసాడు: **నేను మీయొద్ద ఉన్నప్పుడు మాత్రమే గాక యెల్లప్పుడును మంచి విషయములో ఆసక్తిగానుండుట యుక్తమే.** "ఆసక్తిగా ఉండుట" అనే మాట ζηλόω (*zēloō*) అను పదమునుండి అనువదించబడింది,[35] అయితే ఈ మాట గ్రీకుపదములో మధ్యంతర ప్రయోగముగా (అంటే, ఒకరిపట్ల గౌరవము కలిగి ఉండుట లేదా ఒకరి బదులు క్రియచేయుట) లేదా నిష్క్రియ ప్రయోగముగా (అంటే, వేరొకరి ద్వారా మరొకరు ప్రభావితము చేయబడినట్లుగా) ప్రయోగించబడింది, అయినప్పటికీ, నిష్క్రియాత్మకముగా ఈ పదము "ఆసక్తి వైపుకు కదిలించబడడం" అని సూచించవచ్చు, తద్వారా క్రియాత్మక అర్థమును కూడా సూచించవచ్చు: "వెల్లడిపరచబడే ఆసక్తి" లేదా "ఆసక్తికలిగి ఉండడం" అనే అర్థాలు రావచ్చు. చాలా ఆంగ్ల అనువాదములు ఈ మాటను నిష్క్రియాత్మకముగా అనువదించియుండగా, కొన్ని మాత్రమే దానిని క్రియాత్మకముగా అనువదించాయి. ఉదాహరణకు, NKJV అనువాదములో "ఆసక్తి కలిగి ఉండడం మంచిది" అని ఉంది మరియు NIVలో అయితే "ఆసక్తిగా ఉండడం పర్వాలేదు" అని ఉంది. ఈ భిన్నమైన అనువాదాలు నేపథ్యానికి సరిపడినవిగానే ఉన్నాయి. కాబట్టి, ఈ వచనమును మనము ఈ విధముగా చెప్పవచ్చు: "మంచి కొరకు ఆసక్తిని కలిగి ఉండడం అనేది ఎప్పుడు మంచిదే, కేవలము నేను మీతో ఉన్నప్పుడు మాత్రమే కాదు."

"నేను మీయొద్ద ఉన్నప్పుడు మాత్రమే గాక" అనే మాటలతో పోల్చితే "యెల్లప్పుడును" అనే మాటపై ఉద్ఘాటన ఎక్కువగా ఉంది. 17 మరియు 18 వచనములలో మరొక వ్యత్యాసము చూపబడింది, మంచిది అయినదానికీ మరియు మంచిది కానిదానికి మధ్య వ్యత్యాసము. ఇది NIV అనువాదములో ప్రతిబింబిస్తుంది: "ఆ ప్రజలు మిమ్మును గెలచుటకు ఆసక్తిగా ఉన్నారు, కాని *మంచి కొరకు కాదు* . . . ఆసక్తిగా ఉండడం మంచిదే, అయితే దాని ఉద్దేశము *మంచిదై* ఉండాలి . . ." (ఉద్ఘాటన జోడించబడినది). గలతీయులు గొప్పగా పౌలును మరియు తన మొదటి సువార్త ప్రయాణములో ఆయన ప్రకటించిన సువార్తను గొప్పగా స్వీకరించారు (అపొ. 13; 14). కానీ, తను వెడలిపోయిన తరువాత, వారి యొక్క విధేయత యూదావాదుల తట్టు మరియు వారు బోధిస్తున్న తప్పుడు సందేశము తట్టు తిరిగింది, వారి బోధలో ధర్మశాస్త్రమునకు దాస్యమును గూర్చి బోధించారు. దీనికి బదులు, సత్యమైన సువార్త కొరకు నిత్యమూ, అంటే వారితో ఆయన లేనప్పుడు కూడా, ఆసక్తి కలిగి ఉండమని వారిని కోరాడు (ఫిలిప్పీ. 1:27 చూడండి).

**వచనము 19.** ఈ పత్రికలోని తరువాత వచ్చే రెండు వచనములు ఈ గలతీయులకు పత్రిక మొత్తములో ఎక్కడా లేనట్లుగా రచయిత యొక్క హృదయమును వ్యక్తపరుస్తున్నాయి. మునుపు గమనించినట్లుగా, ఈ పత్రికను ఉచ్చమైన

భావోద్వేగముల మధ్య వ్రాసాడు. వాస్తవముగా, ఒక విధమైన దిగ్భ్రాంతి మరియు యెటుతోచనితనము అనబడే ఈ రెండు స్థితుల నడుమ (ఈ రెండవ పదము 4:20లో పౌలే స్వయంగా వాడాడు) ఈ పత్రిక వ్రాయబడినట్లుగా మనము చెప్పవచ్చు. ఈ పత్రికను పౌలు పత్రికలలో మొట్టమొదటి పత్రికగాను మరియు దీని కాలమును మొదటి సువార్త ప్రయాణము మరియు యెరూషలేములోని సభకు మధ్యలో ఉంచినట్లయితే (అంటే అపొ. 14:26 మరియు 15:6కు నడుమ), ఇక్కడి పరిస్థితిని గూర్చి అనేకమైన పరిశీలనలను మనము చేయవచ్చు.

విపరీతమైన త్యాగాలు, ఆపదలు, మరియు ఇబ్బందులు పౌలు అనుభవించినప్పటికీ - ఒకసారి రాళ్లతో కొట్టబడి చావడానికి కూడా విడిచిపెట్టబడ్డాడు (అపొ. 14:19) - ఈయన మరియు బర్నబాలు అమితానందముగా చెప్పబడగలిగే ఒక స్థాయిలో యెరూషలేమునకు వచ్చారు. "అన్యజనులు విశ్వసించుటకు ఆయన ద్వారము తెరిచిన" క్రమములో వారి మొదటి ప్రయత్నములో వారు విజయాన్ని పొందారు (అపొ. 14:27). అప్పుడు యూదావాదులు వచ్చారు (అపొ. 15:1). పౌలు యొక్క మొదటి సువార్త ప్రయాణములో ఆయనకు ఎక్కువ శాతము శ్రమలను కలిగించిన విశ్వసించని యూదులు కారు వీరు. కానీ, వీరు యూదా క్రైస్తవులు, సౌవార్తీకరణ అనే విధానము కేవలము దేవుని పాతనిబంధన ప్రజలకు మాత్రమే పరిమితమయ్యిన కాలములో సౌవార్తీకరణ యొక్క ఆరంభ సంవత్సరములలో మార్పు పొందిన వారు వీరు. కొర్నేలీ మార్పును గూర్చి ప్రతివాదమును పేతురు వినిపించిన తరువాత, ఆయనను వ్యతిరేకించిన వారు కూడా సత్యమును ఎరిగి, "అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసి యున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమపరిచిరి" (అపొ. 11:18).

ఇట్లుండగా, అనేకమంది యూదా శిష్యులకు కూడా పౌలునకు (మరియు పేతురుకు) బయలుపరచబడిన సత్యము ఇంకా అస్పష్టముగానే ఉంది. క్రీస్తులో యూదులకును మరియు అన్యజనులకును వారు వ్యత్యాసాన్ని చూపుతూనే వచ్చారు మరియు మోషే ద్వారా ఇవ్వబడిన సున్నతి మరియు ఇతర శాసనములు ప్రస్తుత కాలములో సరిపడినవి కావు అనే ఆలోచనను వారు నిరాకరించారు. అన్యజనులకు ప్రత్యేకమైన రాయబారిగా నియమింపబడిన పౌలుకు మాత్రము, ఈ సత్యములు సంపూర్ణముగా స్పష్టమైనవే. తన పనిని యూదావాదులు ఏ విధముగా నీరుగార్చుతున్నారో చూచి కోపముతో నిండిపోయాడు.

గలతీయలోని తన బిడ్డలను "అవివేకులైన గలతీయులారా" (గలతీ. 3:1) అని నేరుగా ప్రస్తావించినప్పుడు తనలోని దిగ్భ్రాంతిని ఈ నేపథ్యము వివరిస్తుంది. ఈ పత్రికలో నేరుగా సంబోధించిన పర్యాయము ఇదే. "సహోదరులు" (ἀδελφοί, *adelphoi*) అనే మాట ఈ పత్రికలో సంబోధనగా తొమ్మిది పర్యాయములు ప్రయోగించబడింది.[36] 4:19లో పౌలు గలతీయులను **నా పిల్లలారా** (τέκνα μου, *tekna mou*) అని సంబోధించాడు. ఇతర ప్రాచీన ప్రతులలో వేరొక విధముగా ఉంది τεκνία μου (*teknia mou*),[37] దీనిని "నా చిన్న పిల్లలారా" (NKJV; NRSV; ESV) లేదా "నా ప్రియ పిల్లలారా"గా (NIV; NLT; GNT) అనువదించవచ్చు. ఈ పత్రికలో మొత్తముగా ప్రియముగా పలికిన

పదము ఇదే.

తన ఆత్మీయమైన పిల్లలను పౌలు చాలా అమితముగా ప్రేమించి ఉంటాడు. వారి సహవాసమును వివరించే క్రమములో 19వ వచనములో ఆయన ప్రయోగించిన భాష చాలా స్పృశించేదిగా ఉంది: . . . **క్రీస్తు స్వరూపము మీయందేర్పడు వరకు మీ విషయమై మరల నాకు ప్రసవ వేదన** [πάλιν ὠδίνω, *palin ōdinō*] **కలుగుచున్నది.** జన్మనివ్వడానికి సిద్ధముగా ఉన్న ఒక తల్లిని వివరించిన విధానము లేఖనములన్నిటిలోకెల్లా అత్యంత భావోద్వేగభరితమైన వివరణ. కొరింథీలోని తన "ప్రియమైన పిల్లలు" తనను పోలి నడచుకొనవలెనని పౌలు బ్రతిమాలుకొనిన క్రమమునకు ఈ భాష పోలినదిగా ఉంది. ఆయన వ్రాస్తూ,

> మిమ్మును సిగ్గుపరచవలెనని కాదుగాని నా ప్రియమైన పిల్లలని మీకు బుద్ధిచెప్పుటకు ఈ మాటలు వ్రాయుచున్నాను. క్రీస్తునందు మీకు ఉపదేశకులు పదివేల మంది యున్నాను తండ్రులు అనేకులు లేరు. క్రీస్తుయేసునందు సువార్త ద్వారా నేను మిమ్మును కంటిని గనుక మీరు నన్ను పోలి నడుచుకొనువారై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను (1 కొరింథీ. 4:14-16).

అపొస్తలుడు వారిని "కన్నాడు" అని KJV అనువాదము చెప్తుంది. ఫిలేమోనుకు ఆయన వ్రాసిన పత్రికలో, ఒక వ్యక్తిని విశ్వాసములోనికి నడిపించుటలో తన పాత్రను సాదృశ్యముగా విశ్వాసములో "కనడం" అని సంబోధించాడు. ఆయన వ్రాస్తూ, "నా బంధకములలో నేను కనిన నా కుమారుడగు ఒనేసిము కోసరము నిన్ను వేడుకొనుచున్నాను (ఫిలేమోను 10). ఇదే విధముగా, ఈ రెండు వాక్యములలో వచ్చే క్రియావాచకములు γεννάω (*gennaō*) తరచూ దేవునికిని మరియు పరిశుద్ధాత్మకును సాదృశ్యకముగా ప్రయోగించబడినవి (యోహాను 1:13; 3:6, 8; హెబ్రీ. 1:5;5:5; 1 యోహాను 4:7; 5:1). కొందరు అనుకొంటున్నట్లుగా కాకుండా, *gennaō* అనే క్రియవాచకము స్త్రీ యొక్క ప్రసవ క్రమమునకు కూడా ప్రయోగించవచ్చు, కానీ సాధారణముగా దీనిని అక్షరార్థ సందర్భములోనే ప్రయోగిస్తారు. ఉదాహరణకు, ఈ పదము ఎలిజబేతు (లూకా 1:13), మరియ (మత్తయి 1:16), మరియు సాధారణ సందర్భములో స్త్రీలకు (లూకా 23:29) ఉపయోగించబడింది. స్త్రీ యొక్క "ప్రసవము" సందర్భములో మరింత తరచుగా ప్రయోగించబడే పదము τίκτω (*tiktō*) అయినప్పటికీ, ఈ రెండు గ్రీకు పదములు కూడా స్త్రీల విషయములో ప్రయోగించబడ్డాయి. బాప్తిస్మమిచ్చు యోహాను జననము విషయములో, ఒకే వచనములో ఈ రెండు పదములు ప్రయోగించబడినవి (లూకా 1:57). కానీ, ఒక బిడ్డ జన్మ విషయములో తండ్రి యొక్క పాత్ర ఎప్పుడు కూడా *gennaō* అనే పదముతోనే వ్యక్తపరచబడింది.

4:19లో పౌలు యొక్క పరిభాషలో గమనించదగిన మరొక ఆలోచన ఏమంటే ఒక పురుష రచయితగా ఆయన "ప్రసవవేదనలో ఉండడం" అనే ఒక స్త్రీలింగ సాదృశ్యాన్ని ప్రయోగించాడు. ఈ వచనము మొదటి భాగములో "ప్రియమైన పిల్లలారా" అని ప్రేమతో తను పిలిచిన మాటకు ఈ మాట మరింత మృదుత్వాన్ని సమకూర్చుతుంది. వేరొక

చోట్లలో కూడా పౌలు ఈ స్త్రీలింగ సంబంధిత సాదృశ్యములను ప్రయోగించాడు: “అయితే స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించునట్లుగా, మేము మీ మధ్యను సాధువులమై యుంటిమి. మీరు మాకు బహుప్రియులైయుంటిరి గనుక మీయందు విశేషాపేక్ష గలవారమై . . . యుంటిమి (1 థెస్స. 2:7, 8). గలతీయులకులో ఉన్న వాక్యభాగము మరింత స్పష్టముగా ఉంది, మరియు ప్రతికూల పరిభాషలో లిఖించబడిన పత్రికలో ఈ మాట ఉండడం వలన ఇది మరింత విదితముగా కనబడునట్లు చేసింది. కొన్ని వచనముల తరువాత, పౌలు యెషయా 54:1లో నుండి ఒక వాక్యమును, అనగా జనన క్రమమును తెలిపే రెండు పదాలను *tiktō* (“జన్మనివ్వడం”) మరియు *ōdinō* (“ప్రసవవేదనలో ఉండడం” లేదా “ప్రసవ నొప్పులు పడడం”) ప్రయోగించిన వచనమును, ఉల్లేఖనముగా చెప్తున్నాడు. ఈ పదముల అక్షరార్థ ప్రయోగములో, ఈ రెండు కూడా కేవలము స్త్రీల సందర్భములోనే ప్రయోగిస్తారు, మరియు ఈ రెండవ పదము మిక్కిలి ఎక్కువైన బాధను వ్యక్తపరుస్తుంది.

దీని అంతటినుండి, చాల మంది చూపుతున్నట్లుగా పౌలు భావాలు లేని ఒక మేధావి అయితే కాదు అని స్పష్టమౌతుంది. ఎన్నడూ వివాహితునిగా ఉండనటువంటి ఈ అపొస్తలుడు, స్త్రీలను అసలు అభినందించనే లేదు అని కొందరు అన్నారు కూడా. వివాహము మరియు పరిత్యాగపత్రములను గూర్చి పౌలు ప్రస్తావించిన విషయములను ఆధారము చేసికొని వారు ఈ విధంగా వ్యాఖ్యానించి ఉంటారు. భార్యలు తమ భర్తలకు లోబడి ఉండాలని ఆయన చేసిన బోధలకు ఇతరులు బాధపడ్డారు (చూడండి 1 కొరింథీ. 14:34, 35; ఎఫెసీ. 5:22-24; 1 తిమోతి 2:11-15; తీతుకు 2:3-5; 1 పేతురు 3:1-6).

పౌలు తన ప్రాణములో అనుభవించిన విపరీతమైన కష్టములను గూర్చి ఆలోచించకుండా గలతీయులకు 4:19, 20 వచనములను చదివిన ఎవరైనా కూడా పౌలులో ఉన్న సమస్యలను కాక తన సొంత హృదయములో ఉన్న సమస్యలను ముందు చూచుకోవాలి. క్రొత్తనిబంధన అంతటిలో కూడా అత్యంత భావోద్వేగామైన వాక్యభాగము ఇది. తన సౌవార్తీకరణ కార్యములోని ముఖ్య ఉద్దేశమును, అనగా మారుమనస్సు పొందుటకు ఆయన సహకరించిన వారిలో “క్రీస్తు స్వరూపము [ఏర్పడుటకు],” అను ఉద్దేశమును పౌలు పూర్తిగా గుర్తించిన క్రమములో నుండి ఆయన యొక్క ఉద్వేగాలు ఉబుకుతున్నాయి.

తన కుమారుని ఈ భూమిపై బయలుపరచుట ద్వారా తనను ప్రత్యక్షపరచుకొనుటలో దేవుని యొక్క నిత్య ప్రణాళిక ఏమనగా “మీయందున్న క్రీస్తు మహిమ నిరీక్షణ”ను ఉత్పన్నం చేయాలని (కొలస్సీ. 1:27). పౌలు ఈ విషయమును వేరొకచోట క్రైస్తవులకు చెప్పాడు, కానీ గలతీయులు కూడా ఇదేవిధమైన నిరీక్షణకు పరిచయము చేయబడ్డారు. వారు సువార్తను నమ్మి బాప్తిస్మము పొందారు. వారికి “మహిమ నిరీక్షణ”ను గూర్చి తెలుసు, ఎందుకంటే తన ప్రకటన నుండి పౌలు ఎప్పుడు కూడా ఈ ముఖ్యమైన బోధను మరచిపోలేదు.[38] అయినప్పటికీ, యేసులో తమకున్న నిరీక్షణ నుండి గలతీయులు తమపై ధర్మశాస్త్రమును విధిగా చేస్తున్న వారిద్వారా ప్రక్కకు తొలగిపోయారు.

నూతనముగా మారిన వీరి జీవితములలో క్రీస్తు యొక్క రూపము కొదువుగానే ఉంది. ఆత్మీయమైన అభివృద్ధి అంటే వ్యక్తిగత పవిత్రత మరియు పరిశుద్ధత; ఇతరుల పట్ల క్రియాశీలక, ప్రేమపూర్వక అభిమానము చూపడం ద్వారా వారికొరకు జీవించడం; నశించుచున్న వారిని రక్షించు నిమిత్తము దేవుని ఉద్దేశమునకు మరియు చిత్తమునకు సమర్పణను కనబరచడం; క్రీస్తు నిమిత్తము శ్రమలను సహితము సహించడానికి సిద్ధముగా ఉండడం అనేవి కలిగి ఉండడం. ఒకరి ఆదరాభిమానాలను "పైనున్న వాటి" వైపునకు త్రిప్పడం (కొలస్సీ. 3:1, 2) మరియు పరిశుద్ధమైన జీవితమును జీవించు క్రమములో ఒకరిని అభ్యంతరపరచు వాటికి దూరముగా జీవించడం. ఒకమాటలో చెప్పాలంటే, తమలో క్రీస్తు రూపము కలిగిన క్రైస్తవులు "నశించిన దానిని వెదికి రక్షించుటకు" వచ్చిన యేసు జీవితమును పురికొల్పిన మరియు నడిపించిన ఆ శక్తిని అంతటిని పొందుకొని ఉండడం (లూకా 19:10).

తన పరిచర్యను కొనసాగించుటకు పౌలులో ఉన్న లోతైన మరియు దహించివేయు తృష్ణ, ఇతరులను రక్షించు నిమిత్తము తన ప్రాణమును ఇష్టపూర్వకముగా అప్పగించిన యేసు యొక్క ఆత్మ మరియు మహిమకు ప్రతిబింబములుగా ఉన్నాయి. కొరింథీయులతో మాట్లాడుతూ పౌలు పాతనిబంధనకు పరిచారకుడుగా ఉన్న మోషేవలే కాకుండా, ఆయన మరియు ఇతర అపొస్తలులు అందరు కూడా "క్రొత్తనిబంధన"కు పరిచారకులుగా ఉన్నారని చెప్పాడు. "మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు . . ." అని మాట్లాడాడు (2 కొరింథీ. 3:18; NIV1984).[39] మోషేతో మహిమ తగ్గిపోయి ఆ ముసుగులో వాడిపోయింది. అయినప్పటికీ, క్రీస్తు సందేశమును అపొస్తలుడు మరింతగా ప్రకటించిన కొలదీ, మరింతగా వారు "రూపాంతరం పొందారు" (μεταμορφόω, *metamorphoō*) లేదా ఆయన పోలికలోనికి "మార్చబడ్డారు." ఈ సందేశమును ప్రకటించుటలో వారియొక్క గమనము ఏమిటి? "మీయందున్న క్రీస్తు మహిమ నిరీక్షణ!"

పౌలుకు ప్రియమైన గలతీయ పిల్లలలో, ఈ రూపము యొక్క పురోగతి అడ్డుకొనబడింది. కాబట్టి, వారిలో క్రీస్తు మరలా రూపింపబడు వరకు మరొక పర్యాయము బలవంతముగా ప్రసవ వేదన పొందవలసి వచ్చింది. ప్రకటించే పర్యటనలు చేసి క్రీస్తులోనికి అనేక మందికి బాప్తిస్మమివ్వడం, అంటే క్రొత్తజన్మలోనికి నడపడం ఒక ఎత్తు. అలాగే క్రీస్తు ఆజ్ఞాపించినవాటన్నిటిని "గైకొనవలెనని వారికి బోధించడం" పూర్తిగా మరొక ఎత్తు (మత్తయి 28:20). ఈ శిక్షణా క్రమము ద్వారా, మారిన వారు జీవించుచున్న క్రీస్తును స్వీకరించినవారిగా "మహిమ నిరీక్షణ"ను గట్టిగా పొందుకొని దానిచే నడిపించబడినవారు అయ్యారు.

**వచనము 20. మిమ్మునుగూర్చి యెటుతోచక యున్నాను; నేనిప్పుడే మీమధ్యకు వచ్చి మరియొక విధముగా మీతో మాటలాడ గోరుచున్నాను** అని చెప్తూ పౌలు తన వ్యక్తిగత విన్నపాన్ని ముగిస్తున్నాడు. Will Rogers అనబడే సుప్రసిద్ధ ఓక్లహోమా హాస్యకారుడు తను నేర్చుకున్న ప్రతిఒక్కటీ కూడా దినపత్రికలలో చదివినదే అని చెప్పాడు. నేడు కూడా అనేకమంది, వారు మాట్లాడుతున్న దానిని గూర్చి వారికి ఎలా

తెలుసు అని వారిని అడిగితే, పుస్తకములోనో లేదా ఆన్లైన్లోనో చదివాము అని చెప్తారు. ప్రాచీన మనుష్యుల విషయములో పరిస్థితి వేరేగా ఉండేది: వ్రాతపూర్వకమైన ప్రతులకు "జీవించుచున్న స్వరమునకు"న్నంత బలము ఉండదు అని వారు నమ్మేవారు. కాగా, ఇక్కడ పౌలు చెప్తున్న మాటలకు ఈ విషయం వర్తించదు. బదులుగా, పౌలు మొదటిసారి గలతీయులను కలిసినప్పుడు, ప్రేమపూర్వకమైన సహవాసము ఏర్పడినది అని మునుపే స్పష్టమైంది (4:15). వారితో మరొక అతను మరలా ఉండగలిగినట్లయితే, పరిస్థితి వేరేగా ఉంటుంది అని అతను నమ్మాడు. ప్రేమపూర్వకముగా వారిని ఆదరించే తన సొంత "జీవ స్వరము"ను మరలా వారు వింటే, తన పట్ల వారిలో మునుపు ఉన్న ఆ ప్రేమ యొక్క పరిమళాన్ని మరలా వికసింపజేయగలడు అని భావించాడు. అతను వారికి వ్రాసిన ప్రతి ఆదరణ మాట, ప్రతి హెచ్చరిక, ప్రతి గద్దింపు అన్నీ కూడా తన ఆత్మీయమైన పిల్లల కోసరము ఒక తండ్రి ప్రేమతో వ్రాసిన మాటలుగానే భావించాలని వారిమధ్యలో తన ప్రసన్నత వారికి సహాయము చేస్తుంది (చూడండి 2 యోహాను 12; 3 యోహాను 4, 13, 14).

## హాగరు మరియు శారాలను గూర్చిన అలంకార రూపకము (4:21-31)

**21ధర్మశాస్త్రమునకు లోబడియుండ గోరువారలారా, మీరు ధర్మశాస్త్రము
వినుటలేదా? నాతో చెప్పుడి. 22దాసివలన ఒకడును స్వతంత్రురాలివలన ఒకడును
ఇద్దరు కుమారులు అబ్రాహామునకు కలిగిరని వ్రాయబడియున్నది గదా? 23అయినను
దాసివలన పుట్టినవాడు శరీరప్రకారము పుట్టెను, స్వతంత్రురాలివలన పుట్టినవాడు
వాగ్దానమునుబట్టి పుట్టెను. 24ఈ సంగతులు అలంకార రూపకముగా
చెప్పబడియున్నవి. ఈ స్త్రీలు రెండు నిబంధనలై యున్నారు; వాటిలో ఒకటి సీనాయి
కొండ సంబంధమైనదై దాస్యములో ఉండుటకు పిల్లలు కనును; ఇది హాగరు. 25ఈ హాగరు
అనునది అరేబియాదేశములో ఉన్న సీనాయి కొండయే. ప్రస్తుతమందున్న
యెరూషలేము దాని పిల్లలతోకూడ దాస్యమందున్నది గనుక ఆ నిబంధన దానికి
దీటయియున్నది. 26అయితే పైనున్న యెరూషలేము స్వతంత్రముగా ఉన్నది; అది
మనకు తల్లి. 27ఇందుకు - కనని గొడ్రాలా సంతోషించుము, ప్రసవవేదనపడని దానా,
బిగ్గరగా కేకలువేయుము; ఏలయనగా పెనిమిటిగలదాని పిల్లలకంటె పెనిమిటి లేనిదాని
పిల్లలు ఎక్కువమంది ఉన్నారు అని వ్రాయబడియున్నది. 28సహోదరులారా, మనమును
ఇస్సాకువలె వాగ్దానమునుబట్టి పుట్టిన కుమారులమైయున్నాము. 29అప్పుడు
శరీరమునుబట్టి పుట్టినవాడు ఆత్మనుబట్టి పుట్టినవానిని ఏలాగు హింసపెట్టెనో
యిప్పుడును ఆలాగే జరుగుచున్నది. 30ఇందును గూర్చి లేఖనమేమి చెప్పుచున్నది? -
దాసిని దాని కుమారుని వెళ్లగొట్టుము, దాసి కుమారుడు స్వతంత్రురాలి
కుమారునితోపాటు వారసుడై యుండడు. 31కాగా సహోదరులారా, మనము
స్వతంత్రురాలి కుమారులమే గాని దాసి కుమారులము కాము.**

**వచనము 21. ధర్మశాస్త్రమునకు లోబడియుండ గోరువారలారా, మీరు ధర్మశాస్త్రము**

**వినుటలేదా? నాతో చెప్పుడి** అని చెప్తూ పౌలు ప్రారంభించాడు. యూదావాదులచే గలతీయులు తప్పుదోవ పట్టించబడి మోషే ధర్మశాస్త్రము మీదనే తమ విశ్వాసమును ఆధారము చేసికొనుచున్నారు గనుక, తన ప్రధాన సాక్షి తట్టు తిరిగి తమ మార్గములలో ఉన్న తప్పిదములను వారికి చూపించాడు పౌలు. ఈ సాక్షి "ధర్మశాస్త్రమే." తన మాటలను పౌలు యూదావాదులకు చెప్పలేదు, కాని గలతీయులకు. ప్రత్యేకముగా, యూదావాదుల ప్రభావమునకు పడిపోయిన ఈ సంఘములలోని అన్యజన సభ్యులను తన మనసులో ఉంచుకొని మాట్లాడుతున్నాడు. తమలో దాగియున్న ప్రవర్తనాదోషము వలన వీరు పడిపోయారు అని అనుకోవడం సరికాదు. బహుశ వారు చాలా సులువుగా త్రిప్పబడ్డారు; కొందరు వీరిని చపలచిత్తులుగా కూడా చిత్రీకరించారు. కాగా, తమపై బాగా ఇటీవల కాలంలో ప్రభావము చూపిన వారైన యూదావాదుల మనస్సుకరిగించే ప్రభావాన్ని తక్కువ అంచనా వేయకూడదు. ధర్మశాస్త్రము అనబడే అసలైన దేవుని వాక్యమును బోధిస్తున్నామని వారు చెప్పుకున్నారు. దేవుని మెప్పించడానికిగాను ఈ విధమైన సరియగు విధానమే సరియైనది అని వీరు ఒప్పింపబడ్డారు గనుకనే గలతీయులు "ధర్మశాస్త్రము క్రింద" ఉండుటకు ఇష్టపడ్డారు.

నిస్సందేహముగా, పౌలు తన బోధలో కొంత భాగమునైనా ధర్మశాస్త్రముపై ఆధారము చేసుకున్నాడు. పౌలు బోధిస్తున్నదానికంటే ధర్మశాస్త్రములో ఇంకా చాలా ఉంది అని యూదావాదులు ఆయన వైపు వచ్చి తనపై వ్రేలు చూపినప్పుడు, పౌలులో గలతీయులకున్న నమ్మకము (ప్రస్తుతము వారితో ఆయన లేనప్పటికీ) ఒక నిజమైన విశ్వాస విపత్తును కలిగించినదేమో అనేంతగా వారిని కదిలించివేసింది. మెట్టుకు, "రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది" అని చెప్పినది యేసు కాదా (యోహాను 4:22)? అయితే ఇలా చెప్పడం అంటే యేసు పలికిన ఈ మాటలనే పౌలు గలతీయులకు ప్రస్తావించవలసినది అని అనడం కాదు. అయినప్పటికీ, ప్రేరేపణ ద్వారా ప్రేరేపించబడిన అపొస్తలునిగా ఈ విధమైన వాక్యములను గూర్చి ఆయనకు తెలిసే ఉంటుంది (చూడండి అపొ. 20:35; 1 కొరింథీ. 11:23-25; 15:3-8; గలతీ. 1:11, 12).

"వినుట" (ἀκούω, *akouō*) అనే మాటకు గ్రీకు పదమును "ఆలకించు" అని కూడా అనువదించవచ్చు (KJV; NKJV). అనేక సందర్భములలో, ". . . అను లేఖనము నెరవేర్చబడెను" (యాకోబు 2:23) మరియు ". . . లేఖనము చెప్పుటలేదా అనిరి" (యోహాను 7:42) మొదలగు సందర్భములలో లేఖనములు మాట్లాడుతున్నట్లుగా చూపబడినవి. లేఖనముల యొక్క స్వరము ఖచ్చితముగా ఒక జీవించు జీవిగానే వినబడేది, బహుశా ప్రాచీన కాలములలో లేఖనములు బిగ్గరగా చదవబడేవి కదా. ధర్మశాస్త్రమును ప్రస్తావించడం ద్వారా, "మీ ప్రధాన సాక్షిని తీసుకొనిరండి. మీకు మద్దతుగా ఆ సాక్షి ఏమి చెప్తాడో విందాము. అతడే వాస్తవానికి మాకు కూడా ప్రధానమైన సాక్షి" అన్నట్లుగా మాట్లాడి పౌలు వారికి సవాలు చేసాడు. "ధర్మశాస్త్రము" అనేది ఆజ్ఞలు లేదా చట్టబద్ధమైన కట్టడలు మరియు శాసనముల కంటే మరింత ఎక్కువైనది, దీనిని అధిగమించడం వలన సమన్వయమైన జరిమానాలు లేదా శిక్షలు పడేవి.

"ధర్మశాస్త్రము" (νόμος, *nomos*) రెండుసార్లు ప్రస్తావించబడింది: *ధర్మ శాస్త్రము*నకు లోబడియుండ గోరువారలారా, మీరు *ధర్మశాస్త్రము*ను వినుటలేదా? (ఉద్ఘాటన

జోడించబడినది). గ్రీకులో వలెనే ఆంగ్లములో దీని మొదటి ప్రస్తావనలో, ఖచ్చిత అధికరణము "ఫలానా" అనేది లేదు. దీని నుండి కొంతమంది ధర్మశాస్త్రమును పౌలు సాధారణమైనదిగా, అంటే చట్టములు మరియు అర్హతతోకూడిన తీర్పులను పొందే ఒక వ్యవస్థగానే మాట్లాడుతున్నాడు అని అంటున్నారు. కాగా, గ్రీకుభాషలో ఖచ్చితమైన అధికరణము లేకపోయినప్పటికీ కూడా ఒక నామవాచకము విభక్తికి ముందు వచ్చినట్లయితే అక్కడ ఆ అధికరణము ఉన్నట్లుగానే పరిగణిస్తారు. కాబట్టి మూల వాక్యములో "ధర్మశాస్త్రమునకు లోబడి" అని ఉన్నప్పటికీ కూడా పౌలు ఒక సాధారణమైన చట్టబద్ధ తీర్పులను ఇచ్చే ధర్మశాస్త్రమును గూర్చి మాట్లాడుతున్నాడు అని చెప్పడానికి లేదు.

ఇంకా చూస్తే, 21వ వచనములో "ధర్మశాస్త్రము" అనే మాట యొక్క రెండవ ప్రస్తావన ఆదికాండములో ఉన్న అబ్రాహాము, అతని ఇద్దరు కుమారులు (ఇస్సాకు మరియు ఇష్మాయేలు), మరియు వీరిద్దరి తల్లులు (శారా మరియు హాగరు)లను గూర్చి మాట్లాడుతున్న లేఖనములను సూచిస్తుంది. ఈ "ధర్మశాస్త్రము" కేవలం పంచగ్రంథములే కాక మరేదీ కాదు అని ఇక్కడి సందర్భము మనకు చెప్పకనే చెప్తుంది. "ధర్మశాస్త్రము"ను గూర్చిన ఈ రెండవ ప్రస్తావన లేఖనములను సూచిస్తుంది గనుక, మొదటి ప్రస్తావన కూడా దీనినే సూచిస్తుంది అని చెప్పడం హేతుబద్ధం. ఖచ్చితముగా, ఏ విధమైన వ్యాకరణ సిద్ధాంతము కూడా ఈ సూచనను తప్పుబట్టలేదు.

ఖచ్చితముగా మాట్లాడితే, గలతీయులు వినాలని పౌలు భావించిన ఆ "ధర్మశాస్త్రము," ఈ పదమును పౌలు ప్రయోగించిన విధానము నేటికాలపు ప్రయోగమునకు వ్యత్యాసముగా ఉన్నను లేదా ప్రేరేపితమైన క్రొత్తనిబంధన రచయితల మరియు యేసు ప్రయోగమునకైనా సరే వ్యత్యాసముగా ఉన్నప్పటికీ, అసలు అది ధర్మశాస్త్రమే కాదు. వారివలెనే నేడు మనము కూడా "ధర్మశాస్త్రము మరియు ప్రవక్తలు" గూర్చి మాట్లాడతాము; మరియు పాతనిబంధనను మనము "ధర్మశాస్త్రము"గా మరియు క్రొత్తనిబంధనను "సువార్త"గా మనము పరిగణిస్తాము. మన వాక్యభాగపు ఈ విభాగములో, పంచగ్రంథములలో ఆదికాండము 16-21 అధ్యాయములలో ఉన్న కథానిక భాగముపైనే ప్రత్యేకముగా ఉద్ఘాటన కనిపిస్తుంది. హెబ్రీ పదమైన תּוֹרָה (*torah*)ను సుమారు రెండు వందల సార్లు NASB అనువాదములో "ధర్మశాస్త్రము"గా అనువదించారు, కాని దీని అసలు అర్థము "నిర్దేశము"[40] లేదా "బోధ,"[41] కాని మోషే ధర్మశాస్రము అని మాటలో ఉన్న "ధర్మశాస్త్రము" అని కాదు.

4:21-31లో పౌలు ఉపయోగించిన ప్రయోగము రబ్బీల (యూదా మతబోధకుల) యూదామతమునకు చెందిన తూర్పుదేశపు ఆలోచనావిధానమును ఎరగని వారికి మొదట కొంచెము ఏమార్చినట్లుగా ఉండవచ్చు. పౌలు గమలీయేలు పాదముల యొద్ద కూర్చున్నాడని (అపొ. 22:3), మరియు ఈ విధమైన వాదన మనకు కొంచెం విచిత్రముగా అనిపించినప్పటికీ, తన కాలమునకు చెందిన రబ్బీలకు ఇది సర్వసాధారణమైనదే అనీ మనము గుర్తుంచుకోవాలి.

**వచనము 22. దాసివలన ఒకడును స్వతంత్రురాలివలన ఒకడును ఇద్దరు కుమారులు అబ్రాహామునకు కలిగిరని వ్రాయబడియున్నదిగదా?** అని ప్రశ్నిస్తూ పౌలు

లేఖనభాగముల నుండి అలంకార రూపకమైన బోధను ప్రారంభిస్తున్నాడు. ఈ వాక్యము ఆదికాండము 16-21 అధ్యాయములలో ఉన్న కథనముపై కూడా ఆధారపడి ఉంది, అక్కడ ఇష్మాయేలు అను తన కుమారునికి జన్మనిచ్చిన హాగరు అనే "దాసి" కనబడుతుంది. "స్వతంత్రురాలైన" శారా కూడా తన కుమారుడైన ఇస్సాకునకు జన్మనిచ్చిందని అక్కడ చదువుతాము. ఈయన ఎంతకాలంగానో ఎదురుచూచిన వాగ్దానపుత్రుడు, తన వృద్ధ వయసులో శారాకు పుట్టాడు.

**వచనము 23.** ఈ ఇద్దరు కుమారులకు మధ్య వ్యత్యాసములను అపొస్తలుడు ఎత్తిచూపుతున్నాడు: **అయినను దాసివలన పుట్టినవాడు శరీరప్రకారము పుట్టెను, స్వతంత్రురాలివలన పుట్టినవాడు వాగ్దానమునుబట్టి పుట్టెను** అంటున్నాడు. మానవ పునరుత్పత్తి ప్రక్రియను అనుసరించే ఇష్మాయేలు అనువాడు జన్మించాడు, అంటే అబ్రాహాము మరియు హాగరుల మధ్య శారీరక సంబంధమును బట్టి పుట్టాడు, ఈమెను శారా ఈ ఉద్దేశము కొరకే అబ్రాహామునకు ఇచ్చింది. వాస్తవముగా మాట్లాడితే, శారాకు కూడా ఇస్సాకు అనువాడు ఇదే విధానములో పుట్టాడు. కానీ, వీరిమధ్య ఉన్న నిర్ణయాత్మకమైన వ్యత్యాసము అబ్రాహాము యొక్క విశ్వాస పరిమాణములో ఉంది, అనగా మానవీయముగా ఆలోచన చేస్తే అసలు నిరీక్షణే లేని చోట అబ్రాహాము నిరీక్షణను విశ్వసించాడు (రోమా. 4:18). ఈ క్రింద తెలుపబడిన విషయాన్ని పూర్తిగా గమనించాడు అబ్రాహాము

> . . . అప్పటికే తన శరీరము మృతతుల్యమైనట్టును, శారాగర్భమును మృతతుల్యమైనట్టును ఆలోచించెను గాని, అవిశ్వాసమువలన దేవుని వాగ్దానమును గూర్చి సందేహింపక దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసమువలన బలమునొందెను (రోమా. 4:19-21).

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక యొక్క రచయిత ఈ విధంగా వివరించాడు,

> విశ్వాసమునుబట్టి శారాయు వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడని యెంచుకొనెను గనుక తాను వయస్సు గతించినదైనను గర్భము ధరించుటకు శక్తిపొందెను. అందుచేత మృతతుల్యుడైన ఆ యొకనినుండి, సంఖ్యకు ఆకాశనక్షత్రములవలెను, సముద్రతీరమందలి లెక్కింప శక్యముకాని యిసుకవలెను సంతానము కలిగెను (హెబ్రీ. 11:11, 12; NIV1984).[42]

గలతీయులకు 4:23, రోమీయులకు 4:18-21 మరియు హెబ్రీయులకు 11:11, 12 వాక్యభాగములను పరిశీలించినప్పుడు మనకు కొన్ని సత్యాలు విదితమవుతాయి. (1) "శరీరానుసారము"గా చోటుచేసుకున్న ఇష్మాయేలు జన్మకు విరుద్ధముగా, ఇస్సాకు "వాగ్దానము ద్వారా" జన్మించాడు (గలతీ. 4:23). (2) నిరీక్షణ లేకుండా ఉండిన సమయములోనే అబ్రాహాము నిరీక్షించి "తాననేక జనములకు తండ్రియగునట్లు, నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నిరీక్షణ కలిగి నమ్మెను" (రోమా. 4:18). (3) దేవునిపై మరియు అతని వాగ్దానములపై అబ్రాహామునకున్న విశ్వాసము వలన,

అతడు “తండ్రియగుటకు శక్తి పొందినవాడై” మరియు “ఆకాశనక్షత్రములవలెను, సముద్రతీరమందలి లెక్కింప శక్యముగాని యిసుకవలెను సంతానము” కూడా పొందుకున్నాడు (హెబ్రీ. 11:11, 12; NIV1984).

యేసు పుట్టుకతో పోల్చితే ఇస్సాకు పుట్టుకలో ఏదైనా “ఆశ్చర్యకరమైన” విషయము ఉందా? ఆ “ఆశ్చర్యకరమైన” విషయమును గూర్చి వివరించుటకు మనము ఊహించలేము; కానీ ఇస్సాకు “ఆత్మనుబట్టి పుట్టిన”వానిగా (τὸν κατὰ πνεῦμα, *ton kata pneuma*) పరిగణింపబడగా, ఇష్మాయేలు మాత్రము “శారీరమునుబట్టి పుట్టిన”వానిగా (ὁ κατὰ σάρκα, *ho kata sarka*) పరిగణింపబడ్డాడు.

నికొదేముతో యేసు మాట్లాడుతూ భౌతికపరమైన సహజ జన్మ మరియు క్రైస్తవుని క్రొత్తజన్మలకు మధ్యనున్న వ్యత్యాసమును గూర్చి చెప్పినప్పుడు యేసు తన సంభాషణలో ప్రయోగించిన భాష ఈ సందర్భముగా మనకు చాలా ఆసక్తిని కలిగించేదిగా ఉంది: “శరీరమూలముగా జన్మించినది [ἐκ τῆς σαρκὸς, *ek tēs sarkos*] శరీరమును, ఆత్మామూలముగా జన్మించినది [ἐκ τοῦ πνεύματος, *ek tou pneumatos*] ఆత్మయునైయున్నది (యోహాను 3:6). ఈ ఆఖరు మాటలో అనువాదకులు మొదటిసారి “ఆత్మ” ప్రస్తావనను కొంచెం పెద్ద అక్షరములతో అనువదించి తరువాత ప్రస్తావనను చిన్న అక్షరములలోనే అనువదించారు. ఇది సరియైనదే, ఎందుకంటే ఉత్పత్తి మరియు పునరుత్పత్తి అనే సహజ క్రమములో జీవము తన జాతిప్రకారమైన జీవాన్నే ఉత్పత్తి చేస్తుంది (ఆది. 1:21-25) అని యేసు వివరించాడు. నీకొదేము కేవలము సహజసిద్ధమైన జననమును గూర్చి మాత్రమే ఆలోచిస్తున్నాడు అనేది స్పష్టము (యోహాను 3:4). క్రొత్త జన్మను గూర్చి, అంటే “నీటిమూలముగాను *ఆత్మమూలముగాను*” (ἐξ ὕδατος καὶ πνεύματος, *ex hudatos kai pneumatos*) (యోహాను 3:5; ఉద్ఘాటన జోడించబడినది) కలిగే జన్మను గూర్చి, ఆయనకు బోధించే క్రమములో యేసు ఉన్నాడు. “క్రొత్త సృష్టి” (గలతీ. 6:15; KJV) అనేది ఇప్పుడు విశ్వాసము ద్వారా దేవుని యొక్క బిడ్డ (3:26-29). దేవుని కుమారుని ఆత్మను అతను పొందాడు (4:4-6; అపొ. 2:38; రోమా. 8:9, 10), మరియు తనలోని క్రొత్తదైన, క్రొత్తగాపుట్టిన గుణమునకు తగినట్లుగా అతడు నడచుకొనవలసినవాడిగా ఉన్నాడు (గలతీ. 5:16, 17).

ఇస్సాకు యొక్క జన్మక్రమములో ఆత్మ కూడా నిస్సందేహముగా క్రియ చేసినదే. ఇంకా చూస్తే, “నీటిమూలముగాను మరియు ఆత్మమూలముగాను” క్రైస్తవుడు జన్మించాలి అని క్రొత్తనిబంధన చెప్తున్న మాటలను ఎవరైనా వాస్తవముగా తీసుకొంటే ఒక వ్యక్తి హృదయములో చోటుచేసుకొనే మార్పు అనేది పరిశుద్ధాత్ముని క్రియ వలన జరిగేదే అని గుర్తిస్తారు. నిజానికి, తన స్వభావములో అట్టి మార్పును తెచ్చి “మరణము నుండి జీవములోనికి” (యోహాను 5:24) దాటునట్లు అతనిని చేసే ఆ జీవింపజేసే ధాతువు ఆత్మయే. కాగా, ఇస్సాకు జన్మ క్రమములో ఆత్మ క్రియచేసియున్నాడు మరియు క్రైస్తవుని క్రొత్తజన్మను కూడా కలిగించుటలో క్రియాశీలకముగా ఉన్నాడు అలాగే యేసు జన్మలో కూడా ఆత్మయే ధాతువుగా ఉన్నాడు (లూకా 1:34, 35) గనుక ఈ మూడు జన్మలు ఒకే విధమైన ధోరణిలోను ఒకే విధమైన సమాన ఫలితములతోను

జరిగినవి అని చెప్పుటకు మనము కొంత విస్మయము చెందవచ్చు.

ఖచ్చితముగా ఇస్సాకు జన్మకానీ లేదా క్రైస్తవుని క్రొత్తజన్మకానీ యేసు జన్మతో పోల్చబడజాలదు ఎందుకంటే ఆయన "ఒక్కడే దేవుని అద్వితీయ కుమారుడు" μονογενής τοῦ θεοῦ (*monogenēs tou Theou*). ఒక వాక్యభాగములో, అయన మాత్రమే "అద్వితీయ కుమారుడు" μονογενής θεός (*monogenēs Theos*) అని కూడా పిలువబడ్డాడు (యోహాను 1:18). దైవత్వము యొక్క ఖచ్చితమైన స్వభావమును మనము అర్థంచేసికొనలేము, కానీ యేసు యొక్క జననము ఒకరకముగా చాలా విశిష్టమైనది అని మనకు తెలుసు. నిజానికి, Walter Bauer యొక్క పదకోశములో *monogenēs* అనే మాట "ఒకే ఒక్కడు" లేదా "చాలా విశిష్టమైన (ఆ జాతిలో)" అనే అర్థాలు ఇవ్వబడ్డాయి. ఈ మాట "ఆ జాతిలో లేదా శ్రేణిలో ఒకే ఒక్క రకము" అని సూచిస్తుంది.[43] యేసు జన్మను పోలిన జననము మరొకటి లేదు, అలాగే మరెన్నడునూ ఉండబోదు.

పైన తెలిపిన వాక్యభాగ ఆధారముగా, అబ్రాహాము యొక్క విత్తనము శారా యొక్క గర్భములో నాటబడుట వలన ఇస్సాకు జన్మించాడు అని చెప్పడములో ఎటువంటి సందేహములేదు. ఒక విధముగా, తన జన్మ - అంటే తన తల్లిదండ్రుల వయసును బట్టి మరియు శారా యొక్క గొడ్రాలితనమును బట్టి చాలా అసాధారణమైనదైనప్పటికీ - సాధారణమైన మామూలు జననమే. అయినను, ఈ జన్మ దేవుని వాగ్దానముపై తన తండ్రికున్న విశ్వాసమునకు ఆపాదించబడినది. దేవుని వాక్యమునకు స్పందనగా విశ్వాసము ఎక్కడైతే పని చేస్తుందో, అక్కడ అసాధ్యమైనది ఏమైనా ఉంటుందా? అయినను, యేసు తానే "దేవునితో సమస్తమును సాధ్యమే" అని చెప్పలేదా (మత్తయి 19:26)?

**వచనములు 24-26. ఈ సంగతులు అలంకార రూపకముగా చెప్పబడియున్నవి** అని చెప్తూ పౌలు ఈ భాగమును విశదీకరించుటకు ఒక మూలాన్ని ఇచ్చాడు. ఇక్కడ ప్రయోగించబడిన సమ్మేళన క్రియయైన ἀλληγορέω (*allēgoreō*) అనేది ἄλλος (*allos*, "ఇతర") మరియు ἀγορεύω (*agoreuō*), "బహిరంగంగా మాట్లాడుట" లేదా "సంతలలో మాట్లాడుట") పదముల కలయిక. ఇది ప్రత్యేకముగా గ్రీకు పదము; ప్రజలు బహిరంగ సభలలో, బహుశా సంతశాలలలో మాట్లాడే రోజులలోనికి ఈ పదము మనలను తీసుకెళ్తుంది. ఈ పదము అధికముగా "మాట్లాడుటకు మరొక విధానము" లేదా "ఒక దానిని వేరొక విధముగా చెప్పడం" అంటే, "సాదృశ్యముగా మాట్లాడుట" అనే అర్థాన్ని కలిగియుంది. అలంకారము అనేది ఒకవిధమైన ఉపమానము, సాదృశ్యకముగా చెప్పబడిన ఒక పాఠము.

4:22, 23లో అబ్రాహాము కుటుంబము యొక్క చరిత్రను గూర్చి స్థాపన చేసినతరువాత, సాదృశ్యమైన అన్వయింపును చేయుటకు పౌలు పూనుకున్నాడు:

> **ఈ స్త్రీలు రెండు నిబంధనలై యున్నారు; వాటిలో ఒకటి సీనాయి కొండ సంబంధమైనదై దాస్యములో ఉండుటకు పిల్లలు కనును; ఇది హాగరు. ఈ హాగరు అనునది అరేబియాదేశములో ఉన్న సీనాయి కొండయే. ప్రస్తుతమందున్న యెరూషలేము దాని**

**పిల్లలతోకూడ దాస్యమందున్నది గనుక ఆ నిబంధన దానికి దీటయియున్నది. అయితే పైనున్న యెరూషలేము స్వతంత్రముగా ఉన్నది; అది మనకు తల్లి.**

మొదటి చూపులో, చారిత్రిక సంఘటనలను పౌలు సాదృశ్యముగా చెప్పడం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నిస్సందేహముగా, దీని ద్వారా యూదావాదులు ఖచ్చితముగానే దిగ్భ్రాంతి పొంది ఉంటారు.[44] "హాగరు (శారా యొక్క ఐగుప్తీ దాసి) 'తన పిల్లలతో (యూదులతో) బానిసత్వములో ఉన్న'వారైన 'ప్రస్తుత యెరూషలేము'ను (యూదుల రాజధాని పట్టణము) ఎలా సూచించగలదు? యూదులు (అరబులకు మూలపురుషుడైన) ఇష్మాయేలుచే ఎలా సూచించబడగలరు?" అని మనము అడగవచ్చు. పౌలు యొక్క అలంకారమును అర్థం చేసుకోవాలంటే ఆయన ఇచ్చిన అన్వయింపును కూడా అంగీకరించాలి.

అబ్రాహాము కుటుంబమునకు చెందిన ఈ సభ్యులను సాదృశ్యముగా రెండు నిబంధనలను సూచించడానికి పౌలు ప్రయోగిస్తున్నాడు. (1) హాగరు ధర్మశాస్త్రసంబంధమైన నిబంధన, అనగా సీనాయి కొండపై ఇవ్వబడిన నిబంధనను సూచిస్తుంది అని చెప్పాడు. (2) శారా మాత్రము వాగ్దాన నిబంధనను సూచిస్తుంది. తన సంతానమును గూర్చి మరియు వంశములను గూర్చి ఈ వాగ్దానము అబ్రాహామునకు చేయబడింది; అది ధర్మశాస్త్రముద్వారా కాకుండా కృప ద్వారా చేయబడింది. (3) హాగరు కుమారుడైన ఇష్మాయేలును దేవుని పాతనిబంధన జనులైన ఇశ్రాయేలును సూచించుటకు ప్రయోగించాడు. (4) ఇస్సాకు దేవుని క్రొత్తనిబంధన జనులకు, విశ్వాసము ద్వారా తన నూతన ఇశ్రాయేలైన క్రైస్తవులకు అనుగుణ్యంగా ఉన్నాడు (3:26-29).

హాగరు శారా యొక్క దాసి, బానిస. కాబట్టి, ప్రాచీన ఆచారము ప్రకారముగా, బానిస తల్లియైన ఈమెకు పుట్టిన కుమారుడైన ఇష్మాయేలు కూడా బానిసే. సీనాయి కొండ, యెరూషలేము మరియు యూదులను సూచించుటకు హాగరు మరియు ఇష్మాయేలు ఎందుకు ప్రయోగించబడ్డారు? మోషే ద్వారా ఇశ్రాయేలు ప్రజలకు ధర్మశాస్త్రము ఇవ్వబడిన చోటు సీనాయి కొండ. యెరూషలేము అనేది యూదుల యొక్క పరిశుద్ధ పట్టణము, దీనిలో అనేక మంది ఇంకా ధర్మశాస్త్రమునకు లోబడి ఉండాలనే బోధిస్తున్నారు. ధర్మశాస్త్రము, సీనాయిపై చేసిన నిబంధన ఆధీనములో ఉన్నవారు ఇంకను పాపములోనే ఉన్నారు. *వీటన్నిటిలో కూడా బానిసత్వము అనేది ఈ అమరికలో ఒక సార్వత్రిక అంశముగా ఉంది.*

అబ్రాహాము భార్యయైన శారా చాలా సంవత్సరముల పాటు గొడ్రాలుగా ఉన్నప్పటికీ, ఆఖరుకు ఆమె ఇస్సాకుకు జన్మనిచ్చింది. దేవుడు అబ్రాహాముతో చేసిన వాగ్దాన ఫలితముగా ఆయన ఆగమనము జరిగినది. స్వతంత్రురాలి కుమారుడుగా, ఇస్సాకే అబ్రాహాము యొక్క వారసుడు. కాబట్టి, క్రొత్తనిబంధన, క్రైస్తవులు మరియు పరలోక యెరూషలేము అనువాటికి సాదృశ్యముగా పౌలు శారా మరియు ఇస్సాకులను ప్రయోగించాడు. యేసులో విధేయపూర్వకమైన విశ్వాసము ద్వారా తమ పాపముల నుండి క్రైస్తవులు విడిపింపబడి ప్రస్తుతము దేవునికి కుమారులుగాను

వారసులుగానుగా ఉన్నారు (4:6, 7). *స్వాతంత్ర్యము, కుమారత్వము మరియు స్వాస్థ్యము అనేవి ఈ అమరికలో సార్వత్రిక అంశములుగా ఉన్నాయి.*

“దీటయియున్నది” (συστοιχέω, *sustoicheō*) అని 4:25లో ప్రయోగించబడిన పదము “ఒకే విధమైన కోవకు చెందినది” అనే అర్థాన్ని ఇస్తుంది.[45] ఈ దీటుగా ఉన్న రెండు భాగములను రెండు వరుసలో పెట్టి ఈ సాదృశ్యమునకు ఒక దృశ్యపరమైన ఆలోచనను Lightfoot ఇచ్చాడు.

| *లోకానుసార అర్థము* | *ఆత్మీయమైన అర్థము* |
|---|---|
| హాగరు, ఒక దాసి | శారా స్వతంత్రురాలు |
| ఇష్మాయేలు శరీరానుసరమైన కుమారుడు | ఇస్సాకు వాగ్దాన పుత్రుడు |
| పాత నిబంధన | క్రొత్త నిబంధన |
| భూసంబంధమైన యెరూషలేము మొ. | పైనున్న యెరూషలేము మొ.[46] |

ఇదే ఆలోచనను కొంచెము పొడిగించి, James Burton Coffman ఈ అలంకార రూపకమును ఈ విధంగా వర్ణించాడు:

| *యూదా మతము* | *క్రైస్తవ్యము* |
|---|---|
| దాసియైన హాగరు | స్వతంత్రురాలైన శారా |
| దాసి కుమారుడైన ఇష్మాయేలు | స్వతంత్రురాలి కుమారుడైన ఇస్సాకు |
| సహజ జననము | వాగ్దానము ద్వారా అసహజ జననము |
| సీనాయి పర్వతము, ధర్మశాస్త్రము | సీయోను పర్వతము, పరలోక నిబంధన |
| భూలోక యెరూషలేము | పరలోక యెరూషలేము |
| బానిసత్వము | స్వాతంత్ర్యము |
| మొదటిలో ఫలభరితము కాని తరువాత: తక్కువైన సంతానము | మొదటిలో గొడ్రాలితనము కాని తరువాత: లెక్కింపశక్యముకాని సంతానము |
| శోధకులు | శోధింపబడినవారు |
| వాగ్దానము నుండి వెళ్లగొట్టబడినవారు | వాగ్దానమునకు వారసులు |
| శరీరానుసారులు, యూదులు ఇశ్రాయేలు, బానిసలు | ఆత్మానుసారులు, క్రైస్తవులు ఇశ్రాయేలు, స్వతంత్రులు[47] |

**వచనము 27.** తన వాదనను మరింత బలపరచడానికి పౌలు యెషయా 54:1 నుండి మాట్లాడుతున్నాడు:

> **కనని గొడ్రాలా సంతోషించుము, ప్రసవవేదనపడని దానా, బిగ్గరగా కేకలువేయుము; ఏలయనగా పెనిమిటిగలదాని పిల్లలకంటె పెనిమిటి లేనిదాని పిల్లలు ఎక్కువమంది ఉన్నారు అని వ్రాయబడియున్నది.**

ఆదికాండములోని భాగములో, హాగరు వెంటనే అబ్రాహామునకు కుమారుని కనినది. సీనాయి వద్ద నిబంధన స్థాపించబడినప్పుడు, అది వెంటనే వేలకొలది నిబంధనా జనులను అనగా ఇశ్రాయేలు దేశమంతటినీ కూడా కనినది. దీనికి విరుద్ధముగా, శారా గొడ్రాలుగా ఉంది మరియు ఇస్సాకును కనడానికి ఆమె తొంభై యేండ్ల వరకు ఆగవలసి వచ్చింది. ఇదే విధముగా, వాగ్దాన సంబంధమైన నిబంధన నేరవేరుటకు అనేక సంవత్సరములు పట్టింది.

తన "సంతానము" ద్వారా భూమియొక్క సకల జనములు ఆశీర్వదించబడతాయి అని అబ్రాహామునకు చేయబడిన వాగ్దానము కొరకు కూడా వేచియుండవలసి వచ్చింది. పౌలు ప్రకారముగా, వాగ్దానమునకు మరియు సీనాయిపై నిబంధన ఇవ్వడానికి మధ్య 420 సంవత్సరాలు గడిచాయి; మరియు "సంతానము" అయిన "క్రీస్తు" (3:16) రావడానికి మరియొక 1,440 సంవత్సరాలు పడతాయి. దీనంతటిలో, సుమారు రెండు సహస్రాబ్ధుల వేచియుండు కాలము ఉండినది. శారా వలెనే, దేవుని ప్రజలకు సువార్త యుగములో క్రీస్తు ఆరోహణమైన తరువాత మొదటి పెంతెకొస్తు దినమున పరిశుద్ధాత్మ దిగునంత వరకు దీర్ఘసుదీర్ఘ కాలము వేచియుండవలసి వచ్చింది. అప్పుడు మాత్రమే దాని యొక్క మొట్టమొదటి ఆత్మీయ సంతానము పుట్టింది; "ఇంచుమించు మూడువేలమంది" ఆ దినమున నీటిద్వారా మరియు ఆత్మద్వారా పుట్టారు (అపొ. 2:38, 41).

ఇది కేవలము ఆరంభము మాత్రమే. ఆ సమయములో యూదులు అంతా కూడా రోమా సామ్రాజ్యము అంతటిలో విస్తరించిపోయినప్పటికీ, యూదా క్రైస్తవుల యొక్క సంఖ్య క్రమక్రమముగా అపొస్తలుల కార్యములు పుస్తకములో నమోదు చేయబడినట్లుగా అనేక వేలమందికి చేరింది (అపొ. 21:20). యూదా నాయకులు, ప్రత్యేకముగా ఈ నూతన విశ్వాసములోనికి అన్యజన విశ్వాసులు ఎందరో చేరడం చూచినప్పుడు, వారిపై హింసకు పాల్పడునంతగా భయపడి వారిపై అసూయపడ్డారు. ఇది కూడా ముందు చెప్పబడినదే. పౌలు యెషయా గ్రంథమునుండి ఉల్లేఖనముగా చెప్తూ, "సంసారిపిల్లలకంటె విడువబడినదాని పిల్లలు విస్తారమగుదురు" అన్నాడు (గలతీ. 4:27; చూడండి యెషయా 54:1). మెట్టుకు, క్రొత్తనిబంధన పిల్లలు - అంటే అబ్రాహాము యొక్క ఆత్మీయమైన పిల్లలు (గలతీ. 3:26-29), "దేవుని ఇశ్రాయేలు" (6:16) - సీనాయిపై ఇచ్చిన పాతనిబంధన పిల్లలను మిక్కిలి అధిగమించుతారు, మరియు ఈ విషయమును సువార్త యుగములోని మొదటి పెంతుకొస్తు నుండి చరిత్ర లెక్కించిన సంఖ్య రుజువు చేసింది.

**వచనము 28.** ఈ తన సాదృశ్యమును గలతీయ పరిస్థితికి అన్వయించడం పౌలు

ఇక్కడ మొదలుపెడుతున్నాడు - అలాగే ముందున్న సంవత్సరములలో రాబోయే క్రైస్తవులందరికీ ఇది వర్తిస్తుంది. ఆయన మాట్లాడుతూ, **సహోదరులారా, మనమును ఇస్సాకువలె వాగ్దానమునుబట్టి పుట్టిన కుమారులమైయున్నాము** అంటున్నాడు. తనకు మరియు తన భార్యకు ఒక కుమారుడు జన్మిస్తాడు అని దేవుడు అబ్రాహాముతో చేసిన వాగ్దానఫలముగా ఇస్సాకు యొక్క జననము జరిగింది. ఇదేవిధంగా, తన "సంతానము" (క్రీస్తు) ద్వారా సకల జనములు ఆశీర్వదించబడతాయి అని దేవుడు అబ్రాహాముతో చేసిన "వాగ్దానము" వలన గలతీయలోని "సహోదరులు" కూడా ఒక క్రొత్తజన్మను అనుభవిస్తున్నారు. ఈ వాగ్దానము శారాచే సూచించబడుతున్న నిబంధనను, అంటే "పైనున్న యెరూషలేము"ను సూచిస్తుంది (4:26). క్రైస్తవులు క్రొత్తనిబంధనకు కుమారులు మరియు ఆత్మీయ, నిత్య "పరలోక యెరూషలేము"కు, "సీయోను పర్వతము"నకు, అలాగే "జీవముగల దేవుని పట్టణము"నకు కూడా నివాసులుగా ఉన్నారు (హెబ్రీ. 12:22, 23).

అబ్రాహాము మరియు శారాలకు స్వతంత్రునిగా పుట్టిన కుమారుడు ఇస్సాకు. స్వతంత్రురాలి పిల్లలుగా క్రైస్తవులు కూడా అనేక విధములలో స్వతంత్రులే. మనము వేటి నుండి స్వతంత్రులము అనగా . . .

ప్రతివిధమైన శరీరసంబంధ పుట్టుకకు (మత్తయి 3:9);
కేవలము "మనుష్యులు కల్పించిన పద్ధతులు"గా ఉన్న ఏవిధమైన మానవ పారంపర్యాచారములకైనా బందీగా ఉండుట నుండి (మత్తయి 15:1-3, 8, 9);
పాపము యొక్క పర్యావసానములు, అపరాధభావన, మరియు దాస్యము నుండి (రోమా. 6:7, 18; 7:23);
మరణమునకు భయపడు సార్వత్రిక మానవ బంధకము నుండి (హెబ్రీ. 2:14, 15);
ఏ మానవుడు కూడా భరించలేని ధర్మశాస్త్రసంబంధమైన కాడి నుండి (గలతీ. 5:1; అపొ. 15:10);
మన నిమిత్తము యేసు శాపముగా మారితే మినహా కుదరని మన విమోచనా క్రమము ద్వారా సంక్రమించిన ధర్మశాస్త్రసంబంధమైన శాపము నుండి (గలతీ. 3:13, 14).

"కుమారుడు మిమ్మును స్వతంత్రులుగా చేసినయెడల మీరు నిజాముగా స్వంతంత్రులై యుందురు" (యోహాను 8:36) అని ప్రభువు తానే స్వయంగా చెప్పాడు.

విమోచన క్రియలో ఒక భాగము కేవలము ఎదురుచూచుటలోనే మనదౌతుంది. భూమిపైన విమోచింపబడనివారితో కలిసి రోమీయులకు 8:23 ప్రకారముగా "ఆత్మయొక్క ప్రథమ ఫలముల నొందిన మనముకూడ దత్తపుత్రత్వముకొరకు, అనగా మన దేహము యొక్క విమోచనముకొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము" (రోమా. 8:18-25 చూడండి). "కుమారులైయున్నందున" మనము దత్తతను పొంది "నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను

దేవుడు మన హృదయములలోనికి" పంపినప్పటికీ (గలతీ. 4:4-6), భౌతికపరమైన బాధను మరియు శ్రమను ఈ భూమిపై విమోచింపబడనివారు పొందినట్లుగానే అనుభవించుచున్నాము. ఎఫెసులోని క్రైస్తవులకు పౌలు వ్రాస్తూ, "దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" అంటున్నాడు (ఎఫెసీ. 1:7). అయినప్పటికీ, ఇదే పత్రికలో, ఈ సహోదరులను హెచ్చరిస్తూ, "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి; విమోచనదినమువరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు" అంటున్నాడు (ఎఫెసీ. 4:30). ఈ "విమోచనదినము" స్పష్టముగా "ప్రభువు దినము," లేదా తీర్పు దినము. ఈ దినమున "సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలుచేసినవారు జీవపునరుత్థానమునకును కీడుచేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28, 29; NIV). ఆ సమయములో, ప్రభువు మరలా వచ్చునప్పుడు, "ఆయన మన దీనశరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును" (ఫిలిప్పీ. 3:21; NKJV). పునరుత్థానములోనే మన "శరీరముల యొక్క విమోచన" ఆఖరుగా జరుగుతుంది (రోమా. 8:23) మరియు "దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము"లోనికి మనము నడిపింపబడుదుము (రోమా. 8:21; NIV1984).

పౌలు ఇంతకు మునుపే చెప్పినదానికి గలతీయులకు 4:28 మరొక పునరావృతముగా అనిపిస్తుంది: "యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులై యున్నారు. . . . మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమైయుండి వాగ్దానప్రకారము వారసులైయున్నారు" (3:26-29). అబ్రాహామునకు దేవుడు చేసిన వాగ్దానము క్రీస్తు రక్తము ద్వారా చేయబడిన కృపా నిబంధనకు దారితీసింది (లూకా 22:20; హెబ్రీ. 8:10-12). ఇది సీనాయి పర్వతముపై ఇవ్వబడిన బంధకముతో కూడిన నిబంధనకు విరుద్ధముగా ఉంది, ఈ ధర్మశాస్త్రమును మనము దాటి ముందుకు వెళ్లాలి (హెబ్రీ. 8:13; 10:9, 10).

**వచనము 29.** ఈ అలంకార రూపకములో ఇద్దరు కుమారుల మధ్య ఇవ్వబడిన వ్యత్యాస పాత్రలను మరింత అభివృద్ధి చేసాడు పౌలు. (దాసియైన) హాగరు కుమారుడైన ఇష్మాయేలు **శరీరమునుబట్టి పుట్టినవాడు.** దీనికి విరుద్ధముగా, (స్వతంత్రురాలి) కుమారుడైన ఇస్సాకు **ఆత్మనుబట్టి పుట్టినవాడు.** ఆ దినములలో, ఇష్మాయేలు ఇస్సాకును **హింసపెట్టెను** (διώκω, *diōkō*). ఈ పదజాలము పాతనిబంధనలో ఎక్కడా చూడము, కాని ఇస్సాకు పాలువిడచినప్పుడు చేసిన వేడుక సమయములో జరిగిన సంఘటనలను సూచిస్తుంది[48] ఆ సందర్భములో, "అప్పుడు అబ్రాహామునకు ఐగుప్తీయురాలైన హాగరు కనిన కుమారుడు పరిహసించుట శారా చూచి"నది (ఆది. 21:9). "పరిహాసము" అను మాటకు ప్రయోగించబడిన హెబ్రీ పదమునకు (צָחַק, *tsachaq*) సందర్భముపై ఆధారపడి అనేకమైన అర్థములు రాబట్టవచ్చు. దానికి అర్థము "నవ్వుట" లేదా "ఆడుకొనుట,"[49] కాని కొన్నిసార్లు దీనికి ప్రతికూలమైన, కపటమైన అర్థాలు కూడా ఉన్నాయి, "హేళన చేయు" లేదా "పరిహసించు" (చూడండి ఆది. 39:14;

2 దిన. 30:10).[50] పసిబాలుడుగా ఇస్సాకు పాలు విడచినప్పుడు ఇష్మాయేలు సుమారు పదునారు లేదా పదిహేడు సంవత్సరముల వయసుగలవాడై యుంటాడు.[51] ఈ విధమైన పరిహాసము బాధాకరంగా ఉధృతం అయి "హింసించు" స్థాయికి ఎలా వచ్చినదో చూడాలంటే కొంచెం ఊహాగానము చేయాలి. ఏదేమైనా సరే, ఈ పరిస్థితిని గూర్చి మాట్లాడుటకు ప్రేరేపితుడైన అపొస్తలుడు "హింసించు" అనే పదమును ఎన్నుకున్నాడు.

ఇష్మాయేలు ఇస్సాకును హింసించినట్లుగానే **యిప్పుడును ఆలాగే జరుగుచున్నది** అని పౌలు చెప్పాడు. ఈ గలతీయ పత్రికను వ్రాస్తుండగా ఈ మాటలు ప్రత్యేకముగా తన సొంత పరిస్థితిని కూడా తెలుపుతున్నాయి. ఈ పత్రిక మొదటి సువార్త ప్రయాణము జరిగిన వెంటనే, అనగా సిరియా అంతియొకయలోని సంఘముతో పౌలు మరియు బర్నబాలు కొంత సమయమును గడుపుతున్నప్పుడు (అపొ. 14:26-28), క్రీ.శ. 48-49 అంతటి మునుపే ఈ పత్రిక రచించబడి ఉంటే, లుస్త్రలో పౌలు అనుభవించిన రాళ్ల దెబ్బలు ఇంకను మానుతూనే ఉన్నాయి అనుకోవచ్చు. ఆ యాత్ర ప్రారంభములో, పాఫువద్ద కుప్రకు పశ్చిమతీరాన, "గారడీవాడును అబద్ధ ప్రవక్తయునైన బర్ యేసు అను ఒక యూదుని" ద్వారా సువార్తీకులు కొంత వ్యతిరేకతను అనుభవించారు (అపొ. 13:6-12).

పిసిదియ అంతియొకయలో, అవిశ్వాసులైన యూదులమధ్య ఒకవిధమైన ప్రక్రియ మొదలవ్వడం ప్రారంభమయ్యింది. పౌలు మరియు బర్నబాల ప్రకటనను వినుటకు జనులు కూడుకొనడం చూచినప్పుడు, అసూయతో రగిలిపోయిన వారు "భక్తి మర్యాదలుగల స్త్రీలను ఆ పట్టణపు ప్రముఖులను రేపి పౌలునకు బర్నబాకును హింసకలుగజేసి, వారిని తమ ప్రాంతములనుండి వెళ్లగొట్టిరి" (అపొ. 13:42-50). ఈకొనియలో ఈ ఇద్దరు సువార్తీకులు రాళ్లతో రువ్వబడడం నుండి త్రుటిలో తప్పించుకున్నారు (అపొ. 14:1-6). లుస్త్రలో ఉన్నప్పుడు పౌలు చాలా అదృష్టవంతుడుగా ఉన్నాడు; ఎందుకంటే "అంతియొకయ నుండియు ఈకొనియనుండియు యూదులు వచ్చి, జనసమూహములను తమ పక్షముగా చేసికొని, పౌలుమీద రాళ్లు రువ్వి అతడు చనిపోయెనని అనుకొని పట్టణము వెలుపలికి అతనిని ఈడ్చిరి" (అపొ. 14:19).

ఇస్సాకును ఇష్మాయేలు హింసించడం అనేది విశ్వసించని యూదులు పౌలును విచక్షణరహితముగా హింసించుటతో సమానముగా ఉంది. నైతికముగా చూస్తె పౌలు కూడా యూదుడైయుండి సరైన నడిపింపులేని ఆసక్తితో క్రైస్తవులను హింసించినప్పటికీ, తరువాత క్రమంగా క్రొత్తజన్మను ఆయన అనుభవించాడు. ఇప్పుడు ఆయన క్రైస్తవులతోబాటు లెక్కింపబడ్డాడు, అంటే "ఆత్మమూలముగా జన్మించినవారితో" (గలతీ. 4:29) లెక్కింపబడ్డాడు. ఆయన క్రీస్తులో ఉన్నాడు, ఆయనలో యూదులకును మరియు అన్యజనులకును మధ్యగల వ్యత్యాసములు కొట్టివేయబడ్డాయి. తన మార్పునకు ఫలితముగా, మునుపు హింసకుడుగా ఉన్నవాడు ఇప్పుడు హింసింపబడుతున్నవాడిగా ఉన్నాడు. తనను తాను ఇస్సాకు స్థానములో, అనగా "శరీరానుసారముగా" తనకు సహోదరుడైనవాని నుండి పరిహసింపబడిన బాధితుని

స్థానములో ఉంచుకొని చూస్తున్నాడు. పౌలువలెనే (5:11), యేసునందు తమకున్న విశ్వాసమును బట్టే గలతీయ క్రైస్తవులు హింసను పొందుతున్నారు (3:4).

**వచనము 30.** ఈ వచనము ఒక ప్రశ్నను సంధిస్తుంది **ఇందును గూర్చి లేఖనమేమి చెప్పుచున్నది?** దీనికి జవాబుగా ఆదికాండము 21:10 నుండి కొన్ని మాటలు ఉల్లేఖనముగా తీసుకొనబడ్డాయి: **దాసిని దాని కుమారుని వెళ్లగొట్టుము, దాసి కుమారుడు స్వతంత్రురాలి కుమారునితోపాటు వారసుడై యుండడు.** మూల వాక్యభాగములో, తనకు వైరియైన హాగరు కుమారుడు ఇష్మాయేలు ఇస్సాకును పరిహసిస్తున్నప్పుడు చూచి చిరాకుపడిన శారా మాట్లాడిన మాటలు ఇవి. ఇంకా పరిస్థితులను దిగజార్చునట్లుగా, ఇస్సాకు పాలువిడచు వేడుకలో ఉన్నప్పుడు ఈవిధమైన పరిహాసము చోటుచేసుకుంది.

మానవీయముగా పరిశీలిస్తే, ఈ యౌవనస్తుని దుష్ప్రవర్తనకు సమన్వయముగా శారా ఇక్కడ అడుగుతున్న శిక్ష చాలా క్రూరమైనదిగా మరియు అన్యాయమైనదిగా కూడా కనబడుతుంది. అబ్రాహాము స్పందన నుండి చూస్తే, మనము అనుకుంటున్నట్లుగానే ఆయన కూడా భావించి ఉంటాడు, కానీ మరింత వ్యక్తిగతముగా ఆయన భావించి ఉండవచ్చు. “అతని కుమారునిబట్టి ఆ మాట అబ్రాహామునకు మిక్కిలి దుఃఖము కలుగజేసెను” అని చదువుతాము (ఆది. 21:11).

అబ్రాహాము యొక్క స్పందన ఎంతటి తగినదిగా కనబడుతున్నప్పటికీ, అంతర్యామియైన దేవునికి ఒక ఉద్దేశము మరియు ప్రణాళికలు ఉన్నాయి - కేవలము ఇస్సాకు మరియు తన సంతానము కొరకేగాక ఇష్మాయేలు మరియు అతని సంతానము కొరకు కూడా. అబ్రాహాము కేవలము ఇశ్రాయేలు జనమునకు తండ్రి అగుటకు మాత్రమేగాక “జనములకు తండ్రి”గా అగుటకు నియమింపబడియున్నాడు (ఆది. 17:5). ఈ వాగ్దానముపై ఆధారపడే అబ్రాహాము యొక్క పేరు “అబ్రాము” (“ఎత్తబడిన తండ్రి”) నుండి “అబ్రాహాము” (“జనములకు తండ్రి”)గా పేరు మారింది.

అబ్రాహాము తొంబైతొమ్మిది సంవత్సరముల వయసుగలవాడై యున్నప్పుడు ఈ పేరు మార్పిడి జరిగింది. ఈ సందర్భములో, దేవునిచే ఈయన దర్శించబడి వచ్చే సంవత్సరము ఇదే సమయమునకు అప్పటికే ఎనభై తొమ్మిది యేండ్లు వయసుగల శారా కుమారుని కంటుంది అని చెప్పబడ్డాడు. నమ్మలేక “అబ్రాహాము సాగిలపడి నవ్వి,” “ఇష్మాయేలు నీ సన్నిధిలో బ్రదుక ననుగ్రహించుము” అని అన్నాడు (ఆది. 17:17, 18). దేవుడు ఇష్మాయేలు విషయములో కొంత దృష్టితోనే ఉన్నాడు, ఎందుకంటే “ఇష్మాయేలును గూర్చి నీవు చేసిన మనవి నేను వింటిని. ఇదిగో నేనతనిని ఆశీర్వదించి అతనికి సంతానాభివృద్ధి కలుగజేసి అత్యధికముగా అతని విస్తరింపజేసెదను; అతడు పండ్రెండు రాజులను కనును; అతని గొప్ప జనముగా చేసెదను” అని దేవుడు అన్నాడు (ఆది. 17:20).

ఈ సమయములోనే, దేవుడు “ఈ చిన్నవాని [ఇష్మాయేలు]బట్టియు నీ దాసిని [హాగరు]బట్టియు నీవు దుఃఖపడవద్దు; శారా నీతో చెప్పు ప్రతి విషయములో ఆమె మాట వినుము; ఇస్సాకువలన అయినదియే నీ సంతానమనబడును” అని అబ్రాహామునకు హెచ్చరించాడు (ఆది. 21:12). అబ్రాహాము దేవునికి విధేయుడై హాగరు

మరియు ఇష్మాయేలును పంపివేసాడు (ఆది. 21:14). ఈ క్రియ ఇస్సాకు యొక్క సంరక్షణ విషయమై శారాకు మరింత ఊతనిచ్చి అబ్రాహాము స్వాస్థ్యమునకు ఇస్సాకును ఏకైక "వారసుని"గా స్థాపించింది (ఆది. 24:36; 25:5, 6). ఇష్మాయేలు ఎన్నటికి కూడా అతనితో కలిసి వారసుడు కాలేడు.

గలతీయలోని క్రైస్తవులకు ఈ మాదిరి ఎట్టి సత్యమును తెలుపుతుందో కదా? (ఇష్మాయేలుచే సూచించబడే) శరీరానుసారమైన యూదులు దేవుని రాజ్యములో పాలు పొందలేరు. కానీ, క్రొత్తనిబంధన క్రింద ఏకైక వారసత్వము కేవలము (ఇస్సాకుచే సూచించబడే) ఆత్మమూలముగా జన్మించిన *క్రైస్తవులకు* మాత్రమే దొరుకుతుంది. Robert L. Johnson ఆలోచన ప్రకారముగా, "ఈ స్వాస్థ్యము అబ్రాహాము యొక్క ఆత్మీయ సంతానమునకు మాత్రమే చెల్లుతుంది. శరీరమునకు మరియు ఆత్మకు, బంధకమునకు [మరియు] స్వాతంత్రమునకు మధ్య ఎటువంటి ఒప్పుకోలు ఉండదు. ధర్మశాస్త్రము మరియు సువార్త ఈ రెండూ సహజీవనము చేయలేవు."[52]

**వచనము 31. కాగా సహోదరులారా, మనము స్వతంత్రురాలి కుమారులమే గాని దాసి కుమారులము కాము** అని చెప్తూ పౌలు ముగించాడు. క్రైస్తవులు సీనాయి నిబంధనకు, అంటే ధర్మశాస్త్రమునకు కుమారులు కారు అని పౌలు ఉద్ఘాటిస్తున్నాడు. ఈ సంగతిని పౌలు చెప్పడం ఇది మొదటిసారి కాదు, లేదా ఇది ఆఖరు పర్యాయము కూడా కాదు. ధర్మశాస్త్రమునకు అంటిపెట్టబడి ఉండుట వలన వచ్చే దుర్భరమైన పర్యావసానాలను గూర్చి అనేకమైన ఇతర వ్యాఖ్యలు కూడా చేసాడు:

యూదావాదులు బోధించుచున్నది "భిన్నమైన సువార్త" (1:6), "మరియొక సువార్త" (1:7).

సహోదరుల ముందు పేతురుతో పౌలు, "నీతి ధర్మశాస్త్రమువలననైతే ఆ పక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ ప్రయోజనమే" అన్నాడు (2:21).

"ధర్మశాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు" (3:10).

"విశ్వాసము వెల్లడికాకమునుపు . . . మనము ధర్మశాస్త్రమునకు లోబడినవారమైతిమి. . . . అయితే విశ్వాసము వెల్లడియాయెను గనుక ఇక బాలశిక్షకుని క్రింద ఉండము" (3:23-25).

"అటువలె మనమును బాలురమై యున్నప్పుడు లోకసంబంధమైన మూలపాఠములకు లోబడి దాసులమై యుంటిమి; అయితే కాలము సంపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; . . . ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను" (4:3-5).

"కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవునిద్వారా వారసుడవే" (4:7).

"ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా

చేసియున్నాడు . . . మరల దాస్యమను కాడిక్రింద చిక్కుకొనకుడి" (5:1).

ఎవరైనా "ధర్మశాస్త్రమువలన నీతిమంతులని తీర్చబడాలని" అనుకుంటే అట్టివాడు "క్రీస్తులోనుండి బొత్తిగా వేరుచేయబడి" మరియు "కృపలోనుండి తొలగిపోయి యున్నారు" (5:4).

"మీరు ఆత్మచేత నడిపింపబడినయెడల ధర్మశాస్త్రమునకు లోబడినవారు కారు" (5:18).

మనము "*ఒక* దాసి కుమారులము కాము కాని *ఏకైక* స్వతంత్రురాలి కుమారులము" అని పౌలు చెప్పాడు (ఉద్ఘాటన జోడించబడినది). గ్రీకు వాక్యములో వలే, "దాసి" అనే మాటకు ముందు NASBలో ఖచ్చితమైన ధాతువు ("ఏకైక") అనేది ఏమీ లేదు; కానీ "స్వతంత్రురాలు" అనే మాట ముందు మాత్రము ఒకటి ఉంది. మొదటి సందర్భములో రకము లేదా నాణ్యత అనే ఆలోచన తెలియజేయబడుతుంది, కాని రెండవదానిలో మాత్రము గుర్తింపు వ్యక్తపరచబడింది. వేరొక మాటలలో చెప్పాలంటే, క్రైస్తవులు "దాసిగానున్న *ఏ ఒక్క* స్త్రీకి కూడా పిల్లలుకారు, కాని స్వతంత్రురాలైన *ఆమెకు* (శారా) పిల్లలు." పౌలు యొక్క పదముల అమరిక హాగరును తక్కువస్థాయిగలదిగా చేసి హోదాలోను మరియు స్థాయిలోని శారాను పైకెత్తుతుంది.[53]

ఈ అలంకార రూపకము యొక్క అర్థము ఈ రెండు నిబంధనలకు మధ్య చేయగలిగే వ్యత్యాసముపై ఆధారపడి ఉంటుంది. క్రైస్తవులుగా, దేవుని కుమారులము మన మూలాన్ని కాని లేదా మన దత్తతను కాని ధర్మశాస్త్రమునకు ఆపాదించలేము. క్రీస్తులో, యూదుడని లేదా అన్యుడని, సున్నతిపొందినవాడని లేదా సున్నతిపొందనివాడని, బానిసయని లేదా స్వతంత్రుడని ఎట్టి వ్యత్యాసము లేదు.[54] క్రీస్తులో ఉన్నవారు ధర్మశాస్త్రము అనబడే విరువబడజాలని కాడిక్రింద ఎంతమాత్రమును లేరు (5:1), శిక్షావిధి నుండి విముక్తి పొంది (రోమా. 8:1, 2), ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి కూడా విడుదల పొందియున్నారు (గలతీ. 3:13). గొఱ్ఱెపిల్ల రక్తముచే కొనబడినవారందరూ ఇప్పుడు దేవుడు విమోచించినవారు మరియు తమలో నివసిస్తున్న దేవుని ఆత్మని కలిగియున్నవారు.

"రక్షణ యూదులలో నుండియే కలుగుతుంది" అని యేసు సమరియ స్త్రీతో చెప్పాడు (యోహాను 4:22). అయినప్పటికీ, యూదులనుండి, యూదా మతము నుండి, లేదా ధర్మశాస్త్రము నుండి మరేవిధమైన రక్షణ శక్తి వస్తుందా అనేది ఈ మాట అర్థము కాదు. కానీ, ఈ లోకములోనికి రక్షకుని తీసుకొనిరావడానికి దేవుడు ఇశ్రాయేలును ఒక సాధనముగా వాడుకున్నాడు. రక్షణ అనేది కేవలము యేసులో మాత్రమే కనుగొనబడుతుంది. ధర్మశాస్త్రము నిత్యజీవమును గూర్చి సాక్ష్యమిచ్చింది, కాని ఆ జీవమును అది ఇవ్వలేదు; ఎందుకంటే ఆ జీవము కేవలము క్రీస్తులో మాత్రమే దొరుకుతుంది.[55]

# అన్వయము

## పౌలు యొక్క తీక్ష్ణమైన విన్నపము (4:1-20)

4వ అధ్యాయములో పౌలు ధర్మశాస్త్రమును అనుసరించుట కంటే క్రీస్తులో విశ్వాసమును కలిగి ఉండడము యొక్క గొప్పతనమును గూర్చి తన చర్చలో ప్రస్తావించి యుండగా, ఈ అవసరమైన సత్యాన్ని చదవరులు అంగీకరించునట్లు అనేకమైన వ్యూహములను పౌలు ప్రయోగించాడు. హేతువాదము, భావోద్వేగము మరియు అలంకార రూపకములను ప్రయోగించుట ద్వారా, గలతీయలోని క్రైస్తవులు తమ పరిస్థితులను ఒకసారి పరిశీలన చేసికొని తమ జీవితములను మార్చుకోవలని వారిని బ్రతిమాలాడు. ధర్మశాస్త్రము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటకు చూడకుండా పూర్తిగా యేసుపై ఆధారపడాలని వారిని కోరాడు.

*కుమారులుగా వారు దత్తత చేయబడినారు గనుక ఆయన సంతోషించాడు* (4:1-7). 3వ అధ్యాయము యొక్క అలంకారమును కొనసాగిస్తూ, "తండ్రిచేత నిర్ణయింపబడిన దినము వచ్చువరకు అతడు సంరక్షకుల యొక్కయు గృహనిర్వాహకులయొక్కయు ఆధీనములో ఉండే" ఒక బాలునితో యూదా మతాన్ని పోల్చాడు (4:2). ప్రయోగాత్మకంగా చూస్తే, ఈ బాలుడు "బాలుడైయున్నంతకాలము అతనికిని దాసునికిని ఏ భేదమును లేదు" (4:1). కానీ, పరలోక తండ్రిచే నియమింపబడిన దినము వచ్చినది, మరియు "ధర్మశాస్త్రమునకు లోబడినవారిని విడిపించుటకు" తన కుమారుని ఈ లోకములోనికి పంపాడు (4:4, 5). యేసుక్రీస్తు ద్వారా చేకూరిన విమోచన ఫలితము కుమారత్వము - యూదులకు మరియు అన్యులకు కూడా కలిపి (4:4-6). "కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవునిద్వారా వారసుడవు" అని ఉద్ఘాటనతో చెప్తూ తన ఆలోచనను ముగించాడు (4:7).

*అతను వారి తిరోగమనం గురించి విలపించాడు* (4:8-11). గలతీయలో పౌలు ప్రకటనద్వారా మార్పుపొందిన వారిలో అనేకులు అన్యులైన విగ్రహారాధికులే. ఈ కారణముచేత, తమ పునఃజీవన విధానమును గూర్చి మాట్లాడేటప్పుడు, వారు "నిజమునకు దేవుళ్లు కానివారికి దాసులై" యుండిరి అని చెప్పాడు (4:8). (క్రీస్తు సిలువవేయబడినవాడుగా వారికి బహిరంగంగా ప్రకటిస్తూ; 3:1) సువార్తను వారికి బోధించినప్పుడు, వారు విశ్వాసముతో స్పందించి బాప్తిస్మము పొంది, "దేవుని కుమారులు"గా మారారు (3:26). వారిని రక్షింపజాలనటువంటి "బలహీనమైనవియు, నిష్ ప్రయోజనమైనవియునైన మూలపాఠములతట్టు" వారు మరలా తిరిగారని (4:9) పౌలు ఎంతగానో కలవరపడ్డాడు. ఈ పరిభాషలో యూదావాదులు అన్యజనులైన క్రైస్తవులపై విధిగా మోపుతున్న (4:10) యూదుల పండుగలను మరియు ఉత్సవ కాలములను పౌలు గౌరవిస్తూనే మాట్లాడాడు. వారికి ప్రకటించు నిమిత్తము తన ప్రాణమును సహితము పణముగా పెట్టిన అపొస్తలుడు వారి పక్షమున ఆయన పడిన ప్రయాస ఏదియు కూడా "వ్యర్థము" కాకూడదని ఆశించాడు (4:11).

*వారిలో మునుపటి ప్రేమ మరలా పునరీకరించబడాలని వారిని కోరాడు* (4:12-20). విశ్వాసములో తమ తండ్రిలా, తన మాదిరిని పోలి నడచుకొనమని పౌలు వారిని అర్థించాడు (4:12). శరీరదౌర్బల్యము కలిగినను, "దేవుని దూతవలెను" మరియు "క్రీస్తుయేసువలెను" తన్ను అంగీకరించి తనకు గలతీయులు మునుపు అందించిన ఘనమైన స్వాగతాన్ని పౌలు జ్ఞాపకము చేసుకున్నాడు (4:13, 14). శక్యమైతే "మీ కన్నులు ఊడబీకి నాకిచ్చివేసి యుందురు" అని వారి పక్షమున సాక్ష్యము చెప్పుచు తనపై వారు చూపిన ప్రేమను గుర్తుచేస్తున్నాడు (4:15). యూదావాదుల యొక్క అబద్ధబోధలను తృణీకరించి క్రీస్తులో తమ ఆనందమును మరియు తనకొరకైన తమ ప్రేమను మరింత నూతనపరచుకొనమని వారిని కోరాడు (4:16-18). తమతో ముఖాముఖిగా మాట్లాడులాగున తన "ఆత్మీయ"మైన పిల్లలతో ఉండాలని ఎంతగానో ఎదురుచూచాడు. వారిలో క్రీస్తు వాస్తవముగా "రూపించబడాలని" ఒక గమనమును కలిగియున్నాడు (4:19, 20).

*క్రీస్తులో తమకున్న స్వాతంత్ర్యమును ఉదాహరించాడు* (4:21-31). యేసుక్రీస్తునందు గలతీయులు పొందుకొనిన స్వాతంత్ర్యమును పౌలు చాలా స్పష్టముగా ఉదాహరించాడు. పాతనిబంధనలో అబ్రాహాము ఇద్దరు కుమారులైన ఇష్మాయేలు మరియు ఇస్సాకులను గూర్చిన ఒక కథపై తన అలంకార రూపకమును ఆధారము చేసుకున్నాడు. ఇష్మాయేలు "దాసియైన" హాగరు ద్వారా అబ్రాహామునకు జన్మించిన కుమారుడు. ఈమె సీనాయి కొండపై మోషేకు ఇవ్వబడిన నిబంధనకు మరియు ఈ భూసంబంధమైన యెరూషలేమునకు ప్రతినిధిగా ఉంది. దీనికి విరుద్ధముగా, "స్వతంత్రురాలైన" శారా అను తన భార్యకు జన్మించినవాడు అబ్రాహాము కుమారుడైన ఇస్సాకు. ఈమె క్రీస్తు ద్వారా స్థిరపరచబడిన క్రొత్తనిబంధనకు మరియు పైనున్న యెరూషలేమునకు ప్రతినిధిగా ఉంది (4:21-27).

ఇష్మాయేలువలే యూదులు సహజమైన పద్ధతిలోనే జన్మించారు. కానీ, గలతీయలోని క్రైస్తవులు "వాగ్దాన పుత్రులు" అగుట వలన (4:28) వారు "ఇస్సాకును పోలినవారిగా" ఉన్నారు. కుమారుడిని అనుగ్రహిస్తాను అని దేవుడు అబ్రాహాము శారాలకు చేసిన వాగ్దానమును, వారు చాల వృద్ధులైనప్పటికి మరియు ఆమె గొడ్రాలుగా ఉన్నప్పటికీ, దేవుడు నెరవేర్చాడు. తన సంతానము (అంటే, క్రీస్తు) ద్వారా సకల జనములను ఆశీర్వదిస్తానని దేవుడు అబ్రాహామునకు చేసిన వాగ్దానమునకు నెరవేర్పుగా క్రైస్తవుల యొక్క నూతన, ఆత్మీయ జన్మము సంక్రమిచింది.

ఇష్మాయేలు ఇస్సాకును హింసించినట్లుగానే, విశ్వసించని యూదులు కూడా సంఘమును హింసించారు. హాగరు మరియు ఇష్మాయేలును బయటకు త్రోలివేయమని శారా అబ్రాహామును బలవంతము చేసింది; దాసియొక్క కుమారుడు ఇస్సాకుతో సమానముగా స్వాస్థ్యములో పాలుపొందలేడు. గలతీయులు తమ మధ్యలోనున్న యూదావాదులను త్రోలివేయవలసినవారై యున్నారు (4:29-31).

**"మూలపాఠములు" (4:3, 9)**

4వ అధ్యాయములో రెండు పర్యాయములు, పౌలు “మూలపాఠములను” గూర్చి ప్రస్తావిస్తున్నాడు. మొదటి ప్రస్తావనలో, ఈ పదము యూదులు బందీలుగా ఉన్న ధర్మశాస్త్రమును సూచిస్తుంది. రెండవ ప్రస్తావనలో దానికి ద్వంద్వ అర్థముగా అన్యజనులు కూడా ఉన్నారు. “తిరుగుటనేల” అనే పదము “మూలపాఠములను” (గలతీయులు ఒకానొక కాలములో చేసిన) అన్యదేవతల విగ్రహారాధనకు మరియు (యూదావాదుల ప్రభావము వలన ప్రస్తుతము వారు హత్తుకొనియున్న) ధర్మశాస్త్రమునకు ముడిపెడుతుంది. వీటిలో దేనికి కూడా వారిని రక్షించే శక్తి లేదు.

క్రీస్తు వచ్చు సమయము వరకు నడిపించుటకు ధర్మశాస్త్రము అనునది ఒక అవసరమైన మార్గదర్శకముగా ఉండేది. సంగ్రహమైన ఆలోచనలను అర్థము చేసికొనుటకు ఒక బిడ్డకు ప్రత్యక్షమైన సహాయం అవసరము. మన పిల్లలకు బోధించుటకు మనము తరచు దృశ్యమైన పరికరాలను ఉపయోగిస్తాము. ఇశ్రాయేలీయులు చిన్నతనములో ఉన్నప్పుడు వారితో మాట్లాడుటకు దేవుడు కనిపించే చిత్రాలను మరియు ప్రదర్శనా ఉపమానాలను ఉపయోగించెను. ప్రాథమిక సాధనాలు మరియు అభ్యాసన యొక్క పదజాలము పొందుటకు నేటి పిల్లలు “ప్రాథమిక పాఠశాలకు” వెళుతున్నారు: వారు చదువుట, గణిత మరియు ఇతర వాటిలో నైపుణ్యాన్ని పొందుటకు ముందు వారు వర్ణమాల మరియు సంఖ్యలను నేర్చుకోవాలి. ఈ ప్రధానమైనవి లేకుండా, విద్య యొక్క ప్రక్రియ మొత్తం అసాధ్యము, ఒకసారి ఒక బిడ్డ ఈ నియమాలను గ్రహిస్తే, అతడు “మాధ్యమిక విద్యకు” వెళ్లగలడు. అదే విధంగా, ధర్మశాస్త్రం దాని ఉద్దేశమును నెరవేర్చింది; కానీ, క్రీస్తు వచ్చిన తరువాత, దానికి తిరగవలసిన ఎటువంటి కారణము లేదు.

## విమోచకుడైన, యేసు (4:4, 5)

4:4, 5లో, “అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; అయన స్త్రీయందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారినివిమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను”, అని పౌలు వ్రాసెను. పాప బంధకములో నుండి మానవుని విమోచించుటకు దేవుడు ఆయన కుమారుని, సరైన సమయములో, భూమి మీదకు పంపెను అని ఈ పదాలు నొక్కి చెబుతున్నాయి (యోహాను. 8:31-36 చూడండి). హెబ్రీ పత్రిక యొక్క రచయిత ఈ ఆలోచనను ఈ క్రింది పదాలలో వ్యక్తీకరించాడు:

> కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణముయొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయముచేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయనకూడ రక్తమాంసములలో పాలివాడాయెను (హెబ్రీ. 2:14, 15).

> కాబట్టి, ఆయన ఈ లోకమందు ప్రవేశించునప్పుడు ఈలాగు చెప్పుచున్నాడు, “బలియు అర్పణయు నీవు కోరలేదుగాని నాకొక శరీరమును అమర్చితివి” (హెబ్రీ.

10:5).

యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుటచేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము (హెబ్రీ. 10:10).

మానవుని విమోచనను ప్రభావితం చేయుటకు యేసు శరీరంలో చనిపోవలెను అనునది, దీనినుండి మరియు ఇతర వాక్యభాగముల నుండి స్పష్టమవుతున్నది.[56] ఇది దేవుని "నిత్య సంకల్పము" యొక్క నెరవేర్పు (ఎఫెసీ. 3:11). అయినప్పటికీ, గెత్సెమనెలో ఆయన భావోద్వేగ సంక్షోభాన్ని ధ్యానించుటకు అది హృదయ వేదనను కలిగిస్తుంది. ఆయన గమ్యమును తెలుసుకుని ఆయన పోరాడాడు, కానీ అదే సమయములో అయన దేవునితో ఏమి అసాధ్యము కాదని తెలుసుకొనెను. "సాధ్యమైతే ఆ గడియ ఆయనను దాటిపోవలెను," అని ఆయన తీవ్రముగా ప్రార్థించెను. "నాయనా తండ్రీ, నీకు సమస్తము సాధ్యము; ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగించుము; అయినను నా ఇష్టప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్ము," అని ఆయన ఏడ్చెను (మార్కు 14:36). ఆయన వేదనపడి మరింత ఆతురముగా ప్రార్థన చేయగా ఆయన చెమట, నేల పడుచున్న గొప్ప రక్త బిందువువలె ఆయెను (లూకా 22:44).

తండ్రి చిత్తము చేయుటకు యేసు కోరుకొనెను మరియు అలా చేయడం ద్వారా కూడా పోషించబడెను (యోహాను. 4:31-34) ఇంకా, తండ్రికి విరుద్ధముగా ఆయన చిత్తం ఇక్కడ పరీక్షించబడినట్లు, ఏ ఇతర సందర్భములో లేదు. ఆయన ఎవరో మరియు ఏమిటో అనుదానిలో చాలా భాగముగా మారిన ఈ శరీరంలో జీవించి, ఆయనకు ఏమి సంభవించబోతున్నదో అనుదాని గూర్చి ఆయన కోరుకోలేదు. దేవునిగా, యేసు ఆయన చిత్తమును దేవునితో ఐక్యపరచుటలో ఆనందముగా ఉండెను; కానీ, మానవునిగా, ఆయన యొక్క మానవ స్వభావాన్ని గూర్చిన ప్రతీది దేవుని చిత్తమే అని అయన తెలుసుకొనిన దానినుండి కొంత తప్పించుకొనుట కొరకు ఏడ్చెను. గెత్సెమనెలో ఆయన యొక్క తండ్రి కొరకు తన స్వంత చిత్తాన్ని త్యాగము చేసుకొని ఆయన జీవితంలో మహోన్నతమైన విజయాన్ని పొందాడు: "అయినను నా ఇష్టప్రకారము కాదు నీ చిత్తప్రకారమే కానిమ్ము అనెను" (మార్కు 14:36). ఇక్కడ, మానవ రూపములో ఉన్న, దేవుని కుమారుడు "తాను అనుభవించిన విషయాలలో నుండి విధేయతను నేర్చుకొనెను." ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను (హెబ్రీ. 5:8, 9).

## వేదికను ఏర్పాటుచేయుట (4:4, 5)[57]

లేఖనాలను ఆలోచనాపూర్వకముగా చదివే చదువరికి, అబ్రాహాము సంతతి అనుభవించిన పరీక్షలు తరచూ బాధాకరమైనవిగా, కొన్నిసార్లు విపత్తు కలిగించేవిగా కూడా అనిపించవచ్చు; కానీదేవుని బోధనలో, అన్నింటికీ ఉద్దేశాలు ఉన్నాయి. ఐగుప్తు బానిసత్వములో ఇశ్రాయేలు దేశపు పుట్టుక, అరణ్య ప్రవాహాల సమయములో దాని దుఃఖకరమైన, విశ్వాస రహిత చరిత్రకు దారితీసింది. న్యాయాధిపతుల అధ్వర్యంలో దాని

నిర్ణీత కాలం ప్రారంభ రాజుల స్వర్ణ యుగానికి దారితీసింది. అసిరియాకు మరియు బబులోనుకు అది చెదిరిపోయిన తరువాత చాలామంది రాజుల ఆధ్వర్యంలో ఇశ్రాయేలు దేవుడు లేనిదానిగా ఉన్నది మరియు జెరుబ్బాబెలు, ఎజ్రా, నెహెమ్యా ఆధ్వర్యంలో ఆనందం స్వజాతికి తిరిగి వచ్చింది. అలెగ్జాండర్ ద గ్రేట్ పాలనలోని మాసిడోనియుల విజయం (మరియు సాంస్కృతిక, భాషా, మతపరమైన మార్పులు ఏర్పడినాయి) సిరియా, ఐగుప్తు రాజుల ఎదుట అనుభవించిన శ్రమలకు కారణమయ్యింది. అద్భుతమైన, కానీ చాలా స్వల్పకాలం ఉన్న, మకాబీయుల క్రింది ఉన్న స్వాతంత్ర్య కాలం కన్నా ముందు పోంపీ మరియు రోమీయులచే ఆశాజనకమైన వృత్తి కలదు. సమీప మరియు దూరం నుండి వచ్చిన ప్రజలను కలుపుటకు తెచ్చిన, ఈ విప్లవాత్మక మార్పులన్నీ, "ఇశ్రాయేలు యొక్క ఆదరణ" మరియు "యెరూషలేము యొక్క విమోచన" (లూకా. 2:25, 38) కొరకు నమ్మకముగా ఎదురుచూస్తున్న శేషించిన ప్రజలలో ఒక నిరీక్షణను ఉత్పన్నం చేసాయి.

దేవుడు వారితో ఏమి చేయుచున్నాడో అనునది అబ్రాహాము మనుమడైన యాకోబుకు(ఇశ్రాయేలు) గాని ఆయన కొరకు పేరుపెట్టబడిన జాతికి గాని తెలియదు. ఇంకా, ఐగుప్తుకు వెళ్ళిన డెబ్బదిమంది ఒక జాతిగా అగుటకు ముందే, "ఆ మర్మము పూర్వకాలమునుండి దేవునియందు మరుగుపరచబడియున్నది" (ఎఫెసీ. 3:9) అది దేవుని యొక్క నిత్యసంకల్పము చొప్పున ఆకారము తీసుకోవాలని మొదలవుతుంది. ఐగుప్తు ఒక ప్రత్యేక ఉద్దేశము కొరకు ఉపయోగించబడిన విధంగా, ఇతర ఉద్దేశాల కొరకు దేవుడు ఇతర దేశాల వారసత్వాన్ని ఉపయోగించును. అషూరుకు ఇశ్రాయేలు యొక్క ఉత్తర రాజ్యమును, యూదా యొక్క దక్షిణ రాజ్యముతో కూడా బహిష్కరించుట విపరీతమైన దెబ్బ. అయితే, ఈ విషాదకరమైన ఓటమి ఆయన పట్ల ఉన్న అవిధేయతకు మరియు విగ్రహారాధన యొక్క భయంకర పరిణామాలను దేవుని పిల్లలకు బోధించుటలో ఇప్పటికి విఫలీకృతంగానే ఉన్నది. కాబట్టి, యూదా నెబుకద్నెజరు యొక్క విధ్వంసకు గురైనది; యెరూషలేము మరియు దానియొక్క ప్రజలు నశింపబడిరి, మరియు ప్రజలు బబులోను ప్రవాసమునకు కొనిపోబడిరి. ఈ సంఘటనలు యూదులను నిరాశతో నింపివేసాయి, కానీ ఈ సారి చివరకు పాఠమును నేర్చుకొనిరి. వారి మధ్యలో విగ్రహారాధన అను పాపమును గూర్చి మరలా మనము ఎప్పుడూ చదువము.

ప్రవాస సమయములో, దానియేలు నాలుగు రాజ్యాలను గూర్చి విశేషమైన వివరాలగా ప్రవచించాడు-బబులోను, మాది-పారసీక, మాసిదోనియా మరియు రోమా- మరియు ఒక్కొక్కదానియొక్క విలక్షణమైన పాత్ర కాలము సంపూర్ణతకు మరియు మెస్సీయ యొక్క రాకకు దశను ఏర్పాటు చేయుచున్నది (దాని. 2:26-45). మొదటి రాజ్యమైన, బబులోను యెరూషలేములో ఉన్న మందిరమును నాశనము చేసినందున, యూదా ప్రవాసీయులు సమాజ మందిరాలలో కూడుకొనుట ప్రారంభించిరి. ఈ క్రొత్త స్థాపన ద్వార, మధ్యధరా సముద్రమంతట మరియు దాని హద్దులు దాటి కూడా దేవుని వాక్యం సంరక్షించబడింది. సాంప్రదాయం ప్రకారం, ఆరాధనకు పదిమంది యూదా పురుషులు కూడిన ఏ స్థలమందైనా, లేఖనములు చదువబడేవి మరియు వారి జ్ఞానం

విదేశాలకు వ్యాపించేది. సమాజ మందిరం యూదుల జీవన విధానాన్ని మాత్రమే సంరక్షించలేదు గాని దాని నియమాలకు మరియు దాని నైతిక ప్రమాణాలకు ఆకర్షింపబడిన అన్యమతస్థుల జీవితాలను కూడా తాకింది.

దానియేలుచే ప్రవచింపబడిన రెండవ రాజ్యము ఎవరనగా మాదీయులు మరియు పారసీకులు. దానియేలు 5:30, 31లో మార్పు వివరించబడింది: “ఆ రాత్రియందే కల్దీయుల రాజగు బెల్షస్సరు హతుడాయెను. మాదీయుడగు దర్యావేషు అరువది రెండు సంవత్సరముల వాడై సింహాసమునెక్కెను.”

మాదీయులు మరియు పారసీకులు సంబంధముగలవారు మరియు మిత్రులు, అది దానియేలు 8:20 నుండి స్పష్టమవుతున్నది: “నీవు చూచిన రెండు కొమ్ములుగల ఆ పొట్టేలున్నదే, అది మాదీయులయొక్కయు పారసీకుల యొక్కయు రాజులను సూచించుచున్నది.” యూదుల యొక్క చరిత్రలో పారసీకులు వహించిన ముఖ్యమైన పాత్ర కోరేషు యొక్క శాసనంలో ఉంది, అది వారి స్వస్థలానికి వెళ్ళుటకు మరియు యెరషలేములో మందిరమును పునర్నిర్మించుకొనుటకు వారిని విడిపించింది (ఎజ్రా. 1:1, 2).

దానియేలుచే అంచనా వేయబడిన మూడవ సామ్రాజ్యం మాసిదోనియా, అతడు దానిని “గ్రేకు సామ్రాజ్యముగా” సూచించాడు; అది ఒక “బొచ్చుకలిగిన మేకపోతుగా” వర్ణించబడింది, అది మాదీయుల మరియు పారసీకుల రాజులను సూచించు రెండు-కొమ్ములుగల పొట్టేలును తారాగణం చేస్తుంది (దానియేలు 8:21). ఫిలిప్పు II యొక్క సమయము వరకు, గ్రీకు గోత్రముల యొక్క చరిత్రలో మాసిదోనియా సాపేక్షంగా అతి తక్కువ పాత్రను పోషించింది. అయితే, ఈ ఫిలిప్పు చాలా చురుకైన రాజకీయవేత్త మరియు భయములేని సైనిక కమాండర్. అతడు మొదట తన స్వదేశియులను ఒక శక్తివంతమైన సైనిక దళంలో కలిపెను మరియు దక్షిణాన తన గ్రీకు బంధువులను జయించాడు. ఫిలిప్పు అలెగ్జాండర్ అను చిన్న కుమారునికి జన్మనిచాడు, మరియు బాలునికి అందుబాటులో ఉత్తమ శిక్షకుడు ఉండునట్లు చూచుకొన్నాడు, అతడు అతి ప్రసిద్ధ తత్వవేత్త అయిన అరిస్టాటిల్. తద్వారా అతడు బాలునికి ఉత్తమ విద్యను హామీ ఇచ్చాడు. అతని నిర్లక్ష్యపు స్వభావాన్ని మరియు చెడు ప్రవర్తన కారణంగా కొన్నిసార్లు “అనాగరిక ఫిలిప్పు” అని పిలువబడేవాడు ఫిలిప్పు ఏథెన్సు యొక్క సుసంపన్నమైన సంస్కృతి ద్వారా ఆకట్టుకొని అతని న్యాయస్థానంలోనికి తన కాలంలోని గొప్ప సాహిత్య వ్యక్తులను ఆహ్వానించాడు. ఈ మనుష్యుని గూర్చి మరింత ఎక్కువ చెప్పడ్డాయి, కానీ తన కాలంలో అత్యంత శక్తివంతమైన సైనిక యంత్రాంగాన్ని కలిపి ఉంచడంలో ముఖ్య పాత్ర కలిగి ఉంది. తన హత్య తరువాత, ఈ యంత్రాగం తనతో పోల్చదగని మరింత ప్రసిద్ధ కుమారుని చేతిలోనికి వచ్చింది, అతడు “అలెగ్జాండర్ ది గ్రేట్” అని పిలువబడ్డాడు. ఆ కాలంలో అనియంత్రత గొప్ప శక్తివంతమైనదిగా భావించబడే ఫర్షియా యొక్క భవిష్యత్తు విజేత ఈ అలెగ్జాండర్.

ఇది మెస్సీయ యుగం యొక్క రాక కొరకు మార్గం సిద్ధం చేయడానికి సహాయంగా ప్రపంచంలో నాగరికతా మార్పులు తీసుకురావడానికి ఈ యువకుని ఉపయోగించడం దేవుని ప్రణాళికలో భాగం. ఇది జరుగుటకు ముఖ్యమైన మార్గాలలో ఒకటి హెలెనిజం,

గ్రీకు భాష మరియు నాగరికత అభివృద్ధికి వీలు కల్పించడం. అలెగ్జాండర్ యొక్క సైనిక విజయాల కారణంగా ఈ విధమైన జీవనవిధానం వ్యాపించింది. ఈ విజయాల ద్వారా, దాదాపుగా తూర్పు మధ్యధరా మరియు చాలా దూర ప్రాంతాలైన ఇండియా వంటి ప్రాంతాలు ఈ గొప్ప యువకుని యొక్క ప్రభావాన్ని అనుభవించాయి. హీబ్రూ లేఖనాలు గ్రీకు భాషలోనికి అనువదించబడ్డాయి (స్పష్టంగా అలెగ్జాండ్రియా, ఈజిప్టులో అతని పేరును కలిగి ఉంది[58]) మరియు కొయినే యొక్క అభివృద్ధి (సాధారణ) గ్రీకుభాషలోనికి అనువదించబడిన ఆ లేఖనాలు పరోక్షంగా అలెగ్జాండర్కు ఆపాదించబడ్డాయి. హెతెన్ ప్రపంచం మాత్రమే కాదు, ఈ ప్రాంతములలోని యూదుల సమాజమందిరాలలో ఈ కొయినే గ్రీకు వినియోగంలోనికి వచ్చాయి, అవి తరువాత సువార్త యొక్క మరియు క్రొత్త నిబంధన యొక్క ఇతర రచనల యొక్క అసలైన భాషగా ఉపయోగించబడింది.

అలెగ్జాండర్ యొక్క వ్యక్తిగత శిక్షకుడుగా అరిస్టాటిల్ పాత్ర హెలెనిజం అభివృద్ధిలో ఒక అసాధారణ అంశం. గొప్ప తత్వవేత్త అలెగ్జాండర్ కు “రాజరికము” మరియు “కాలనీలు” అను శీర్షికలు గల రెండు వ్యాసాలు వ్రాసాడు. ఇది గమనించాలి, మాసిదోనియన్లు, గ్రీకు భాష మాట్లాడుతున్నప్పటికీ, ఎక్కువ గ్రీకు తెగలవలె ప్రజాస్వామ్య రాజకీయ సూత్రాలకు ముడిపడిలేరు. వారు తమ పాలకులను ఎన్నుకున్నారు; కాని, ఒకసారి ఎన్నుకొనబడిన తరువాత, ఆ పాలకులు రాజుల శక్తి మరియు అధికారంతో వ్యవహరించేవారు. అతని తండ్రి ఫిలిప్పు II పాలించినట్లే, అలెగ్జాండర్ అలాగుననే చేసాడు. నిజానికి, అలెగ్జాండర్ లిబియాలోని ఒరేకల్ ఆఫ్ అమ్మోన్ సంప్రదింపు తరువాత, అతడు ఒక దేవునిగా ప్రకటించబడ్డాడు, అతడు తనకు ముందు లేదా వెనుక వచ్చిన ఇతరల కంటే ఒక గొప్ప చక్రవర్తిగా మారాడు. వాస్తవానికి అతడు స్వాధీనము చేసుకున్న తూర్పు ప్రజలుచే అతడు ఆరాధించబడేవాడు.

మధ్యధరా పరివాహిక ప్రాంతంలో ఇతర ప్రజలు ఎవరు నిర్మించనట్లుగా గ్రీకులు ఎన్నో కాలనీలు నిర్మించారు. క్రీ.శ. ఎనిమిదవ శతాబ్దము ప్రారంభములో, వారు తరువాత మూడు వందల సంవత్సరాలుగా వలసరావడం కొనసాగించారు, అన్నీ ఈ గొప్ప నీటి తీర పరిసర ప్రాంతాలు (ఫ్రాన్స్, ఇటలీ, దక్షణాఫ్రికా, మరియు ఆసియా ప్రాంతాలలో). వారు ఈ ప్రాంతము యొక్క అనేక దీవులలో కూడా కాలనీలను స్థాపించారు. ఒక పురాతన రచయత, వాస్తవానికి, ఈ తీర ప్రాంతాలలోని గ్రీకుల నివాసాలను ఒక చెరువు చుట్టూచేరే కప్పలతో పోల్చాడు.[59] అరిస్టాటిల్ మరియు అలెగ్జాండర్, తన శిష్యులకు, కాలనీల యొక్క ఉపయోగం మరియు శక్తి గురించి బాగా తెలుసు, వాణిజ్య మరియు రాజకీయ కారణాల కొరకే గాక, గ్రీకు భాష మరియు సంస్కృతి విస్తరింపజేయుటకు. అలెగ్జాండర్ విజయాలను సాధించిన ప్రతిచోటా, నగరాలలో అతడు జిమ్నాసియం, థియేటర్,ఒడేమ్, మరియు కౌన్సిల్ చాంబర్ వంటి గ్రీకు సంప్రదాయ సంస్థలను విలీనం చేసాడు. ఈ కాలనీలు గ్రీకీకరణ అని పిలువబడే గొప్ప సంస్కృతిక మరియు భాషా ప్రక్రియ యొక్క ప్రకాశవంతమైన అంశంగా మారింది. ఇది ఏమాత్రము అనుకోకుండా హఠాత్తుగా జరిగినది కాదు, ఈ విధంగా, తూర్పు ప్రాంతము రక్షణను గూర్చిన మెస్సయ్య సందేశము యొక్క ఆగమనము కొరకు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం నాగరికతగల ప్రపంచమంతట క్రొత్త నిబంధన యొక్క రచనలు

కొయినే గ్రీకు భాషలో పంపిణీ చేయబడ్డాయి, మనము ఇప్పటికి వాటిని కలిగి యున్నాము.

దానియేలు ప్రవచించిన నాలుగవ రాజ్యం రోమా సామ్రాజ్యం. అగస్టస్ సీజర్ కాలములో, అతని పాలనలో యేసు జన్మించాడు, ఈ "కాలము పరిపూర్ణత" (4:4, 5) కొరకు ఇతర ముఖ్యమైన సిద్ధపాటు జరిగింది. శతాబ్దాల పూర్వమే ఇటలీ ద్వీపకల్పంలో రోమా గ్రీకులను ఎదుర్కొంది, మరియు వారి విస్తృత సంస్కృతి ప్రభావాన్ని అప్పటికే అంగీకరించింది. రోమా వాస్తుశిల్పం, కవిత్వం మరియు సాహిత్యం గ్రీకుల అనుకరణతో మొదలైంది. రోమన్లు క్రీ.పూ. 146లో కొరింథును జయించినప్పుడు వాస్తవంగా మొత్తమ నగరం శిధిలాలు తగ్గాయి, వారు తమ సొంత తీరాలకు ఆ కాల యొక్క విలువైన వస్తువులు మంచి శిల్పాలు మాత్రమే కాక, ఆ నగరాల ప్రముకతకు అద్దాలుగా తీసుకేల్లారు (1 కొరింథీ. 13:12). వారు ప్రసిద్ధిచెందిన కొరింథీ కాంస్యతో తయారుచేసిన వాటిని, చాలా మంది బానిసలను తీసుకెళ్లారు. ఈ బానిసలు వారి కుమారులకు గ్రీకు భాషా నైపుణ్యాన్ని సులభతరం చేయడానికి సహాయ ఉపాధ్యాయులుగా ఉపయోగించుకొనే పురుషులు.[60]

రోమా సామ్రాజ్యం, ఒక్కసారిగా మధ్యధరా ప్రపంచం మీద ప్రధాన శక్తిగా మారింది, రోమా హెలెనిజం ప్రయోజనాల కన్నా మెస్సీయ రాబోయే పరిస్థుతులకు మరింత కారకమయ్యింది. రోమా రాజ్యం తక్కువ ఆలోచనాపరులు కన్నా ఆచరనాత్మకమైనవారుగలది. దాని దృష్టి ఆచరణాత్మకమైనది. దాని సొంత పౌర యుద్దాలు ముగిసిన తరువాత మరియు ఆక్టవియన్ (కైసరు ఔగుస్తు అని పేరుగల; లూకా 2:1) చేతిలో అధికారం ఏకీకృతం చేయబడింది, రోమా యొక్క సైనిక దళాలు మధ్యధరా మరియు ఏజియన్ సముద్రాలలో సముద్ర దొంగలను తుడిచిపెట్టి, ఈ జలాల సరిహద్దులుగా ఉన్న అన్ని ప్రాంతాల మీద రోమా యొక్క నియంత్రణను విస్తరించింది, మరియు *Pax Augusta*, లేదా అగస్టన్ శాంతి అని పిలువబడే సుదీర్ఘ మరియు నిరంతర కాలాన్ని ప్రారంభించారు. అగస్టస్ పాలనలో సామ్రాజ్యం యొక్క ఒక మారుమూలలో ఒక చిన్న పట్టణంలో "సమాధాన అధిపతి" జన్మించాడు, మధ్యధరా సముద్ర తూర్పు తీరం నుండి అంత దూరం కాదు.

మానవ చరిత్రలో ఈ దైవమానవుడు మరియు విమోచకుడు రావడం కొరకు రోమా స్వర్ణయుగము కంటే మరింత ఆదర్శమైన సమయం ఉంటుందా? (1) సామ్రాజ్యం యొక్క వాణిజ్య ప్రయాణానికి గొప్ప అవకాశాలను కల్పించింది, సముద్రంలో వాణిజ్య ఓడల మీద లేదా భూమిపై మంచి ఇంజనీర్లు నిర్మించిన రహదారి వ్యవస్థ ద్వారా. (2) వివిధ ప్రాంతాలలో వేర్వేరు భాషలు మరియు మండలికాలు ఉన్నప్పటికీ, సామ్రాజ్యం గ్రీకు భాషని సంభాషణకు ఒక సాధారణమైన భాషగా ఉపయోగించబడింది. (3) రోమా పౌరసత్వం దానిని కొనుగోలు చేయగలిగేవారికి ఇవ్వబడుతుంది, మరియు ఇతరులు దానిని పొందుకొనేందుకు అనుకూలంగా ఉండేవారు (అపొ. 22:27, 28 చూడండి). (4) రోమన్ల చట్టాలు ఆధునికమైనవి, ట్రయల్స్ మరియు అప్పీళ్ల వ్యవస్థను కలిగి ఉంటుంది (అపొ. 25:11, 12 చూడండి). (5) రోమన్లు తన ఆధిపత్యంలో ఉన్న ప్రాంతాలలో స్థానిక సంస్కృతులు మరియు మతాలపట్ల సహనం కలిగి ఉన్నారు,

సాధారణంగా తమ సొంత స్థానిక పాలకులను లేదా క్లయింట్ రాజులును ప్రజలు ఎన్నుకొనే విధానమును అనుమతించుట లేదా అనుకూలంగా ఉండేవారు. దావీదు కుమారుని రాక కోసం వేదికను ఏర్పరుస్తున్న ఈ కారకాలు అన్నింటికంటే దేవుడు తనకు తానుగా తీసుకువచ్చిన స్పష్టమైన దీవెనలు అని ఎవరికీ తెలియదు.

యేసు శిష్యుల అంతర్గత మండలికి కూడా యేసు యొక్క అదృశ్య, ఆద్యాత్మిక రాజ్య స్వభావము అర్థంచేసుకోలేకపోయారు. యూదులు- మానవ సంప్రదాయాల యొక్క శిథిలాలలో ఇరుక్కొని ఉన్న శాస్త్రులు మరియు పరిసయ్యులు కూడా-"కాలము యొక్క పరిపూర్ణత" వారి మీద ఉందనే వాస్తవాన్ని ఎలా గ్రహించగలిగారు? మెస్సయ్య కాలము వచ్చిందని మరియు దేవుని రాజ్యం ఇప్పటికే నజరేయుడైన యేసులో ఉంది అని వారు ఎలా గ్రహించగలరు (లూకా 17:21)? "ప్రభువు మార్గము సిద్ధపరచుటకు" (మార్కు 1:3; NIV) ఈ మార్పులన్నిటిని దేవుని చేతిలోకి తీసుకువచ్చినట్లు వారు ఎలా ఊహించి ఉండవచ్చు?

## కుమారత్వం యొక్క దీవెనలు (4:6, 7)

క్రీస్తులో క్రైస్తవుల యొక్క స్థాయిని గూర్చి పౌలు చర్చించినట్లు, ఈ పునర్నిర్ధారించే సత్యాన్ని తెలిపాడు: "మీరు కుమారులై యున్నందున నాయనా తండ్రీ, అని మొర్రపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను" (4:6). అతడు చెప్తూ, మనము కుమారులము గనుక, మనము "దేవుని ద్వారా వారసులము" (4:7).

దేవుడు మనకు అన్నింటికీ మించిన ఊహించుటకు సాధ్యంకాని దివ్యమైన ప్రకాశము మరియు ఆనందము యొక్క జ్ఞానము తెరిచాడు. పేద, మట్టితో చేయబడిన గ్రుడ్డి జీవులమైన మనము ఈ భూమి యొక్క అశాశ్వత ఆకర్షణలతో కట్టబడియున్నాము. లేఖనములు "పరలోకము"ను గూర్చి మాట్లాడుతుంటాయి, అయితే "మహిమ" అని కూడా ఎక్కువగా సూచిస్తాయి. ఇటువంటి భావాలు గ్రహించటానికి మన సామర్థ్యాన్ని మించిపోయాయి. మన దేవుని వలె అనంతమైన ఉన్నతమైన మరియు అత్యున్నతమైన వానిగా ఉండటం మన సహజ అవగాహనకు మించినవి. అయినప్పటికీ, దేవుడు, "మనలో కార్యస్సాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగల దేవుడు" (ఎఫేసీ. 3:20).

దేవుని ఆలోచనలను గూర్చి మన అన్వేషణను విడిచిపెట్టాలా? కచ్చితంగా, ఎఫెసీ. 3:20లో పౌలు చెప్పినది అదికాదు. బహుశా మనం నిజాయితీగా "మనలో పనిచేసే ఈ శక్తి ఏమిటి?" అని మనలను మనం ప్రశ్నించుకొనవచ్చు. ఆ సందర్భంలో, పౌలు యొక్క నేపథ్యం అంతరంగపు ఆత్మ మరియు మన విశ్వాసము ద్వారా మనము పొందిన ఆధ్యాత్మిక జీవితము గనుక, బహుశా మనం "శక్తి" అనే పదాన్ని ప్రధానమైనదిగా చేయవచ్చా? ఎఫెసీ. 3:14-21లో, సహోదరులు క్రీస్తు యేసు యొక్క గొప్ప ప్రేమను గ్రహించదానికి మరియు దేవుని సంపూర్ణతతో నిండి ఉండటానికి ఆత్మ యొక్క శక్తితో బలపడాలని పౌలు తన ప్రార్థనలో తెలిపెను. పౌలు దేవుని శక్తిని గురించి మాట్లాడాడా

లేదా ఆత్మ యొక్క శక్తిని గూర్చి మాట్లాడాడా? Francis Foulkes "క్రైస్తవ జీవితానికి ఆ శక్తి వ్యక్తిగతంగా పరిశుద్ధాత్మ యొక్క నివాసము ద్వారా వస్తుంది అను క్రొత్త నిబంధన బోధ, నిరంతర భావన, లేదా ప్రత్యేక దృష్టి"[61] అని తెలిపాడు.

నిస్సందేహముగా, Foulkes యొక్క దృక్పథం సరైనది. పౌలు, ఒకే అధ్యాయపు సందర్భములో, క్రీస్తు నివాసము, దేవుని నివాసము మరియు ఆత్మ నివాసమును గూర్చి మాట్లాడాడు (రోమా. 8). ఏప్రత్యేక పరిస్థితిలోనూ దేవునికి చెందిన ప్రతీ ప్రత్యేక సభ్యుడు ఎంచేస్తున్నాడో విశ్లేషించుటకు ఈ భాష మనకు ఇవ్వబడలేదు. ఈ ముగ్గురు ఒక్కటే అని లేఖనాలు మనకు చెప్తున్నాయి, సమష్యలతో సంబంధం లేకుండా అవిశ్వాసి దేవుని యొక్క లెక్కలలో ఉండవచ్చు. ఈ ఒక్క వాస్తవమే మనకు ఆశ్చర్యం మరియు విస్మయంతో నింపుతుంది. మన పాపముల నుండి మనలను విమోచించుటకు తన ప్రియ కుమారుని ఇచ్చిన ఆధ్యాత్మిక మండలము[62] యొక్క దేవుడు మరియు తండ్రిని గూర్చి మనము ఆశ్చర్యపడాలి. తరువాత, దానికి మించి, "మరొక ఆదరణ కర్తను" మనకిచ్చాడు (యోహాను 14:16; KJV) - మనతో ఉండుటకు మాత్రమే గాక, మనలో నివశించుటకు. ఆదరణకర్త మనలను ఆధ్యాత్మిక ఆలోచనలు మరియు పనులకు ప్రేరేపించి ఈ ప్రస్తుత దుష్ట లోకంలో "శరీర క్రియలను చంపుటకు" శక్తినిస్తుంది (రోమా. 8:13).

అన్ని మానవ హేతువాదము మరియు తర్కమునకు విరుద్ధంగా, తండ్రి, కుమారుడు మరియు ఆత్మ నిజానికి ఒక్కటే. వారి శాశ్వతమైన ఉద్దేశము ఒక్కటే: పాపములో నిస్సహాయంగా నశించిపోయిన ప్రజల లోకమును విమోచించుట. ఏమైనప్పటికీ, మన పరిశుద్ధ దేవుడు మనలను ప్రేమించి మనకివ్వగలిగిన అత్యంత గొప్ప బహుమతిని ఇచ్చాడు. ఆయన చేయుటకు సామర్థ్యం ఉందని మనము ఊహించలేని ఒక త్యాగము చేసాడు. "దేవా, మాకు దయ మరియు కనికరము దయచేయండి, ఒకప్పుడు నీకు నమ్మకస్తుడైన మోషే చేసినట్లు, నీ మహిమను చూడు! గలీలయ యొక్క క్రీస్తు, తనకు తాను నీ యొక్క అనంతమైన ప్రేమ హృదయము యొక్క దర్శనములో ఏర్పడిన, నీ కుమారుడైన యేసు యొక్క మానవ రూప మర్మమైన రహస్యాన్ని మేము సంగ్రహావలోకనం పొందుటకు సహాయము చేయుము" అని మనము ప్రార్థిద్దాం.

కుమారులు యొక్క ఆదిక్యతలు మరియు ప్రత్యేక అధికారాలు లేఖనాలలో ఒకేవిధముగా ఒక గౌరవ హోదాగా తెలుపబడింది. లూకా 15లో తప్పిపోయిన కుమారుని యొక్క నీతికథ కూడా, తనను తాను అపవిత్రపరచుకొని, తన తండ్రిని, అతని కుటుంబాన్ని అవమానించినను, అతడు తిరిగి వచ్చినప్పుడు తన తండ్రి చేతులు తెరచాడు. అతడు గౌరవ వస్త్రాలను ధరింపజేయబడ్డాడు - తాను అవమానముగా వ్యవహరించినందుకు కాదుకాని తాను చేసిన చర్యలన్నిటి తరువాత కూడా అతడు ఒక కుమారుడు గనుక. మనము ఈ వాస్తవానికి తీవ్రంగా కదిలించాబడాలి, పాడైపోయిన మానవ జాతి యొక్క సభ్యులుగా, మనము దేవుని సృష్టి యొక్క కుటుంబములోనికి అంగీకరించబడి మరియు తీసుకోబడ్డాము. ఆయన అధికృత కృప ద్వారా మనలను కుమారులుగా దత్తత చేసుకున్నాడు - అది, ఆయన తన "ఏకైక మరియు అద్వితీయ

కుమారుని [μονογενής, *monogenēs*]" యొక్క సిలువ మరణం (యోహాను 1:18; 3:16; CJB).

పరిమిత మానవులుగా, మనము నశ్వరమైన స్వల్పముగా మాత్రమే పట్టుకొనగలము, మన తరుపున భీకరమైన త్యాగం చేయడానికి తండ్రిని ప్రేరేపించిన దైవిక ప్రేమను గూర్చిన అస్పష్టమైన దర్శనం. ఈ గొప్ప ప్రేమ పట్ల మనము కలిగియున్న పరిమిత దృష్టితో కూడా, ఇది మనలను పట్టకుండా ఎలా విఫలమవుతుంది? అలాంటి ప్రేమ మనలను కృతజ్ఞతతో, అంకితమైన సేవ కొరకు మనకున్న అన్ని సామర్థ్యాలను నెరవేర్చడానికి కదిలించాలి, అట్టి సార్వభౌమును పట్ల మరియు తన ప్రియమైన కుమారుడు ప్రాణం పెట్టిన లోకములో ఉన్న ప్రజలందరి పట్ల.

## ఆధునిక కాలపు విగ్రహారాధన (4:8)

ఇరవై-ఒకటవ శతాబ్దంలో నివసించుటకు ఆధిక్యత కలిగిన ప్రజలు చెక్కతో లేదా రాళ్లతో తయారుచేయబడిన బొమ్మలకు వంగి నమస్కరిచుటకు మనస్సు కలిగి ఉన్నారు. అయితే, ప్రాచీన ప్రపంచం - ప్రపంచంలోని అత్యంత లోతైన ఆలోచనాపరులతో ఉన్న గ్రీసు ప్రపంచం విగ్రహారాధనకు అలవాడుపడెను.

క్రీస్తుకు కొన్ని శతాబ్దాల మునుపు జీవించినటువంటి గ్రీకులు తమ దేవతల యొక్క విగ్రహాలను నిజమైన దేవుళ్లుగా నమ్మలేదు, వారి "నిజమైన" దేవుళ్లు Olympus పర్వతముపై నివసించారని కూడా వారు నమ్మలేదే. బదులుగా, విగ్రహాలనేవి పరలోకమునకు, ఆత్మీయ రాజ్యమునకు సంబంధించి మన అంశంవలె కాక వేరే లోకములో నివసించుచున్నటువంటి (దేవుళ్ల) యొక్క ప్రతిబింబముగా ఉన్నాయని వీరి నమ్మకం. ఈ విషయములో, నేడు కొన్ని Cathedral సంఘములలో ఉన్నటువంటి బొమ్మలకు వీటికి వ్యత్యాసము లేదు. అలాంటి విగ్రహాలు నూనెతో అభిషేకించబడతాయి, వారి పాదములు ముద్దు పెట్టబడతాయి, మరియు కొన్ని కాలానుగుణంగా దుస్తులతో అలంకరించబడతాయి.

విగ్రహారాధనకు సంబంధించిన విషయము అనగా భౌతిక స్వభావం లేదా ఆత్మీయ స్వభావమైన తప్పుడు చిత్రాలపై లేదా మానవుల యొక్క విశ్వాస ఆధారముపై లేదా ఆరాధనపై ఆధారపడి ఉండడం. దేవునిపై కాకుండా ఇతర వస్తువులపై ప్రేమ మరియు నమ్మకం ఉంచితే అది ప్రత్యేకముగా ఆయనకున్నదానిని బలవంతముగా లాగేసుకుంటుంది. ఇది విగ్రహారాధన యొక్క సారాంశం.

ఉదాహరణకు, ఆకాశ సమూహములను (సూర్యుడు, చంద్రుడు, మరియు గ్రహాలు[63]) స్థిరమైన నక్షత్రాలగుండా వెనక్కి ముందుకు "తిరుగు" శక్తిని మరియు మనుష్యుల అదృష్టాలపై అధికారం కలిగి ఉన్నాయని ప్రాచీన గ్రీకుల నమ్మకం. ఇది మనకు నిరర్థకముగా ఉన్ననూ, నేడు చాలామంది భవిష్యత్తును గూర్చి లేదా రాబోయే చెడును మరియు మంచిని గూర్చిన అంశాలను వార్తా పత్రికల్లో మరియు ఇంటర్నెట్లో జాతక చక్రములను గూర్చి సంప్రదిస్తున్నారు. యేసు జననమునకు కొన్ని శాతాబ్దాలు ముందు నివసించినటువంటి గ్రీకుల కంటెను వారేమైనా తక్కువ విగ్రహారాధికులా?

ఆకాశ సమూహములను ఆరాధించుటను బట్టి దేవుడు తన ప్రజలైన ఇశ్రాయేలీయులను హెచ్చరించుట మాత్రమే కాక ఉల్లంఘించిన వారు రాళ్లతో కొట్టి చంపబడాలి అని కూడా చెప్పెను (ద్వితీ. 4:19; 17:1-5). తదుపరి, ఇశ్రాయేలీయులలో మతభ్రష్టత్వము చాలా దారుణమయ్యెను, గనుక ధర్మశాస్త్రము పుస్తకము పోయెను మరియు కొన్ని యేండ్ల వరకు జ్ఞాపకము లేకుండెను, అది పునరుద్ధరించబడినప్పుడు యువకుడైన యోషియ యూదాలో ఒక జాతీయ సంస్కరణకు చేపట్టెను. విగ్రహారాధన కలిగిన యాజకులవల్ల మాత్రమే దేవాలయమును బాగుచేయలేదుగాని ". . . సూర్యచంద్రులకును, గ్రహములకును . . . ధూపము వేయువారిని బట్టి కూడా" (2 రాజు. 23:5).

విగ్రహారాధకులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు (1 కొరింథీ. 6:9, 10) అని పౌలు స్పష్టముగా చెప్పెను. విగ్రహారాధకులతో జోడుగా ఉండకుడి అని కూడా చెప్పెను (1 కొరింథీ. 5:10, 11). "దురాశ" మరియు "ధనాపేక్ష" (πλεονεξία, *pleonexia*[64]) అనునవి విగ్రహారాధనతో సమానమని చెప్పబడిన మాటలను మనం ప్రాముఖ్యముగా తీసుకుంటున్నామా (ఎఫెసీ. 5:5; కొలస్సీ. 3:5)? ఈ పాపములను బట్టి ప్రాయశ్చిత్తమునొందుటలో తప్పిపోయినవారు ఆయన సహవాసములో సాంగత్యం చేయకూడదు అని చెప్పబడిన ఆయన మాటలను మనము లక్ష్యపెడుతున్నామా (1 కొరింథీ. 5:11)? ఈ దేవుని ఆజ్ఞను సంఘములు తరచు అలక్ష్యము చేస్తాయి, కానీ అది మాత్రం దేవుని ఆజ్ఞగానే నిలస్తుంది. అదనముగా, "వారి కడుపే వారి దేవుడు" (ఫిలిప్పీ. 3:19; రోమా. 16:18 చూడండి) మరియు "దేవునికంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు" (2 తిమోతి 3:4) అని పౌలు ప్రజలను గూర్చి మాట్లాడెను. ప్రబలమౌతున్న అన్యుల యొక్క పాపములను గూర్చి రోమా. 1:25లో మాట్లాడుతూ, విగ్రహారాధికులు, "దేవుని సత్యమును అసత్యముగా మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించు సేవించిరి" అని ఆయన వివరించెను.

ఈ వాక్యభాగము ప్రకారముగా, *దేవుని మనస్సులో, ఆయనకు బదులుగా ఉన్న ప్రథమ వస్తువు ఏదైనా మనం ఆప్యాయత, లేదా మన నమ్మకం అనేవి విగ్రహారాధన.* కొన్ని విషయాల్లో, మన భక్తి యొక్క పదార్థం లేని (రూపములేని) వస్తువులు (ఆప్యాయత మరియు నమ్మకం) మరింత ప్రమాదకరమైనవి ఎందుకనగా అవి కనిపించవు గనుక. మన సమస్యల్లో మనకు సహాయపడి మనలను దీవించగలవను నిరీక్షణతో ఈ "మూగ-విగ్రహాల" యెదుట వంగి నమస్కరించు వెఱ్ఱితనమును అవి ప్రదర్శించలేవు (యెష. 44 చూడండి). పురాతనకాలము యొక్క నిజమైన విగ్రహాలచే మోసగించబడుటకు మనం చాలా అధునాతనమైన (కుతర్కమైన) వారిమిగా భావిస్తాము; కానీ సాతనుడు తన మోసపూరితమైన కళలతో మనకంటే ముందుగా ఉండి, అత్యంత హాని పొందుటకు అవకాశమున్న సమయములో అనగా పడిపోవు మానవుని స్వభావము యొక్క మడముకు బంధముపేయబడిన సమయములో, మండుచున్న బాణములతో అతడి లక్ష్యములను ఎలా పడగొట్టాలో బాగుగా తెలుసుకొనును.

సంపన్నమైనవారికి, సమకాలీన వ్యక్తి యొక్క అన్ని విగ్రహాలలో అత్యంత

సూక్ష్మమైనదిగా మరియు ప్రమాదకరమైనదిగా ఉన్నది ఏమనగా "విజయము" అని మారువేషములో ఉన్న "దురాశ." కొలస్సీ 3:5లో ఉన్న దుర్గుణాలలో, "ధనాపేక్ష" లేదా "దురాశ" (KJV), *pleonexia*, అను పదమునకు మాత్రమే గ్రీకులో ముందు ఉప పదము (article) ("the") ఉంది. ఇది ఆంగ్ల అనువాదములలో కనిపించనప్పటికీ, మూలభాషలో దీనికి ఒక ప్రత్యేకమైన వ్యాకరణ ప్రాముఖ్యత ఉంది; అనగా "మరియు ప్రధానమైన దుర్గుణం దురాశ" ఇలాటిది."[65]

జీవితములో మన పరిస్థితి ఏదైనను, "అవసరమైనది ఒక్కటే" (లూకా 10:42). అన్నిటికంటే పైన దేవునిని మరియు దేవుని వాక్యమును ఉంచుదాము.

## వ్యక్తిగత అనుభవము నుండి ప్రసంగం (4:12-15)

పౌలు గలతీయులకు వ్రాసినట్లుగా, వారితో ఆయన పంచుకున్న అనుభవములను విజ్ఞప్తి చేసెను. వ్యక్తిగత ఉపద్రవము ఉన్నప్పటికీ, అన్యులకు సువార్త ప్రకటించుచున్నప్పుడు ఆయన వారితో గుర్తించుకొనెను. వారు ఆయనను ఆహ్వానించి మరియు ఆయనతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకొనిరి (4:12-15). వారి పరిపూర్ణ నిబద్ధతను పునరుద్ధరించు ప్రయత్నంలో పౌలు ఈ సాధారణ అనుభవములం ఉపయోగించెను.

ఒకసారి ప్రసంగమును ప్రకటించిన తరువాత, సువార్త ప్రకటించుటలో నా వ్యక్తిగత అనుభవములను నేను చెప్పకూడదు అని నాకు చెప్పబడెను ఎందుకనగా వ్యక్తిగత సాక్ష్యమునకు "వాక్యము ప్రకటించుటలో" స్థానము లేదు. నేను ఆ సమయములో ఆశ్చర్యపోతిని. అయితే, సువార్త తన జీవితమును ఎలా ప్రభావితం చేసిందన్న విషయములో ఒకని వ్యక్తిగత సాక్ష్యముతో పాటుగా కొన్ని ఇతర విషయాలు కూడా సమర్థవంతంగా పనిచేస్తాయి అని నేను తరువాత గ్రహించాను. ఆయన చెప్పేది, ఆయన హృదయం మాట్లాడుతుంది గాని ఆయన తల కాదు అని తన పాఠకులకు చెప్పినట్లయితే, ఆయన తన జీవితములో దేవుని శక్తిని బట్టి సాక్ష్యమిస్తున్నాడు. తన వ్యక్తిత్వంలో ఆకట్టుకొనే ఆలోచన లేకుండా ఆయన వ్యవహరిస్తున్న లేఖన భాగము యొక్క ప్రభావితం ద్వారా వచ్చినట్లైతే ప్రసంగికునిలో లేదా రచయితలో భావోద్వేగం అనేది మంచిది. ఇక్కడున్న లేఖన భాగములో, పౌలు యొక్క భావోద్వేగం తన ఖచ్చితంగా ఉంది.

## చంచల మనస్సు (4:15)

పౌలు గలతీయులను "మీరు చెప్పుకొనిన ధన్యత ఏమైనది?" అని అడిగాడు (4:15). ఈ ప్రశ్న వారి వైఖరి యొక్క మొత్తం ప్రతిఘటనను బహిర్గతం చేసింది, ఇది యూదుల యొక్క కృత్రిమ పనుల వలన ఏర్పడింది. గలతీయుల ఈ స్పష్టమైన నిలకడలేని ఏకైక లక్షణము ప్రతేకమైనది అని మనము చప్తామా? కాదు, ఇటువంటిదే, యేసు కాలంలో, యూదుల మధ్య అకస్మాత్తుగా మార్పు జరిగింది: ఒక సమయంలో, యెరూషలేములోనికి ఆయన యొక్క విజయవంతమైన ప్రవేశ సమయంలో "ప్రభువు

పేరట [వచ్చువాడు]" అని వారు సంతోషంగా రాజును ఘనపరిచారు, మరియు ఒక వారం గడవక ముందే వారు "ఆయనను సిలువవేయండి!" అని కేకలువేసారు (మత్తయి 21:9; 27:22, 23).

అదే విధమైన అసమర్థ విశ్వవ్యాప్తంగా వర్తించే విత్తువాని యొక్క నీతికథలో కనిపిస్తుంది (మత్తయి 13:5, 6, 20, 21). మితిమీరిన, ఉత్తేజిత ప్రజలు క్రీస్తుకు ప్రతిస్పందించి ఆయనను అనుసరించకుండా వెనుదిరిగే ధోరణులను నేటికీ మనము చూస్తున్నాము. మన సంగతి ఏమిటి? మనలో ఎవరైనా దేవునితో మన యొక్క సంబంధమును గూర్చి భిన్నంగా పెర్కొనగలరా? మన "మొదటి ప్రేమ" నుండి ఎంత తరచుగా మనం తబ్బిబ్బయ్యాము? ఆయనతో మనకున్న శక్తివంతమైన మొదటి ఉద్వేగాలను తిరిగి పొందుకొనుటకు మనము ప్రయత్నిస్తూ, ఆయన నిజముగా ఎవరో మరియు ఆయన మనకు నిజముగా ఎంత అవసరమో అను దానిని గూర్చి మరోసారి ప్రశంసించగలమా? ఈ కోరిక "దేవునితో దగ్గరగా నడచుట" అను పాట పంక్తిలో కనిపిస్తుంది:

> మొదట నేను ప్రభువును చూచినప్పుడు నాకు తెలిసిన దీవెన ఎక్కడ ఉంది?
> యేసు మరియు ఆయన వాక్యము కలుగజేయు ఆత్మ - తాజాదానం ఎక్కడ ఉంది?[66]

ఈ పాట మనకు జ్ఞాపకము కలిగించాలి మరియు ఆ మొదటి భావోద్వేగ దీవెనను తిరిగి పొందుకొనుటకు ఒక మార్గంగా ఉపయోగపడాలి. ఆయన మనము ఎన్నడూ ఊహించని ఒక అనుభవములోనికి పైకెత్తినప్పుడు, మనము మొదట ఆయనను తెలుసుకొన్నప్పుడు ఎదుర్కొన్న ఆధ్యాత్మిక నిగూఢ నిరీక్షణను నిలుపుకోవాలనుకోవడంలేదా? ఇది ఒక లౌకిక, భౌతిక అనుభవము నుండి దేవుని యొక్క పరిశుద్ధాత్మ అనుభవము లోనికి దాటిపోవు అనుభవము తిరిగి జన్మించిన వారందరికి ఉండాలి. అయినప్పటికీ, చెడిపోయిన, విగ్రహారాధన యొక్క శాశ్వత జీవనశైలిలో పెంపొందిన వారి యొక్క పరివర్తనం మరింత నాటకీయంగా ఉండాలి!

పౌలుకు ఆశ్చర్యం కలిగించినది ఏమిటంటే ఎవరైనా ఎలా, క్రైస్తవులుగా వారి యొక్క తొలి దినాల్లో, "బలహీనమైనవియు నిష్ప్రయోజనమైన" (4:9) వారి పాత విగ్రహారాధన లేదా ధర్మశాస్త్రం యొక్క బానిసత్వంలోనికి తిరుగుటకు ఎలా ఒప్పుకుంటారు అనునది. అతడు "మీరు అసలు ఎలా? మీకు ఎంత ధైర్యం! ఇంతటి మూర్ఖులుగా ఉండుట మీకు ఎలా సాధ్యం?" అని అడుగుచున్నాడు.

## భావావేశ ప్రసంగము (4:19)

1. ప్రసంగంలో భావోద్వేగ విజ్ఞప్తిని ఉపయోగించవచ్చా? "భావోద్వేగము" అను పదము "కదలిక," "ప్రేరణ," "ఉద్దేశం," మరియు "యంత్ర సాధనము" అను దానితో కూడా సంబంధము కలిగియుంది. ప్రజలు తమ నిర్ణయాలు తీసుకుని వాటిపై ప్రవర్తించేలా ఇది ప్రోత్సహిస్తుంది. ఇది వివిధ మార్గాల్లో సాధించవచ్చు; తెలివికి ఆకర్షింపబడి, బలవంతపు తార్కికం ద్వారా; మనసాక్షికి ఆకర్షింపబడి, పాపమును శిక్షించుట ద్వారా; తప్పుడు చర్య

యొక్క పరిణామాలను చూపుతూ, భయాన్ని కలిగించుట ద్వారా;[67] మరియు సిగ్గు, కృతజ్ఞత, ప్రేమ మరియు ఆశ యొక్క భావాలను వ్యతిరేకించుట ద్వారా. ప్రమాద నేపథ్యంలో ప్రజలకు ధైర్యమును చూపేది, పరీక్షలను మరియు కష్టమును సహించేది, గొప్ప అడ్డంకులను అధిగమించేది, పాపమును అడ్డుకొనుటకు, నీతి యొక్క కారణమును పొడిగించుటలో ప్రతిష్టాత్మకంగా ఉండుటకు, లేదా తన మూర్ఛ, ఉదాసీనత నుండి ఒక వ్యక్తిని కదిలిలించేది భావోద్వేగమే.

క్రీస్తు సిద్ధాంతాన్ని బయలుపరచుటకు- సువార్త యొక్క వాస్తవాలను ప్రజలకు ఇవ్వడానికి ఇది సరిపోతుందని భావించే అవ్వబోయే సువర్తికులకు-తన శ్రోతలు తనలో ఏమి చూచుచున్నారో వింటున్నారో అనేది తెలియదు-తన పనిలో విఫలం దాదాపు ఖచ్చితంగా ఉంది. ఎవ్వరిని మారుమనస్సుకు నడిపించని ఎండిన, ఏక స్వరము గల సువార్త ప్రకటనలో గొప్ప సమాచారమును అందించుట సాధ్యమే. సందేశకుడు తాను ప్రకటించిన దాని ద్వారా గట్టిగా పట్టబడ్డాడనే విషయమును గూర్చి కొంచెమైన లేదా ఎటువంటి అభిప్రాయమును ఇవ్వలేనప్పుడు, ఆయన ప్రేక్షకులు దాని ద్వారా ఆయనకంటే ఎక్కువ కదలింపబడతారని చెప్పలేము.

నేను డిగ్రీ చేయుచుండగా, తన కోర్సులన్నిటిలో క్లాసులో అధిక మార్కులు సంపాదించినా ఒక ఉత్తమ విద్యార్థితో నాకు పరిచయం కలిగింది. డిగ్రీ తరువాత, ఆయన "పరిచర్యలో చేరాడు" మరియు కొంతకాలమునకు కొన్ని పెద్ద సంఘాలలో ప్రసంగించాడు. నిర్మాణ ప్రకారముగా కాని, అంశము ప్రకారముగా గాని, తర్కముగా కాని లేదా లేఖనముల ప్రకారముగా గాని అతని సందేశమును తప్పుపట్టలేము. ఎటువంటి గమనికలు లేకుండా మంచి స్వరముతో వారికి (సందేశం) అందించబడింది. కాని ఒక్క విషయం మాత్రం కొరతగా కనిపించింది అదేమనగా ఒప్పుకోలు. ఈ తెలివిగల వ్యక్తి తాను చెప్పేదానికి ప్రభావితుడయ్యాడో లేదో చూపించుటకు చిన్న ఆధారముకూడా లేని ముఖ్యమైన మరియు తప్పుపట్టే నాణ్యత లేని సందేశములు అందించగల సామర్థ్యం ఉంది! ఆయనకున్న తలాంతులు ఉన్నప్పటికీ, సువార్త పరిచారకునిగా ఆయన సరిపోడు.

మరోప్రక్క, కేవలము భావోద్వేగము కొరకు మాత్రమే భావోద్వేగం యొక్క వాడకం మోసపూరితం మరియు నకిలీగా ఉంది. ఇది కొన్ని విధాలుగా ప్రజలను కదలించినప్పటికీ, భావోద్వేగ ఒక పద్ధతిగా ప్రజలను ఆకట్టుకొనే విధముగా ఉంది. అలాంటి ప్రభావము యొక్క మూలము మరియు ప్రభావము ఎలా ఉంటుంది? ప్రభావితం చెందిన శిష్యుడు క్రీస్తుకు కట్టుబడి ఉంటాడా లేదా తన భావోద్వేగములను ఆకట్టుకొనే ప్రసంగికుడి యొక్క శిష్యునిగా మారతాడా? భావోద్వేగం అనునది మానవ అవయవమై మరియు కేవలం లక్ష్యాన్ని సాధించడానికి ఒక పద్ధతిగా ఉపయోగించినట్లయితే, సాధించినది ఏదైనా మనుష్యుల పని మాత్రమే అవుతుంది.

బోధకుని ద్వారా వ్యక్తపరచబడిన భావోద్వేగం, దేవుని వాక్యం యొక్క అధ్యయనం మరియు ధ్యానం అంతర్గతంగా అతని ద్వారా మేల్కొలిపినట్లయితే ప్రభావం భిన్నంగా ఉంటుంది. తన సొంత జీవితం కోసం మరియు తన పాఠకులు జీవితాల కొరకు అతడు సువార్త సందేశము యొక్క అర్థము ద్వారా కదిలించబడితే, అప్పుడు తన ప్రసంగము

యొక్క భావావేశము దేవుని వాక్యము ద్వారా దేవుని యొక్క ఆత్మ పని. ఇది కేవలం మనిషి పని మాత్రం కాదు, కానీ దేవుని పని.

అతడు తన "చిన్న పిల్లలకు" (4:19; ESV) విజ్ఞప్తి చేసినప్పుడు, పౌలు యొక్క పదునైన మరియు విషాదకరమైన మాటలలో ఈ విధమైన భావోద్వేగము మనం చూస్తాం మరియు అనుభవిస్తాం. తన ప్రియమైన పిల్లలు తననుండే కాక క్రీస్తునుండి కూడా దూరమగుట చూచినప్పుడు అతడు ఎలా కదిలించబడ్డాడు? అతడు వారిని మరలా పశ్చాత్తాపము కొరకు కదిలించకపోతే అలాంటి మతభ్రష్టత్వం చివరికి వారిని నశింపజేస్తుంది. పౌలును ఎంతగానో కదిలించినది ఏమిటంటే అతనిలో ఉన్న క్రీస్తు యొక్క ఆత్మ ప్రతిబింబం.

2. క్రీస్తు ఎటువంటి భావోద్వేగాలను ప్రదర్శించెను? క్రీస్తు యొక్క భావోద్వేగాలను మనము పరిశీలిద్దాము. అసలు గ్రీకులోని కొన్ని వ్యక్తీకరణలు ఈ అంశానికి కొంచెం లేదా ఆలోచించని వ్యక్తికి ఆశ్చర్యం కలిగించగలవు. ఈ భావోద్వేగాలు ఉత్సుకత నుండి కోపము మరియు లోతైన శోకము వరకు దారితీస్తాయి.

*ఆనందము.* "ఆయన పరిశుద్ధాత్మ యందు బహుగా ఆనందించెను" (లూకా. 10:21). "బహుగా ఆనందించెను" అను పదమును గ్రీకులో (ἀγαλλιάω, *agalliaō*) అంటారు, దాని అర్థము "మిక్కిలి సంతోషముగా ఉండుట, *ఆనందించుట, సంతోషించుట, అధికముగా సంతోషించుట.*"[68] ఇది దేవుని నుండి మాత్రమే లభించే సంతోషాన్ని సూచిస్తుంది.

*ఆక్రోశము.* వారి పిల్లలను ఆయన యొద్దకు తీసుకువచ్చుటకు తల్లిదండ్రులు ప్రయత్నించగా యేసు యొక్క శిష్యులు తిరస్కరించినప్పుడు, యేసు కోపపడి వారితో ఇలా చెప్పెను-చిన్న బిడ్డలను నాయొద్దకు రానియ్యుడి, వారి నాటంకపరచవద్దు; దేవుని రాజ్యము ఈలాంటివారిదే" (మార్కు 10:14). ἀγανακτέω (*aganakteō*) అను పదమునకు అర్థము "కోపంగా ఉండుట," "ప్రేరేపించబడుట," "కోపపడుట."

*కోపము.* లాజరు మరణించిన తరువాత, [మేరి] ఏడ్చుటయు, ఆమెతోకూడ వచ్చిన యూదులు ఏడ్చుటయు యేసు చూచి కలవరపడి ఆత్మలో మూలిగెను" (యోహాను. 11:33). "కలవరపడెను" అనునది ἐμβριμάομαι (*embrimaomai*) అను పదము నుండి వచ్చెను. "అదనపు బైబిలు గ్రీకులో, ఇది గుఱ్ఱము యొక్క *హుంకారాలను* సూచిస్తుంది; మానవులకు వర్తింపజేసినట్లు, కోపమును, దౌర్జన్యమును, లేదా భావోద్వేగ అన్యాయమును నిరంతరం సూచిస్తుంది." మరియ మార్త మరియు ఇతరుల యొక్క దుఃఖమును చూచి "కలవరపడెను" అనుదానికి బదులుగా, "ఈ పడిపోయిన లోకములోని పాపము, అనారోగ్యము మరియు మరణము" వలన లేదా దుఃఖితుల అపనమ్మకం మరియు నిరాశ వలన యేసు కోపించి యుండవచ్చు.[69]

*ఉగ్రత మరియు శోకము.* ఊచచెయ్యిగల వ్యక్తిని స్వస్థపరచుటకు ముందు, యేసు "పరిసయ్యుల వైపు చూచి వారి హృదయ కఠినమును బట్టి దుఃఖపడెను (మార్కు 3:5). ఈ వచనము ὀργή (*orgē*, "కోపము" లేదా "ఉగ్రత") మరియు συλλυπέω (*sullupeō*, "బహుగా దుఃఖపడుట" లేదా "సానుభూతి చూపించుట") అను రెండు పదములను ఉపయోగిస్తుంది. "దుఃఖమునకు" సాధారణమైన పదము λυπέω

(*lupeō*), కానీ ఈ పదమునకు తీవ్రమైన ఉపసర్గం σύν (*sun*), ఉంది, ఇది కలపబడుట ద్వారా συλ- (*sul-*) అను పదముగా మారినది. ఈ క్రియా పదము యొక్క శబ్దార్థము "బహుగా దు:ఖించుట"గా చెప్పబడింది, ఇది బలమైన భావోద్వేగమును చూపుతుంది.

*విలాపము.* [యేసు] యెరూషలేముకు సమీపించినప్పుడు, దానిని చూచి దాని విషయమై ఏడ్చెను (లూకా. 19:41). క్రియాపదము κλαίω (*klaiō*) అనగా "ఏడ్చు," "విలపించు," లేదా "దుఃఖించు" అని అర్థము. అదే విధముగా, ఆంగ్ల బైబిల్లో అతి చిన్న వచనముగా, లాజరు సమాధి యొద్ద "యేసు కన్నీళ్లు విడిచెను" అని చదువుతాము (యోహాను 11:35). ఇక్కడ మరొక క్రియాపదము δακρύω (*dakruō*), ఉపయోగించబడెను; ఇది నిజానికి aorist భావనలో కనిపిస్తుంది మరియు అది "కేకలు వేస్తూ కన్నీళ్లు విడచెను" అని అనువదించబడుతుంది.[70] రెండు పదాలలో మొదటిది వినిపించేట్లు ఏడ్చే దుఃఖము, రెండవది కన్నీళ్లుని సూచిస్తుంది. ఈ రెండు కూడా గొప్ప దుఃఖమును వ్యక్తపరుస్తాయి.

*కనికరం.* "ప్రజలను చూచి, వారి యెడల ఆయనకు కనికరం కలిగెను, ఎందుకనగా వారు కాపరిలేని గొర్రెలవలె విసికి చెదరియున్నారు" (మత్తయి 9:36). "కనికరపడుట" అను పదము σπλαγχνίζομαι (*splanchnizomai*) అను గ్రీకు క్రియాపదము నుండి వచ్చింది, "జాలిపడుట" అని అర్థము. దానికి సంబంధించిన నామవాచకము σπλάγχνον (*splanchnon*), అనేది లేఖనములన్నిటిలో భావోద్వేగములను సూచించుటకు ఉపయోగించే పదములలో ఒకటి. KJVలో, "ఆంత్రముగా" అనువదించబడెను, అనగా ప్రేమ, సానుభూతి మరియు జాలి అను గొప్ప భావోద్వేగములకు సింహాసనము అని అర్థము (ఫిలిప్పీ. 1:8; కొలస్సీ. 3:12 చూడండి).

*ప్రేమ, ద్వేషం మరియు ఇతర భావోద్వేగములు.* యేసు భావోద్వేగములను వివరించు ఇతర అనేక మాటలు కూడా కలుపబడవచ్చు. ఆయనకు "ప్రేమ" అంటే ఏమిటో "ద్వేషం" అంటే ఏమిటో తెలుసు. పాత నిబంధన నుండి తీసుకుంటూ, హెబ్రీ రచయితే క్రీస్తును గూర్చి ఈ విధముగా చెప్పెను, "నీవు నీతిని ప్రేమించితివి దుర్నీతిని ద్వేషించితివి" (హెబ్రీ. 1:9).[71] యేసు కూడా అలాంటి భావోద్వేగములైన ఆశ్చర్యమును మరియు బాధను అనుభవించెను (మత్తయి 8:10; 26:37). వాస్తవానికి, యేసు సిలువలో చివరిగా పలికిన మాటల్లో "ఏలీ ఏలీ లామా సబక్తానీ అని బిగ్గరగా కేకవేయుట" మనం వినినప్పుడు (మత్తయి 27:46), ఆయనకు బాధ కూడా తెలుసు అని మనం గ్రహించాలి.

పౌలు (జీవితము) యేసు హృదయమును ప్రతిబింబిస్తుంది- కాబట్టి మనము కూడా. గలతీయులు యొక్క, అనగా ఆయన ఆత్మీయ కుమారుల యొక్క తిరస్కారం మరియు పాపము వలన పౌలు గొప్ప దుఃఖమును మరియు ఆశ్చర్యమును అనుభవించాడు. ఈ విధముగా, ప్రజలను ప్రేమించి, వారి కొరకు బాధపడి వారిని రక్షించుటకు వచ్చిన యేసు వలె ఆయన తన కార్యములను జరిగించాడు. యేసు శిష్యులముగా మనము కూడా యేసు "మనస్సు"ను ధరించాలి (2:5).

ఈ పరిశీలనల ద్వారా, దేవుడు మనలను రూపొందించినట్లుగా మనము ఉండుటలో భావోద్వేగములు ప్రాముఖ్యమైన పాత్రను వహిస్తాయి. యేసుక్రీస్తు యొక్క

జీవితము మనం కార్యములలో ప్రదర్శింపబడుట మాత్రమే గాక మన వైఖరులలో కూడా ప్రదర్శింపబడాలి. అప్పుడు మన హృదయములు యేసు హృదయముతో కలుస్తుంది.

## నిబంధనలను గుర్తించుట (4:31)

4:22-31లో పౌలు తన ఆరోపణను ముగించగా, అతడు ఇలా చెప్పెను, "కాగా సహోదరులారా, మనము స్వతంత్రురాలి కుమారులమే గాని దాసి కుమారులము కాము" (4:31). క్రైస్తవులు ధర్మశాస్త్రమునకు దాసులు కాదుగానీ క్రీస్తులో వారు స్వతంత్రులు అని ఆయన ఒత్తి చెప్పారు. మనము పాత నిబంధన క్రిందలేము గాని, క్రొత్త నిబంధనలో పాలిభాగస్తులము.

దాని రెండు నిబంధనలను గుర్తించుటలో వైఫల్యం అనునది బైబిలుకు సంబంధించి గందరగోళం మరియు అపార్థం యొక్క గొప్ప కారణాలలో ఒకటి. కొన్ని విషయాలను లేఖనాల్లో గట్టిగా నొక్కిచెప్పినందున, ఈ పరిస్థితి ఉండకూడదు. యేసు క్రీస్తు యొక్క సంపూర్ణ త్యాగము ద్వార పాత నిబంధన నెరవేరింది. ఆయన తన సొంత రక్తము ద్వారా ఆమోదించిన ఒక క్రొత్త మరియు మెరుగైన నిబంధనను ఏర్పాటు చేసెను (హెబ్రీ. 8-10). లేఖనాలను సరిగ్గా అర్థముచేసుకొని, అన్వయించుకోవడానికి ప్రయత్నించువారు ఈ సూత్రంపై ఖచ్చితమైన గ్రహింపు కలిగియుండాలి.

---

**సూచనలు**

[1]ఈ గ్రీకు పదము తరచుగా "ప్రభువు" అని అనువదించబడింది. ఇది తరచుగా ప్రభువైన యేసుక్రీస్తును వర్తించే పదము. [2]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3rd ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 385. "కార్యనిర్వాహకుడు" అను పదము ఒక ప్రాంత ప్రధాన పాలకునికి ఉపయోగించే ఒక శీర్షిక; ఇది మొదటి శతాబ్దం మధ్యలో "సేనాధిపతి" అను పదాన్ని భర్తీ చేసింది. [3]Ibid. [4]తరచూ పరలోకపు దేహాలు ఆరాదించబడేవి, ఇశ్రాయేలీయులకు కూడా సంక్రమించని ఒక విగ్రహారాధన యొక్క ఒక రూపం. (2 రాజులు 21:3; 23:4, 5). [5]Bauer, 946; Henry George Liddell and Robert Scott, *A Greek-English Lexicon*, 9th ed., rev. and aug. with supplement, rev. Henry Stuart Jones and Roderick McKenzie (Oxford: Clarendon Press, 1968), 1647. [6]*Stoicheia* అనునది హెబ్రీ. 5:12 (NASB)లో కూడా క్రైస్తవ ప్రాథమిక సూత్రాల" కొరకు ఉపయోగించబడింది. [7]ఈ పదబంధం తరచూ నైసీన్ విశ్వాస సంగ్రహము (క్రీ.శ. 325) నుండి సేకరించబడింది అని చెప్పినప్పటికీ, కేవలం "[నిజమైన] దేవుని యొక్క [నిజమైన] దేవుడు" అనునది మాత్రమే ఆ ప్రకటనలో చేర్చబడింది. "అదే మనిషి" అనే మాటలు సంఘము యొక్క కాథలిక్ ప్రమాణములోని "Thirty-Nine Articles of Religion"లో నుండి సేకరించబడ్డాయి. "త్రియేక' దేవుడు మరియు మానవాళి ఒకే వ్యక్తిలో కలపబడెను . . . ఆయన దైవ మానవుడైన క్రీస్తు" అని Article II (3) చెబుతుంది. (Thomas Rogers, *The Catholic Doctrine of the Church of England*, ed. J. J. S. Perowne [Cambridge: University Press, 1854], 46.) [8]F. F. Bruce, *The Epistle to the Galatians*, The New International Greek Testament Commentary (Grand Rapids,

Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 196. [9]కీర్తనలు 22:1-22; 69:21; యషయా 53:1-12; జెకర్యా 12:10; లూకా 24:25-27, 44-47 చూడండి. [10]Bauer, 475.

[11]Ben Witherington III, *Grace in Galatia: A Commentary on St Paul's Letter to the Galatians* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1998), 288. [12]అపొ. 1:5-8; 2:16, 17, 32, 33; 10:44, 45; 11:15-17 చూడండి. [13]క్రైస్తవుడు దేవుని యొక్క బిడ్డ మరియు అప్పటికే పాప క్షమాపణ ద్వారా విమోచన (ἀπολύτρωσις, *apolutrōsis*) పొందినవాడు (ఎఫెసీ. 1:7). అయితే, అతడు అప్పటికీ తన శరీరం యొక్క విముక్తి కొరకు వేచి ఉంటాడు (రోమా. 8:23); ఇది నొప్పి, అనారోగ్యం, వ్యాధి మరియు మరణానికి అవకాశం కలిగి ఉంటుంది. అతడు దేవుడు తన పిల్లల కొరకు సిద్ధం చేసిన అద్భుతమైన, అమరత్వ, ఆధ్యాత్మిక శరీరాన్ని ఎదురుచూస్తాడు. ఈ శరీరం అలాంటి సమస్యలకు లోబడి ఉండదు, కానీ పునరుత్థాన జీవితానికి సరిగ్గా సరిపోతుంది (1 కొరింథీ. 15:42-54; ఫిలిప్పీ. 3:20, 21; 1 యోహాను 3:2). [14]F. F. Bruce, *Romans*, The Tyndale New Testament Commentaries (Downer's Grove, Ill.: InterVarsity Press, 1985), 164. The poetic lines, by John Berridge (1716–1793), appear in this form in Richard Whittingham*, The Works of the Rev. John Berridge* (London: Simpkin, Marshall, and Co., 1838), 43. [15]దేవుని ఆత్మ యొక్క కాలాన్ని పరిచయం చేయడానికి దేవుడు ఇశ్రాయేలు యొక్క చరిత్ర పరిమితులలో ప్రవర్తించాడు. యేసు సమరయ స్త్రీతో బావి వద్ద "రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది" (యోహాను 4:22) అని చెప్పెను. క్రీస్తు మరియు సువార్త ఆగమనం యొక్క మొత్తం నాటకం ప్రాధముకంగా దేవుని ఉపకరనముగా ఇశ్రాయేలుపై కేంద్రీకరించబడింది (రోమా. 9:1-5 చూడండి). [16]ఎల్లప్పుడూ ఇలా జరగదు. పురాతన ఇశ్రాయేలులో, ఒక బానిసకు స్వేచ్ఛ పొందే ప్రత్యేక హక్కు ఉన్నప్పటికీ కూడా బానిసగా ఉండుటకు నిర్ణయించుకొనుటకు నియమాలు చేయబడ్డాయి (నిర్గమ. 21:1-6). [17]"దాస్యవిమోచన" అనగా "బానిసత్వం నుండి విమోచన". ఈ విధమైన వేడుకలో, ఒక బానిస తన యజమాని నుండి విమోచింపబడి ఒక దేవునికి అమ్మబడతాడు లేదా ఒక దేవునికి పవిత్రంగా ప్రకటించబడి ఒక యజమాని నుండి విమోచింపబడతాడు. [18]"చీట్లు" అను పదము యొక్క క్రొత్త నిబంధన ఉపయోగానికి ఒక అనుబంధం ఉంది. "చీటు" అనే పదమునకు గ్రీకు పదమైన κλῆρος (*klēros*), 4:7లో "వారసుడు" అని అనువదించబడిన గ్రీకుపదము κληρονόμος (*klēronomos*)తో అనుబంధం కలిగియుంది. [19]అటువంటి పఠనముల గురించి మనం అంత శ్రద్ధ వహించనవసరం లేదు, వందల సంవత్సరాలుగా వేల మంది శాస్త్రుల చేత చేతితో వ్రాయబడిన పత్రాల్లో అవి సర్వసాధారణం. వాస్తవానికి అంత సంఖ్యలో ఈ పత్రాల ఉనికి (మూడు వేల గ్రీకు మాన్యుస్క్రిప్ట్స్ మాత్రమే, వేలల్లో ఇతర భాషలలో ఉన్నవి పేర్కొనకుండా) పండితులు అభివృద్ధి చేయడానికి క్రియాత్మకం అయ్యి, అటువంటి ఉన్నత స్థాయికి క్రొత్త నిబంధన పాఠ్య విమర్శల విజ్ఞానశాస్త్రాన్ని మెరుగుపరచి కాలాన్ని నిర్ణయించడం మరియు అసలు వ్రాతలకు దగ్గరగా ఉండే పఠనాలు యొక్క కాలము మరియు స్వచ్ఛత నిర్ణయించడం. (ఈ ప్రత్యేక బాగాన్ని అర్థం చేసుకోవడానికి పురాతన లేఖనాల యొక్క ప్రయత్నాలకు సమాంతరముగా NASB యొక్క కొన్ని కొన్ని ముద్రణలలోని వివరనలలో చూడవచ్చు అది "దేవుని ద్వారా" అను మాటను "దేవుని దయ ద్వారా" అని అనువదిస్తుంది. ఇది అక్షరార్థ అనువాదం కానప్పటికీ, ఇది పౌలు మాటలలోని ఉన్న ఆలోచనను తెలుపుతుంది). [20]కొన్ని సందర్భాలలో, "తెలుసు" (ginōskō) లైంగిక సంబంధాల కొరకు సభ్యోక్తిగా పనిచేస్తుంది (మత్తయి 1:25; లూకా 1:34; KJV చూడండి).

[21]అపొ. 11:1-3, 17, 18; 1 పేతురు 2:10 చూడండి. [22]Robert Lowry, "Nothing But the Blood," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [23]Bauer, 558. [24]3:4; 1 కొరింథీ. 15:2, 58; ఫిలిప్పీ. 2:16; 1 థెస్స. 2:1; 3:5 చూడండి. [25]1 కొరింథీ. 4:16, 17; 11:1, 2; ఫిలిప్పీ. 1:29, 30; 3:17, 18; హెబ్రీ. 13:7 చూడండి. [26]R. Alan Cole*, The Epistle of Paul to the Galatians*, The

Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 120. [27]Bruce, *Galatians*, 208. [28]J. B. Lightfoot, *The Epistle of St. Paul to the Galatians*, Classic Commentary Library (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1957), 174. [29]William M. Ramsay, *St. Paul the Traveller and the Roman Citizen*, new ed. (Grand Rapids, Mich.: Baker Book House, 1982), 92–97. [30]Kenneth L. Boles, *Galatians & Ephesians*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 1993), 110.

[31]దేవుడు "అపవాడి చేత శోదింపబడుటకు" ఆత్మ వలన అరణ్యమునకు కొనిపోబడెను వద్ద క్రియ రూపం (πειράζω, *peirazō*) ఉపయోగించబడింది (మత్తయి 4:1). [32]Bauer, 309. [33]Lucian *Friendship* 40–41. [34]Robert L. Johnson, *The Letter of Paul to the Galatians*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1969), 120. 4:17 గూర్చి, Lightfoot ఇలా వ్రాసాడు, "*క్రీస్తు నుండి* మిమ్మును తొలగించుట వారి యొక్క కోరిక. కాబట్టి మీరు వారి ద్వారా నడిపించబడతారు" (Lightfoot, 176; ఉద్ఘాటన జోడించబడినది). "ఏకీభవించుట" లేక "కలిసివెళ్లుట" అను ఆలోచన నిశ్చయముగా ఉన్నప్పటికీ, Lightfoot యొక్క అనువాదము పొరపాటు పడినట్లు ఉంది. క్రీస్తును తిరస్కరించడానికి గలతీయులను ప్రలోభపెట్టి వారి యొక్క క్రైస్తవేతర శిష్యులుగా చేయుట యూదుల యొక్క లక్ష్యం కాదు. గలతీయులు అవివేకులుగా ఉన్నప్పటికీ, వారి దేవుణ్ణి తిరస్కరించరు. అన్నిటి కంటే, వారు క్రొత్త జన్మను అనుభవించారు. అలాగే, యూదులు సహితము క్రైస్తవులు. ఇది ఆదిమ యూదా క్రైస్తవుల యొక్క సాధారణ వైకరిని ఆ భాష ప్రతిబింబిస్తుంది (అపో. 15:1-6; 2 కొరింథీ. 11:13-15, 22, 23; గలతీ. 6:12, 13). [35]దాని యొక్క గ్రీకు ఉపయోగములో, *zēloō* అను పదము అనగా "కదులుట" మరియు మరొకరి కొరకు వ్యక్తిగత ప్రసంశలను సూచించుట అని అర్థము. ఇది తరచూ ఆ వ్యక్తుల ఉత్సాహపూరిత అనుకరణకు దారితీస్తుంది. [36]1:11; 3:15; 4:12, 28, 31; 5:11, 13; 6:1, 18లో గలతీయులు "సహోదరులు"గా పిలువబడ్డారు. [37]పౌలు తన లేఖలలో "పిల్లలు" (*tekna*) అను పదమును ఉపయోగించాడు, 4:19లో ఆ పఠనానికి విలువను ఇస్తుంది. ఏదేమైనా, ఈ సందర్భంలో పిల్లలు పుట్టుట అను ఉపమానము ఒకవేళ పాఠకులు "చిన్న పిల్లలు" (*teknia*) అనుటను మద్దతిస్తుంది. (Witherington, 315; Bauer, 994.) [38]అపో. 23:6; 24:15; 26:6; 28:20; గలతీ. 5:5; ఎఫెసీ. 1:18; కొలస్సి. 1:5, 6, 23; 1 థెస్స. 4:13-18; తీతుకు 1:1-3. [39]అయినప్పటికీ అనేక అనువాదములు (NASB వంటివి) "ఒక అద్దములో చూసినట్లు" అని ఉంది, NRSV "అద్దంలో ప్రతిబింబించునట్లు" అని అనువదించుటకు మంచి కారణం ఉంది. అపొస్తలుడు చెప్పినది మోషే తన మొకమును కప్పుకొనిన సాదృశ్యము, అది దేవుని యొక్క మహిమను ప్రతిబింబిస్తుంది. మోషేలా కాక, క్రొత్త నిబంధన పరిచారకులుగా అపొస్తలులు ఏమీ వెనుక కప్పి ఉంచలేదు (2 కొరింథీ. 3:6); వారు దేవుని యొక్క మహిమను ప్రతిబింబిస్తూ తమ సందేశాన్ని "ముసుగుతీసిన మొకముతో" తెలిపారు. క్రియ κατοπτρίζω (*katoptrizō*) నుండి, మిడిల్ వాయిస్ మరియు "ప్రతిబింబిస్తాయి" అని సరిగ్గా అనువదించవచ్చు. (Bauer, 535.) [40]J. D. Douglas and Merrill C. Tenney, eds., *The New International Dictionary of the Bible*, pictorial ed. (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1987), 1025.

[41]John E. Hartley, "הָרָה," in *Theological Wordbook of the Old Testament*, ed. R. Laird Harris, Gleason L. Archer, Jr., and Bruce K. Waltke (Chicago: Moody Press, 1980), 1:403. [42]NIV1984 ఈ వచనాల ఖచ్చితమైన అనువాదాన్ని ఇవ్వడానికి దగ్గరగా వస్తుంది. అనేక అనువాదాలు, NASBతో సహా, హెబ్రీ. 11:11ని సారాకు గర్భంధరించే శక్తి లభించింది అని అనువదించాయి. గ్రీకులో ఈ వచనం యొక్క అసలు పఠనం గురించి అనేక లేఖన-విమర్శక ప్రశ్నలు ఉన్నాయి. ఇవి అయోటా సబ్స్క్రిప్ట్ తొలగింపు మరియు ముఖ్య పదము στεῖρα (*steira*, "గొడ్రాలు")ను చేర్చడంతో సంబంధం కలిగి ఉంటాయి. ఏదేమైనా, అతి

ముఖ్యమైన మరియు నిర్ణయాత్మకమైన అంశం ఏమిటంటే εἰς καταβολὴν σπέρματος (*eis katabolēn spermatos*) అను పదబంధం, దీని అక్షరార్థం "విత్తనమును స్థాపించుట." ఇది శిశువును ఇచ్చుటలో లేదా సంతాన ఏర్పాటులో పురుషుని యొక్క పాత్రకు ఉపయోగించే ఒక సాంకేతిక పదం. అందువలన, ఈ వచనంలో, గర్భం కొరకు సారా శక్తి పొందుకొనుటే గాక విశ్వాసముతో, పొందుకొనుటకు, అబ్రాహాము శక్తినొందెను. ఈ మొత్తం సందర్భంలో అబ్రాహాము ముఖ్యవిషయం (హెబ్రీ. 11:8-12). అధిక సమాచారం కొరకు, చూడండి F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 299–302. [43]Bauer, 658. [44]F. F. Bruce ఇలా అన్నాడు, ఒకవేళ పౌలు తన మార్పుకు ముందు రబ్బీల యొక్క పాఠశాలలో అభ్యాసము చేసి ఉంటే, అతని సమాంతరాలు వ్యతిరేకముగా ఉండేవి: ఇస్సాకు ఎన్నుకొనబడిన ప్రజల యొక్క పూర్వీకుడు; ఇష్మాయేలీయులు అన్యులు. యూదులు స్వతంత్ర స్త్రీ [సారా] యొక్క పిల్లలు; అన్యులు దాసి [హాగరు] యొక్క పిల్లలు. యూదులు ధర్మశాస్త్రం యొక్క విమోచన పరిజ్ఞానాన్ని అందుకున్నారు; అన్యజనులు అజ్ఞానము మరియు పాపము అను బంధకములో ఉన్నారు" (F. F. Bruce, *The Epistle to the Galatians*, The New International Greek Testament Commentary [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982], 218–19). [45]Liddell and Scott, 1735. [46]Lightfoot, 181 నుండి సేకరించబడెను. [47]James Burton Coffman, *Commentary on Galatians, Ephesians, Philippians, Colossians* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1977), 83 నుండి సేకరించబడెను. [48]4:30చూడండి, అది ఆది. 21:10 నుండి ఉదాహరించబడినది. [49]LXX *tsachaq*ను παίζω (*paizō*, "ఆట")తో అనువదిస్తుంది. [50]J. Barton Payne, "צָחַק," in *Theological Wordbook of the Old Testament*, ed. R. Laird Harris, Gleason L. Archer, Jr., and Bruce K. Waltke (Chicago: Moody Press, 1980), 2:763.

[51]ఇస్సాకు పుట్టినప్పుడు ఇష్మాయేలు పదునాలుగు సంవత్సరముల వయస్సు గలవాడు (ఆది. 16:16; 21:5; 17:24, 25 చూడండి). అంతేకాక, పాలు మానినప్పుడు ఇస్సాకు మూడు సంవత్సరముల వయస్సు కలిగి ఉండవచ్చు. ఆదికాండము 21:8లోని పండుగ ఇష్మాయేలును పదహాలు లేదా పదిహేడు చేస్తుంది. [52]Johnson, 131. [53]ఏదేమైనా, హాగరు నిరాకరించబడినట్లుగా చూపించబడింది అని మనము ముగింపుకు రానవసరంలేదు. ఆదికాండము 21:14-21లో, దేవుడు హాగరు యొక్క ప్రార్థన విని ఆమె మరియు ఇష్మాయేలు విడిచిపెట్టబడినప్పుడు తన బాధలో ఆమెను ఓదార్చెను. [54]3:28; 5:6; 1 కొరింథీ. 7:19; 12:13; ఎఫెసీ. 6:8 చూడండి. [55]యోహాను. 3:14-17, 36; 5:24, 39, 40; 11:25, 26; 14:6 చూడండి. [56]మత్తయి 26:24, 54; లూకా 24:26, 27, 45, 46 చూడండి. [57]చూడండి, *అనుబంధము: గ్రీకు సంస్కృతి వ్యాపించబడుట,* పేజీలు 227-29. [58]సుమారు పదునెనిమిది ఇతర పట్టణాలు అలగ్జాండర్ పేరట పేరు పెట్టబడ్డాయి. [59]Plato *Phaedo* 109B. [60]గొప్ప రోమా శక్తి గ్రీకు భాష మరియు సంస్కృతితో కలవడం ద్వారా "రోమా హెల్లెనిజం" జన్మించింది.

[61]Francis Foulkes, *The Letter of Paul to the Ephesians*, rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1989), 111. [62]సంఖ్యా. 16:22; 27:16; హెబ్రీ. 12:9; ప్రకటన 22:6 చూడండి. [63]ఈ పదము "గ్రహములు" (πλάνητες, *planētes*) యొక్క గ్రీకు పదము అనగా "దేశదిమ్మరులు." [64]ఈ పదము యొక్క అర్థము "మరింత కలిగి ఉండాలి అనే ఒక కోరిక." [65]F. Blass and A. Debrunner, *A Greek Grammar of the New Testament and Other Early Christian Literature*, trans. and rev. Robert W. Funk (Chicago: University of Chicago Press, 1961), 134 (no. 258). [66]William Cowper, "O for a Closer Walk with God," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).

[67]ఫేలిక్సుతో పౌలు యొక్క సంగతి ఒక ఉదాహరణ, "నీతి, ఆశానిగ్రహము మరియు రాబోవు విమర్శ"ను గూర్చి పౌలు తర్కించినప్పుడు "భయపడెను" (అపొ. 24:25). [68]Bauer, 4. [69]D. A. Carson, *The Gospel According to John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1991), 415–16. [70]*Bauer, 211.* [71]"ప్రేమ" (ἀγάπη, *agapē*) అనునది భావోద్వేగం కన్నా ఎక్కువ అని మనము గుర్తించుకోవాలి.